## 1. ఆణిముత్యాలు 5 వ భాగం(9,10 పద్యాలు)

1. విషయం: తెలుగు  2. తరగతి: 4 వ తరగతి

3. పాఠం: ఆణిముత్యాలు 5 వ భాగం(9,10 పద్యాలు)  4. సమయం: 30 నిమిషాలు

---

**5. బోధనా లక్ష్యాలు**

- విద్యార్థులు చక్కగా పద్యాలను చదువగలుగుతారు
- భావాలను సొంతమాటల్లో చెప్పగలుగుతారు
- కథలద్వారా /ఉదాహరణల ద్వారా నీతిని అర్థం చేసుకోగలుగుతారు
- ఇచ్చిన సూచనలననుసరించి కృత్యాలు చేయగల్గుతారు
- 'పదజాలం' లోభాగంగా అడిగినపదాలకు సూచించిన విధంగా స్పందిస్తారు.
- పాట ద్వారా పద్య సారాంశాన్ని గ్రహిస్తారు
- నాగరికత ప్రపంచంలో వేగంగా అవసరమని చేసినమేలు చెబితే గొప్పలు చెప్పినట్టేతుం దన్న నీతిని/నిజాన్ని గ్రహిస్తారు.

**6. బోధనాభ్యసన సామాగ్రి:**

1.బంతి 2. చార్టు 3. స్కెచ్ పెన్నులు 4. పాఠ్యపుస్తకం 5. సుద్దముక్కలు

7. ప్రసార పూర్వకృత్యాలు :

(అ) రేడియో పాఠాన్నినిర్వహించడానికి పిల్లలను సంసిద్ధులు చేయాలి

(ఆ) బోధనాభ్యసన సామాగ్రి సమకూర్చు కోవాలి

(ఇ) రేడియో పాఠంలో ప్రసారం కాబోయె ఆట పై అవగాహన ఉండాలి.

ఆట: 1:

- టీచర్ ఒక విద్యార్థి చేతికి బంతిని యిస్తాడు
- మ్యూజిక్ ప్రారంభం కాగానే ఆ బంతిని తోటి విద్యార్థుల వైపునకు విసురుతాడు
- మ్యూజిక్ కొనసాగినంతవరకూ ఆ బంతి మరో విద్యార్థికి, మరోవిద్యార్థికి విసరబడు తుంది.
- మ్యూజిక్ ఆగే సమయానికి ఎవరి వద్ద బంతి ఉంటే వారు రేడియో టీచర్ అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పాలి.

(ఈ ) : కార్యక్రమంలో నిర్వహించే కృత్యాలపై అవగాహన కలిగియుండాలి

**కృత్యం : 1**

- రేడియో టీచర్ వినిపించిన పాఠానికి సంబంధించి ఎంతవరకు విన్నది తెలుసుకుం టారు
- 52 వ పేజీలో 10 వ పద్యాన్ని భావాన్ని చదవాల్సి ఉంటుంది.
- దీని గురించి అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు జవాబు చెప్పడానికి సిద్ధపరచాలి.

www.apteachers.in

**కృత్యం : 2:**

వాస్తవం / చిత్తము / తప్పు / పెద్దలు / మనిషి / నాగరికత
(అర్థం) (అర్థం) (వ్యతిరేకపదం) (వ్యతిరేకపదం) (బహువచనం) (సొంతవాక్యం)

ఈ పదాలకు రేడియో టీచర్ ఆట మధ్యలో అడిగిన విధంగా జవాబులిస్తారు.

(ఈ) కార్యక్రమంలో ప్రసరించే పాట ని చార్టుపై రాసి తరగతి గదిలో ప్రదర్శించాలి.

**పాట**

పల్లవి : తెలుగు బిడ్డలారా ! చదవండి మీరు శతకాలూ

మన బ్రతుకున వెలుగు నిచ్చు బంగారు దివ్వెలూ!

చరణం : నిలచి నీరుత్రాగితే బ్రతుకు నీరుకారు రా!

పరుగు దీసి పాలుత్రాగు బ్రతుకే బంగారమౌరా

పరుగు నుండి పుట్టింది నేటి నాగరికతరా

వేగ పడక నెమ్మదిస్తే నీ మనుగడ సాగదురా! ॥ పల్లవి ॥

చరణం: పరులకు చేసిన మేలు చెప్పుకోకు గొప్పగా

గొప్పలు చెప్పడాన్ని మెచ్చుకోరు పెద్దలూ

మనసులోన తలచుకోరా గొప్పలు చెప్పొద్దనీ

మనిషిని గొప్పగ చూపే ఈ నీతి మరవకురా ॥**పల్లవి**॥

www.apteachers.in

## 2. రామన్న కథ

1. విషయం: తెలుగు　　2. తరగతి: 5 వ తరగతి

3. పాఠం: రామన్న కథ　　4. సమయం: 30ని ౹షాలు

---

**5. బోధనా లక్ష్యాలు విద్యార్థినీ, విద్యార్థులు :-**

- రామన్న అనే బాలుడు చదువుకోలేక పోవడానికి గల కారణాలను ఊహిస్తారు
- మురికివాడల్లో నివసించేవారి జీవన విధానం ఎలా ఉంటుందో అవగాహన చేసుకుంటారు.
- పట్టణాలలో మురికి వాడలు ఎందుకుంటాయో అవగాహన చేసుకుంటారు
- పెద్ద కుటుంబం, చిన్నకుటుంబం మధ్య జీవన విధానంలో తేడాలను, కారణాలను అవగాహన చేసుకుంటారు.
- వాతావరణ కాలుష్యపు కోరలనుండి కాపాడుకోవడానికి మనమంతా చెట్లు విరివిగా పెంచాలని అవగాహన చేసుకుంటారు.
- ఆట, పాటల ద్వారా శారీరక, మానసికోల్లాసాలను పెంపొందించు కుంటారు.
- సమాచార సేకరణ నైపుణ్యాన్ని పెంపొందించుకుంటారు.

**6. బోధనాభ్యసన సామాగ్రి:**

1.పాఠ్యపుస్తకం 2. పల్లెటూరి చిత్రం గీసిన చార్టు 3. మురికి వాడ చిత్రం గీసిన చార్టు

4. పెద్ద కుటుంబం, చిన్న కుటుంబాల చిత్రాలు 5. డస్టరు 6. సుద్దముక్కలు.

**7. ప్రసార పూర్వ కృత్యాలు :** (అ) కార్యక్రమంలో నిర్వహించబోయే ఆటను గూర్చి తెలుసుకొని ఉండాలి.

ఆట: 'డస్టరు ఆట' ఆడించడానికి వీలుగా తరగతిలోని పిల్లలందరినీ ఎ, బి అని రెండు జట్లుగా విభజించాలి.

- ఈ రెండు జట్లు తరగతి గదిలో రెండు చివరన వరుసగా నిలబడాలి
- గది మధ్యలో చిన్న వృత్తంగీసి, దాని మధ్యలో డస్టరు ఉంచాలి;
- రేడియోలో సంగీతం మొదలవగానే ఒక్కొక్క జట్టు నుండి ఒక్కొక్కరు వచ్చి, వృత్తంచుట్టూ తిరుగుతూ, డస్టరును తీసుకొని వెళ్ళాలి.
- డస్టరు తీసుకువెళ్ళిన గ్రూపు వారిని అభినందించాలి.

**కృత్యం 1 :** విన్న సంభాషణల ఆధారంగా రేడియో టీచర్ అడిగే ప్రశ్నలకు తరగతిలోని విద్యార్థులచే సమాధానాలు చెప్పించాలి.



www.apteachers.in

**కృత్యం : 2 :** పాఠ్యపుస్తకం 105 వ పేజీలోని పదజాలం శీర్షికలోని పట్టికను నల్లబల్లపై రాసి ఉంచాలి.

కార్యక్రమంలో నిర్వహించే కృత్యాలపై అవగాహన కలిగి యుండాలి.

| వివరాలు | రామన్న గురించి | మీ గురించి |
|---|---|---|
| 1. ఇంట్లో ఉన్న | | |
| 2. ఇంటిలోని సభ్యులు | | |
| 3. ఇంటి ముందు వాతావరణం | | |
| 4. నీటి సౌకర్యం | | |
| 5. చదువుకోవడానికి సౌకర్యం | | |
| 6. అమ్మ నాన్నలు | | |

❖ ఆటలో భాగంగా రేడియో టీచర్ సూచనలకు అనుగుణంగా ఒక్కొక్క జట్టు నుండి ఒక్కొక్కరిని పిలిచి పై పట్టికలోని ఒక గడిని ఒకరిచేత, రెండోగడిని మరొకరి చేత పూరింపజేయాలి.

❖ అవసరమైన చోటవి విద్యార్థినీ విద్యార్థులకు సహాయపడాలి.

(ఇ) కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై రాసి ఉంచి, ప్రసార సమయంలో తరగతి గదిలో ప్రదర్శించాలి.

**పాట**

పల్లవి : వినరండీ మీరంతా - రామన్న బాధలు
మురికి వాడలో ఆతడు - పడుతున్న కష్టాలు
చీకుచింతలుండవిది - చిన్నకుటుంబం
పెంచుతుంది కష్టాలను -పెద్ద కుటుంబం

చరణం 1: బ్రతుకుతెరువు కోసమై -రామన్నకుటుంబం
నగరానికి ప్రక్కనే -మురికివాడ జీవితం
అతడి తండ్రి తెచ్చేటి - కొద్ది పాటి జీతం
జీవించగ చాలదాయె - వారి పెద్ద కుటుంబం

చరణం 2: పట్టణాలవైపుగా - పల్లె జనం వలసలు
వలసలతో పెరిగిపోవు - మురికి వాడలు
ఉండవచట వారికి - సరియైన వసతులు
కాటేయును వారిని - కాలుష్యపు కోరలు

చరణం 3: మనసంతా పెంచాలి - మిక్కిలిగా మొక్కలు
కురిపించును మనక - సకాలంలో వర్షాలు
పండింతురు రైతన్నలు - పుష్కలంగ పంటలు
సిరులు నిండి పల్లెల్లో - ఇంటింటా వెలుగులు

www.apteachers.in

## 3. మాటల ప్రయాణం

1. విషయం: తెలుగు　　　　2. తరగతి: 4వ

3. పాఠం పేరు: మాటల ప్రయాణం　　4. నిర్వహణ సమయం:30ని//

---

5. **బోధనా లక్ష్యాలు: విద్యార్థినీ విద్యార్థులు**

- ❖ దూర ప్రాంతాలలో ఉన్న బంధువులు, స్నేహితులకు ఉత్తరాల ద్వారా సమాచారాన్ని పంపవచ్చని: వారి నుండి సమాచారాన్ని పొందవచ్చని అవగాహన చేసుకుంటారు;
- ❖ ఉత్తరాలు రాసే విధానాన్ని అవగాహన చేసుకుంటారు;
- ❖ చిరునామాలో పిన్ కోడ్ యొక్క ప్రాముఖ్యతను అవగాహన చేసుకుంటారు;
- ❖ తపాలా కార్యాలయాలు అందించే సేవలను గూర్చి తెలుసుకుంటారు;
- ❖ అభినందన విలువను పెంపోందించుకుంటారు;
- ❖ సమాజంలో వివిధ వృత్తుల వారు అందించే సేవల గూర్చి వివరించగలుగుతారు;
- ❖ సూచనలు ఆధారంగా అభినయించగలుగుతారు;
- ❖ ఆట,పాటల ద్వారా శారీరక, మానసికోల్లాసం పెంపోందించుకుంటారు;
- ❖ తమకు తెలిసిన లేదా సేకరించిన సమాచారాన్ని సొంత మాటల్లో రాయగలుగుతారు;

6. **బోధనాభ్యన సామగ్రి:** 1. పాఠ్యపుస్తకం　2. పోస్టుకార్డు,కవర్లు　3.పోస్టాఫీసు సేవింగ్స్ ఎకౌంటు పాసుపుస్తకము 4. సెల్ ఫోన్

7. **ప్రసార పూర్వ కృత్యాలు:-** (అ) కార్యక్రమంలో ఆడించే 'ఆట' గురించి తెలుసుకొని ఉండాలి.

**ఆట:-** రేడియో టీచర్సూచనలకు అనుగుణంగా క్రింది విధంగా అభినయించాలి.

- ❖ 1. పోస్ట్ మ్యాన్ సైకిల్ బెల్ మ్రోగిస్తూ;ఉత్తరాలు ఇస్తున్నట్లుగా;
- ❖ 2.సెల్ ఫోన్ లో మి అమ్మా నాన్నలతో మాట్లాడుతున్నట్లుగా;
- ❖ 3.ఉత్తరం రాసి; పోస్టు బాక్స్ లో వేస్తున్నట్లుగా;
- ❖ 4. రైతు పొలాన్ని దున్ని; విత్తనాలు చల్లుతున్నట్లుగా;
- ❖ 5. డ్రైవర్ బస్సును నడుపుతున్నట్లుగా;
- ❖ 6. డాక్టరు రోగులను పరీక్షిసున్నట్లుగా;
- ❖ 7. మార్కెట్ లో కూరగాయలు అమ్ముతున్నట్లుగా పిల్లలు నటించాలి.

(ఆ) కార్యక్రమంలో నిర్వహించబోయే కృత్యాలపై అవగాహన కలిగి యుండాలి.

**కృత్యం1:** సంభాషణల ద్వారా విన్న పాఠ్యాంశంపై రేడియో టీచర్అడిగే ప్రశ్నలకు తరగతిలోని పిల్లలచే సమాధానాలు చెప్పించాలి.



www.apteachers.in

**కృత్యం2:** పాఠ్యపుస్తకం/27వ పేజీలో రెండవపేరా "మన తపాలా వ్యవస్థ ....... నుండి స్టాంపులు అతికిస్తే చాలు" వరకు పిల్లలు అర్థం చేసుకుంటూ చదువుకోవాలి;

- చదివిన పేరా ఆధారంగా రేడియో టీచర్అడిగే ప్రశ్నలకు పిల్లలు జవాబులు చెప్పాలి.

**కృత్యం3:** ఆటలో భాగంగా రేడియో టీచర్ సూచించిన విధంగా పిల్లలు అభినయించాలి;

- ఈ క్రింద తెలిపిన వ్యక్తులు ఎలాంటి సేవలు అందిస్తారో ఒక్కొక్క విద్యార్థిచేత చెప్పించాలి

1. ఉపాధ్యాయుడు 2.డాక్టరు 3. సైనికుడు 4.పాఠశాలలో వంటమనిషి(MDM)
5. కార్మికులు 6.పోస్టుమ్యాన్ 7.రైతులు(వ్యవసాయదారులు)

(ఇ) కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై స్పష్టంగా రాసి; ప్రసార సమయంలో తరగతి గదిలో ప్రదర్శించాలి.

**పాట**

పల్లవి: మాటలు మోసే ఉత్తరమా: మా క్షేమం కోరే ఉత్తరమా!
తపాలా రూపంలో తంత్రులు పంచిన తరంగమా!
మా తపాలా కార్యాలయమా! //మాటలు//

చరణం1: పావురమై ఎగిరొచ్చావు గుర్రాలెక్కి తిరిగావూ
దూతలతో మోయబడ్డావు పోస్టు అంటూ పలకరిస్తావు
మేం పంపిన ఊరు పోవాలంటే పినికోడ్ నీ తోడు
వెళ్ళడానికీ రావడానికీ పోస్టాఫీసు నీ గూడు //మాటలు//

చరణం2: పార్సిళ్ళను పంపేవు -మనియార్డర్లను మోసేవు
పెళ్ళి పత్రికలు పంచేవు -సైనికుని కబురంపేవు
పొందుపును మాకు నేర్పావు- సేవింగ్సు బ్యాంకును నడిపావు
సెల్ ఫోన్ వచ్చినా! ఈ మెయిల్ తెచ్చినా! ఎప్పటికీ మానేస్తుం
నీవు ఉత్తరమా //మాటలు//

www.apteachers.in

# 4.రైతు తెలివి

1. విషయం: తెలుగు　　2. తరగతి: 4వ

3. పాఠం పేరు: రైతు తెలివి　　4. నిర్వహణ సమయం:30ని//

---

**5. బోధనా లక్ష్యాలు: విద్యార్థులు**

- రామయ్య అనే రైతు తనకు ఎదురైన సమస్యను సమయస్ఫూర్తితో ఎలా పరిష్కరించుకున్నాడో అవగాహన చేసుకుంటారు;
- సమస్యలను సమయస్ఫూర్తితో పరిష్కరించుకోవచ్చని తెలుసుకుంటారు;
- జాతీయాలు,సామెతలు తెలుసుకుంటారు. సందర్భాన్ని బట్టి వాటిని ఎలా, ఎక్కడ ఉపయోగించాలో అవగాహన చేసుకుంటారు;
- పాఠ్యాంశానికి సరిపడే విధంగా ఆలోచించి సొంతంగా పేరు పెట్టగలుగుతారు;
- ఆట,పాటల ద్వారా శారీరక, మానసికోల్లాసాలను పొందుతారు;
- జాతీయాలు, సామెతలు సేకరించగలుగుతారు.

6. **బోధనాభ్యసన సామగ్రి:** 1. పాఠ్యపుస్తకంలోని చిత్రాలను గీసిన చార్టులు 2. సామెతలు, జాతీయాలు రాసి ఉంచిన చార్టు 3. డస్టర్ 4. సుద్ద ముక్కలు 5. పాఠ్యపుస్తకం

7. **ప్రసార పూర్వ కృత్యాలు:-**

(అ) కార్యక్రమంలో నిర్వహించబోయే 'ఆట'ను గూర్చి గురించి తెలుసుకొని ఉండాలి.

**ఆట:-**

- తరగతిలోని పిల్లలందరినీ రెండు జట్లుగా విభజించాలి
- ఒక్కొక్క జట్టులోని పిల్లలకు 1,2,3,...... ఇలా వరుస నెంబర్లు కేటాయించాలి
- తరగతి గది మధ్యలో చిన్న వృత్తం గీసి; దాని మద్యలో "డస్టర్" ఉంచాలి;
- వృత్తానికి రెండు వైపులా సమాన దూరంలో రెండు జట్లలోని పిల్లలను నిలబెట్టాలి
- రేడియో టీచర్ చెప్పిన అంకె ప్రకారం రెండు జట్లలో అదే నంబరు గల పిల్లలిద్దరూ వృత్తం దగ్గరకు రావాలి.
- మ్యూజిక్ వినిపిస్తున్నంత సేపు వృత్తం చుట్టూ తిరిగూతు "డస్టర్" తిసుకోని తమ జట్టువద్దకు పరుగెత్తాలి;
- ఓడిపోయిన జట్టులోని ఒకరు ఒక జాతీయం చెప్పాలి, దానిని నల్ల బల్లపై రాయాలి.

(ఆ) కార్యక్రమంలో నిర్వహించబోయే కృత్యాలపై అవగాహన కలిగి యుండాలి.



www.apteachers.in

**కృత్యం1:**సంభాషణల ద్వారా విన్న పాఠ్యాంశంపై రేడియో టీచర్ అడిగే ప్రశ్నలకు తరగతిలోని పిల్లలచే సమాధానాలు చెప్పించాలి.

**కృత్యం2:** పాఠ్యపుస్తకం 74వ పేజిలోని రెండవ పేరాను పిల్లలచే చదివించాలి.

- చదివిన పేరా ఆధారంగా రేడియో టీచర్అడిగే ప్రశ్నలకు పిల్లలు జవాబులు చెప్పాలి.

**కృత్యం3:**ఆటలో భాగంగా ఓడిన పిల్లలు జాతీయాలను, సామెతలను చెప్పాలి. వాటిని నల్లబల్లపై రాయాలి

(ఇ) కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై రాసి ఉంచుకొని; ప్రసార సమయంలో తరగతి గదిలో ప్రదర్శించాలి

**:పాట:**

పల్లవి:
విన్నారా ఓ బాలలూ! ఎలుగు పెట్టిన చిక్కులు
రైతు వేసిన ఎత్తులు ఎలుగును చేసెను చిత్తులు //విన్నారా//

చరణం1:
భూమి పైన పైరు అంతా- ఎలుగుకై ఇస్తానన్నాడు
శనక్కాయలు తాను తీసుకొని- ఖాళీపైరును దానికిచ్చెను
జరిగిన నష్టం ఎరిగిన ఎలుగు- కిందిపంటను తనకిమ్మంది
వర పంటను వేసిన రైతు- ఎండు చెత్తను ఎలుగుకిచ్చెను
ధాన్యమునంతా ఇంటికి తోలి- హాయిగ కాలం గడపసాగెను
మళ్ళీ మోసం జరిగిందంటూ- ఎలుగుబంటికి కడుపు మండెను //విన్నారా//

చరణం2:
పైనా కిందా ఉండేపైరు- తనకే కావాలన్నది ఎలుగు
చెరకు పైరును వేసిన రైతు- మొదలు చివరి దానికిచ్చెను
చెరకు గడలను తీసుకువెళ్ళి- పిండి వంటలు చేసుకుతినెను
సమయస్ఫూర్తి చూపిన రైతుకు- భయపడి ఎలుగు పారిపోయెను //విన్నారా//

www.apteachers.in



## 5.చక్రాల కుర్చీ

**1. విషయం: తెలుగు** **2. తరగతి: 4వ**

**3. పాఠం పేరు: - చక్రాల కుర్చీ** **4. నిర్వహణ సమయం: 30ని//**

**5. బోధనా లక్ష్యాలు: విద్యార్థినీ విద్యార్థులు**

- సమాజంలోని వివిధ రకాల వ్యక్తులను పరిశీలించే నైపుణ్యం అలవరచుకుంటారు;
- ప్రత్యేక అవసరాలు గల వ్యక్తుల్లో ఆత్మస్థైర్యం నింపేలా ప్రవర్తిస్తారు;
- నడవలేని స్థితిలో ఉండికూడా స్వయంగా పనులన్ని చేసుకోనే సునీతా లాంటి వారిని అభినందిస్తారు;
- ప్రత్యేక అవసరాలు గల వ్యక్తులు కూడా చాలా పనులను సమర్థవంతంగా నిర్వహించ గలరని అర్థం చేసుకుంటారు
- ఆట,పాటల ద్వారా శారీరక, మానసికోల్లాసాలను పెంపోంచుకుంటారు
- సంఘటనను సంభాషణ రూపంలో రాయగలుగుతారు

6. **బోధనాభ్యన సామగ్రి:** 1. పాఠ్యపుస్తకం 2.ప్రత్యేక అవసరాలు గల వ్యక్తులు ఉపయోగించే వస్తువుల చిత్రాలు 3.పాఠ్యాంశ చిత్రాలు గీచిన చార్టు

7. **ప్రసార పూర్వ కృత్యాలు:-**

(అ) కార్యక్రమంలో నిర్వహించబోయే 'ఆట' ను గూర్చి గురించి తెలుసుకొని ఉండాలి.

**ఆట:-** తరగతిలోని పిల్లలందరూ ఒకరి వెనుక ఒకరు వృత్తాకారంలో నిలబడాలి

- ఎక్కువ మంది పిల్లలుంటే రెండు వలయాలలో నిలబడాలి
- రేడియోలో మ్యూజిక్ మొదలవగానే పిల్లలందరూ ఒంటి కాలిపై కుంటుకుంటూ ఒకరి వెనుక ఒకరు వృత్తాకారంలో తిరగాలి.
- మ్యూజిక్ ఆగిపోగానే కుంటడం ఆపివేయాలి

(ఆ) కార్యక్రమంలో నిర్వహించబోయే కృత్యాలపై అవగాహన కలిగి యుండాలి.

**కృత్యం1:**సంభాషణల ద్వారా విన్న పాఠ్యాంశంపై రేడియో టీచర్ అడిగే ప్రశ్నలకు తరగతిలోని పిల్లలచే సమాధానాలు చెప్పించాలి

**కృత్యం2:** ఆటలో భాగంగా రేడియో టిచర్ ఒక వాక్యం చెప్పి: ఆ వాక్యం లోని ఏదో ఒక పదానికి అదే అర్థం వచ్చే మరోక పదం చెప్పమని అడిగినప్పుడు పిల్లలచే పదాలు చెప్పించాలి.

1. ఆమెకళ్ళు "ఆనందంతో" మెరిశాయి. ఆనందంతో
2. ఉపాధ్యాయుడి ప్రశ్నకు సరళ "జవాబు" చెప్పింది.జవాబు
3. ముఖ్యమంత్రి "జన్నాని" ఉద్దేశించి మాట్లాడుతున్నారు జనాన్ని

**కృత్యం 3:**రేడియోటిచర్చెప్పె ఈ క్రింది పదాలను టిచర్ నల్ల బల్లపై రాయాలి. 

1. మాట్లడడం 2. నడవడం 3. గీయడం 4 ఊగడం. 5.ఉతకడం

www.apteachers.in

- రేడియో టిచర్ సూచనలకు అనుగుణంగా నల్ల బల్లపై రాసి ఉన్న ఒక్కొక్క సమాపక క్రియా పదానికి ఒక్కొక్క విద్యార్థి చేత ఒక్కొక్క అసమాపక క్రియాపదం చెప్పించాలి.

(ఇ) కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై రాసి ఉంచుకొని; ప్రసార సమయంలో తరగతి గదిలో ప్రదర్శించాలి

**:పాట:**

పల్లవి: నడవలేని సునీత నడవడిని వినరండి
ఆత్మ విశ్వాసంతో పనులెన్నో చేయునండి // నడవలేని//
చరణం: చక్రాల కుర్చీతో తిరుగుతూ ఉంటుంది
కష్టమైన పనులు కూడ ఇష్టంతో చేస్తుంది
ఒంటరిగా తానువెళ్ళి సరుకులెన్నో తెస్తుంది
పనిలోన తల్లికి సాయమెంతో చేస్తుంది //నడవలేని//

చరణం:- ప్రత్యేక అవసరాలు కలిగియున్న పిల్లలు
అందరిలా వారుకూడ సమర్థులైన వ్యక్తులు
వెలికితీస్తె వారిలో దాగియున్న శక్తులు
చేయగలరు మనలాగే ఎన్నెన్నో అద్భుతాలు //నడవలేని//

www.apteachers.in

## 6.ఆణిముత్యం -2

2. విషయం: తెలుగు 2. తరగతి: 4వ

4. పాఠం పేరు:ఆణిముత్యం -2 4. నిర్వహణ సమయం:30ని//

---

**బోధనా లక్ష్యాలు:**

- సంభాషణలు ద్వారా పద్యాలను,వాటి భావాలను, అందులోని నీతిని గ్రహిస్తారు
- పద్యాలను, భావ, రాగ యుక్తంగా పాడగలుగుతారు
- పద్యభావాలను చెప్పగలుగుతారు,రాయగలుగుతారు
- ఆడిగిన పశ్నలకు సమాదానాలు చెప్పగలుగుగారు, రాయగలుగుతారు
- పద్యాల భావాలను, పాట రూపంలో వినగలుగుతారు, పాటను సోంతంగా పాడగలుగుతారు

**బోధనాభ్యన సామగ్రి:** 1. పాఠ్యపుస్తకం 2.నోటుపుస్తకం పెన్ను ఈ పదాలను నల్ల బల్లపై రాయలి

1. ఇమ్ముగ 2. గుంట 3. కుమారి 4. నేరము 5. చిక్కము
పాటను రాసి ఉంచిన చార్టు

(అ) **ప్రసారసమయంలో** నిర్వహించబోయే 'ఆట'ను గూర్చి గురించి తెలుసుకొని ఉండాలి.

**ఆట:-**

ప్రసార సమయంలో పిల్లలతో ఆటను క్రమంగా అడించాలి

పిల్లలను వృత్తాకారంగా నిల్చోపెట్టలి. మ్యూజిక్ రాగానే పిల్లలతో ఆట ఆడించాలి

**ఆట పేరు: చెరువు ఆట**

చెరువులోకి అనగానే పిల్లలందరిని వృత్తంలోకి దూక మనాలి

చెరువు గట్టు మీదకి అనగానే వృత్తం బయటకు దూక మనాలి

రేడియో టిచర్ అడిగే ప్రశ్నలకు పిల్లలతో సమాదానాలు చెప్పించాలి

(ఆ) కార్యక్రమంలో నిర్వహించబోయే కృత్యాలపై అవగాహన కలిగి యుండాలి.

**కృత్యం1:** ప్రసారసమయంలోని కృత్యాలు పై అవగాహన కలిగి ఉండాలి

**1.** సంభాషణలపై అడిగే ప్రశ్నలకు సమాదానాలు చెప్పించాలి. రాజు,లతల సమాధానాలను వినేలా చూడాలి.
కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై రాసి, తరగతి గదిలో ప్రదర్శించాలి

www.apteachers.in

## పాట

**పల్లవి:-** సుమతి శతక నీతులు- తెలుపు లోక రీతులు
ఆచరించు వారికెప్పుడు- అందు మంచి ఫలాలు

**చరణం1:-** ఇమ్మగ చదవిని నోరది- ఎందుకు కొరగాదు
అమ్మను పిలవని నోరది- జన్మేకాదు!
తమ్ములను పిలవని నోరది- నోరే కాదు!
కమ్మరి మన్మును తవ్విన- గొయ్యే నోరు!

//పల్లవి//

**చరణం2:-** స్నేహం గల రోజుల్లో చేసిన తప్పులు చూడరు.
చెలిమి ముందు తప్పులేదు లెక్క చేయరు
కూరిమి చెడిపోయినంత కోకొల్లలు నేరాలను
గుర్తింతురు మన మిత్రులె శత్రువులవు తారు

//పల్లవి//



www.apteachers.in

## 7.ఆణిముత్యాలు - 4

1. విషయం: తెలుగు  2. తరగతి: 4వ (7,8 పద్యాలు) 4వ భాగం

3. పాఠం పేరు:ఆణిముత్యాలు -4  4. సమయం:30ని//

**5. బోధనా లక్ష్యాలు:**

- పద్యాలను విద్యార్థులు ధారాళంగా చదవగల్గుతారు
- భావాలను సొంత మాటల్లో చెప్పగల్గుతారు
- పద్యాలలో నీతిని ఉదహరణల ద్వారా/కథను చెప్పడం ద్వారా అవగాహన చేసుకుంటారు
- స్నేహాన్ని కాపాడుకోవాలని, గుణ విశిష్టతల బట్టి మనుషులతో మసలు కోవాలనే నీతిని గ్రహిస్తారు
- పదజాలంలో భాగంగా ఇచ్చిన పదాలకు అడిగిన విధంగా స్పందిస్తారు
- పాఠం సారాంశాన్ని పాట ద్వారా గ్రహిస్తారు

**6. బోధనోపకరణలు**

1. పాఠ్యపుస్తకం  2. చార్టు  3. స్కెచ్చులు
4. సుద్దముక్కలు  5. నల్లబల్ల

**7. ప్రసార పూర్వకృత్యాలు**

(అ) రేడియో పాఠాన్ని వినడానికి విద్యార్థులను సంసిద్ధుల్ని చెయ్యాలి

(ఆ) బోధనాభ్యసన సామగ్రిని సమకూర్చుకోవాలి

(ఇ) రేడియో పాఠంలో నిర్వహించబోయే ఆటనుగురించి తెలుసుకొని ఉండాలి

**ఆట:-1**

✓ మ్యూజిక్ రాగానే పిల్లలు వృత్తాకారంగా తిరగాలి

✓ మ్యూజిక్ ఆగిపోగానే ఆగిపోవాలి

✓ నేల అనే పదం వినగానే కూర్చోవాలి

✓ బండ అనే పదం వినగానే నిలబడాలి

(ఈ) కార్యక్రమంలో నిర్వహించబోయే కృత్యాలపై అవగాహన కలిగి యుండాలి.

**కృత్యం1:** పాఠం ఎంతవరకూ విన్నది అడిగిన ప్రశ్నలకు ఒక్కొక్క ప్రశ్నకు ఒక్కొక విద్యార్థిని అడిగేలా సంసిద్ధం చేయాలి

4వ తరగతి తెలుగు పాఠ్య పుస్తకంలో 51వ పేజిలో 7వ పద్యం విద్యార్థులు దాని భావాన్ని చదివించాలి

www.apteachers.in

దానిపై ఆడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పడానికి సంసిద్ధులు కావాలి

**కృత్యం2:**"ఎగతాళి" అన్నపదానికి సొంత వాక్యం చెప్పాలి

"నల్లని" పదానికి వ్యతిరేక పదం చెప్పి సొంత వాక్యం చెప్పించాలి

"పుష్పం" అన్న పదానికి బహువచన ం చెప్పి సొంత వాక్యం చెప్పించాలి

**(ఉ)** కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై రాసి, తరగతి గదిలో ప్రదర్శించాలి

-:పాట:-

**పల్లవి:-** తెలుసు కోండి బాలలూ! శతక పద్యనీతులూ
తెలివితో ఆచరిస్తే ! ఇచ్చు మంచి ఫలములూ

**చరణం1:** స్నేహితులను బంధువులను ఎగతాళి చేయకూ
అంత ఎగతాళి చేసిన స్నేహమె చెడి పోవునూ
మాట జారెనేని వెనుకకు మరి తీసుకోలేవుగా
ఈ నీతిని తెలుసుకొని మంచిగా మసులుకో

// పల్లవి//

**చరణం2:** నల్లనిదని కస్తూరిని వదలములే
తెల్లనిదని రెల్ల పువ్వు తలలో ముడవములే
రంగు వలనా! దేనికైనా ! గొప్పదనం రాదురా
విలువలే వేటికైనా ! గొప్పదనం ఇస్తాయిరా

// పల్లవి//

www.apteachers.in

## 8.నేను... మీ ప్రియనేస్తాన్ని

1. విషయం : తెలుగు
2. తరగతి: 5
3. పాఠం పేరు : నేను... మీ ప్రియనేస్తాన్ని
4. నిర్వహణ సమయం : 30 ని

**5. బోధనాలక్ష్యాలు: విద్యార్థినీ విద్యార్థులు**

- పుస్తకాల చరిత్రను తెలుసుకుంటారు
- పుస్తకాలలోని రకాలను, కాలక్రమేణా అవి ఎలా రూపాంతరం చెందాయో అవగాహన చేసుకుంటారు
- పఠనాభిలాషను పెంపొందించుకుంటారు
- గ్రంధాలయాల ప్రాముఖ్యతను అవగాహన చేసుకుంటారు
- ఆట, పాటల ద్వారా శారీరక, మానసికోల్లాసాలను పొందుతారు
- సృజనాత్మకతను పెంపొందించుకుంటారు
- సమాచార సేకరణ నైపుణ్యాన్ని అలవరచుకొంటారు

**6. బోధనాభ్యసన సామాగ్రి:-** 1.పాఠ్యపుస్తకం 2.కథల పుస్తకాలు 3.వార్తాపత్రికలు 4.సుద్దముక్కలు

**7. ప్రసార పూర్వకృత్యాలు:-** (అ) కార్యక్రమంలో నిర్వహించబోయే ఆటను ఆడించే విధానాన్ని తెలుసుకొని ఉండాలి.

ఆట:- తరగతిలోని పిల్లలందరూ వృత్తాకారంలో తిరగగలిగేలా గది మధ్యలో ఒక పెద్ద వృత్తం గీయాలి.

- పిల్లలందరూ ఒకరి వెనక ఒకరు ఉండేలా వృత్తం చుట్టూ నిలబడాలి.
- రేడియోలో మ్యూజిక్ మొదలవగానే పిల్లలందరూ ఒంటికాలితో కుంటుకుంటూ ఒకరి వెంట ఒకరు వృత్తం చుట్టూ తిరగాలి
- మ్యూజిక్ ఆగిపోగానే కుంటటం ఆపివేయాలి.
- రేడియో టీచర్ అడిగిన ప్రశ్నలకు ఒక్కొక్కరు సమాధానం చెప్పాలి.

(ఆ) కార్యక్రమంలో నిర్వహించబోయే కృత్యాలపై అవగాహన కలిగి ఉండాలి:

కృత్యం 1: విన్న సంభాషణల ఆధారంగా రేడియో టీచర్ అడిగే ప్రశ్నలకు తరగతిలోని పిల్లలచే జావాబులు చెప్పించాలి.

కృత్యం 2: పాఠ్యపుస్తకం 112 వ పేజీలో పదజాలం శీర్షికలో ఉన్న పట్టికను నల్లబల్లపై రాయాలి.

- రేడియో టీచర్సూచనలకు అనుగుణంగా, ఆటలో భాగంగా ఒక్కొక్కసారి ఒక్కొక్క విద్యార్థిచే ఆ పట్టికను పూరించాలి.

www.apteachers.in

**కృత్యం :3** భాషనుగురించి తెలుసుకుందాం శీర్షికను 112 వ పేజీలో ఇచ్చిన వాక్యాలను కర్తకు ముందు విశేషణ పదాలను చేర్చి వాక్యం చెప్పాలి.

(ఇ) కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై స్పష్టంగా రాసి, తరగతి గదిలో ప్రదర్శించాలి.

**పాట**

**పల్లవి :** పుస్తకాన్ని నేను మీ ప్రియ నేస్తాన్ని నేను
జ్ఞానం మీకందించే విజ్ఞానఖనిని నేను ॥ పుస్తకాన్ని॥

**చరణం 1:** తాళపత్ర రూపంలో గ్రంథంగా ముందున్నాను
రాగి రేకుపై అక్షరాలతో మీ ముందుకు వచ్చాను
కాగితాన్ని కనుగొన్నాక పుస్తక రూపం పొందాను
శాస్త్రజ్ఞానం సంతరించుకొని 'ఇ' బుక్కుగా మారాను ॥ పుస్తకాన్ని॥

చరణం 2: పురాణాలను, ఇతిహాసాలను మీకు పరిచయం చేశాను
కథలు, గాథలు వ్యాసాలంటూ ఎన్నో మోసుకువచ్చాను
రంగుల బొమ్మలు కార్టూనులతో ఆనందాన్ని పంచాను
దిన పత్రికలు మ్యాగ్జైన్లంటూ వార్తలెన్నెన్నో అందిస్తాను ॥ పుస్తకాన్ని॥

**చరణం 3:** రోజూ నన్ను చదవాలంటే గ్రంథాలయముకు వెళ్ళండి
లెక్కలేని రూపాలల్లో మీకు జ్ఞానము పంచెదనండి
కొత్త కొత్త ఆలోచనలెన్నో మీ మదిలో పుడతాయండి
సృజన కల్పన ఆసక్తి మీకు సొంతము అవుతాయండి ॥ పుస్తకాన్ని॥

www.apteachers.in

## 9.శతక పద్యాలు 5వ భాగం

1. విషయం :- తెలుగు 2. తరగతి :- 5వ

3. పాఠం పేరు :- శతక పద్యాలు5వ భాగం 4.సమయం : 30 ని..లు

---

**5. బోధనా లక్ష్యాలు :- విద్యార్థినీ విద్యార్థులు**

- ❖ విద్యార్థులు భావయుక్తంగా శతక పద్యాలను చదవగలుగుతారు.
- ❖ పదాలకు అర్థాలను వాక్యప్రయోగాల ద్వారా తెలుసుకుంటారు.
- ❖ భావాలను సొంతమాటల్లో చెప్పగలుగుతారు.
- ❖ మనసును నొప్పించే మాటలాడరాదన్న నీతిని నేర్చుకుంటారు.
- ❖ శ్రద్ధతో మాత్రమే చదువు బాగా చదవగలమని తెలుసుకుంటారు.
- ❖ పద్య భావాన్ని అర్థం చేసుకోవడానికి కొన్ని కథలు వింటారు / సేకరిస్తారు.
- ❖ పాఠంలో కృత్యాలను విని నిర్వహిస్తారు.
- ❖ కొన్ని పదాలకు వ్యతిరేకపదాలు చెబుతారు. సొంత వాక్యాలు చెబుతారు.
- ❖ పాట ద్వారా పాఠం యొక్క (2, 10 పద్యాలు) భావాన్ని గ్రహిస్తారు. పాడుతారు

**6. బోధనాభ్యసన సామాగ్రి :-**

- ❖ చీటీలు,
- ❖ స్కెచ్ పెన్నులు
- ❖ చార్ట్
- ❖ పాఠ్యపుస్తకం
- ❖ సుద్దముక్కలు

**7. ప్రసార పూర్వక కృత్యాలు :- ప్రసార సమయంలో**

- ❖ రేడియో పాఠం వినడానికి పిల్లల్ని సిద్ధపరచాలి.
- ❖ కార్యక్రమ నిర్వహణకు అవసరమైన బోధనాభ్యసన సామాగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలి.
- ❖ కార్యక్రమంలో నిర్వహించబోయే ఆటను ఆడించే విధానాన్ని తెలుసుకొని ఉంచాలి.

**ఆట :- 1**

- ❖ చోటు కదలకుండ పరిగెత్తినట్టు నటించాలి.

www.apteachers.in

- ఉన్నచోట నుండి పైకి క్రిందకు ఎగిరినట్టు నటించాలి.
- లయబద్ధంగా చప్పట్లు కొడుతూ చుట్టూ తిరగాలి
- కుంటుకుంటూ చుట్టూ తిరగాలి.
- చేతులను గుండ్రంగా ఊపుతూ చుట్టూ తిరగాలి.
- బస్సు నడుపుతున్నట్టు నటిస్తూ చుట్టూ తిరగాలి.

ఆట :- 2

- ముందుగా సిద్ధపరిచిన చీటీలను తరగతి గది మధ్యలో ఉంచాలి.
- మ్యూజిక్ రాగానే పిల్లలంతా చుట్టూ తిరగాలి.
- మ్యూజిక్ ఆగిపోగానే ఆగి టీచర్‌కు ఎదురుగా ఆగిన విద్యార్థి చీటీ తీయాలి.
- అందులో పదానికి వ్యతిరేకపదం చెప్పి సొంత వాక్యం కూడా చెప్పాలి.

**ఈ కార్యక్రమంలో నిర్వహించబోయే కృత్యాల నిర్వహణపై అవగాహన కలిగియుండాలి.**

కృత్యం :- 1

- రేడియోటీచర్ అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు జవాబు చెప్పాలి.
- 5వ తరగతి పాఠ్యపుస్తకంలో 127వ పేజీలో 10వ పద్యం దాని భావాన్ని చదివించాలి.
- రేడియో టీచర్ దానిపై అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పాలి.

కృత్యం :- 2

- ఆట ఆడుతూ ఈ క్రింది వాక్యాలను రేడియోటీచర్ అడుగుతుంది. తప్పొ / ఒప్పొ విద్యార్థులు జవాబు చెప్పాలి.
- ఇనుము విరిగితే అతకలేదు
- శ్రద్ధగా ఉంటే చదువు సంధ్యలు వచ్చును.
- మనసు విరిగితే అతకలేదు.
- శ్రద్ధతో ప్రతీ పని సులభమౌతుంది.
- చీటీపై ఈ క్రింది పదాలు రాయాలి.

1. శ్రద్ధ 2. చదువులు 3. సులభము 4. అతుకు 5. లేదు

ఈ పదాలకు వ్యతిరేక పదాలు చెప్పి వాక్యప్రయోగాలు చెప్పాలి.

www.apteachers.in

**ఈ కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై రాసి తరగతి గదిలో ప్రదర్శించాలి.**

పెద్దవారి మాటలతో పేరువచ్చురా!

ఆచరించు వారికెపుడు మేలు కలుగురా

ఇనుము విరిగిపోతే అది అతక వచ్చురా

కొలిమిలోన వేడి చేసి కలుపవచ్చురా

మనసు విరిగి పోతే మరి అతకలేమురా

మందులెన్ని వాడిన అది మాసిపోదురా

శ్రద్ధలేని చదువు మనకు వద్దు వద్దు రా

శ్రద్ధ పెట్టి చదివితేనే బుద్ధి పెరుగు రా

శ్రద్ధ వలన సాధించనిదేదీ లేదురా!

చంద్రమండలానికైన వెళ్ళ వచ్చు రా!

www.apteachers.in

## 10.ఆణిముత్యాలు -1

1. విషయం :- తెలుగు 2. తరగతి :- 4వ

3. పాఠం పేరు :- ఆణిముత్యాలు -1 4. సమయం - 30 ని..లు

---

**5. బోధనా లక్ష్యాలు :- విద్యార్థినీ విద్యార్థులు**

- సంభాషణలు ద్వారా పద్యభావాలను గ్రహిస్తారు.
- పద్యాలను రాగయుక్తంగా పాడగలుగుతారు. భావాలను సొంతమాటల్లో చెప్పగలుగుతారు.
- పద్యాలలోని నీతిని గ్రహించి, జీవితంలో పాటిస్తారు.
- పద్యాలు ఆధారంగా సూక్తులను రాయడం / సేకరించగలుగుతారు.
- పాఠ్యాంశం ఆధారంగా అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పగలుగుతారు రాయగలుగుతారు.
- ఆట ద్వారా పదజాలాభివృద్ధి, సృజనాత్మక సామర్థ్యాలు సాధిస్తారు.
- పద్యభావాలను పాటరూపంలో వినగలుగుతారు. పాటను పాడగలుగుతారు.

**6. బోధనాభ్యసన సామాగ్రి :-**

- పాఠ్యపుస్తకం
- నోటుపుస్తకం - పెన్ను
- అర్థాల పదాలను రాసి ఉంచి ఐదు చీటీలు ఉంచాలి. అవి

1. ఘనత 2. గోడు 3. వేము 4. సాధనము 5. ధర

- ఈ పదాలను ఆటలో ఉపయోగించాలి.(ఈ) చార్టు పై రాసి ఉంచిన పాట

**7. (అ) ఆట**

- రేడియో పాఠం ప్రసార సమయంలో నిర్వహించే ఆట గురించి తెలుసుకోవాలి. పిల్లలతో ఆటను సక్రమంగా ఆడించాలి.
- ఆటను రేడియో టీచర్ సూచనలు ఆధారంగా ఆడించాలి.
- పిల్లలందరిని వృత్తాకారంలో నిల్చోపెట్టాలి.
- రేడియో టీచర్:- సూచనలు ఆధారంగా పిల్లలతో వివిధ ఎక్సర్‌సైజలు చేయించాలి. ఉదా.. చేతులు ముందుకు చూపడం, పక్కకు చూపడం.

www.apteachers.in

- రేడియోలో మ్యూజిక్ రాగానే పిల్లలు వృత్తం చుట్టూ పరిగెత్తాలి. మ్యూజిక్ ఆగగానే పిల్లలందరూ ఆగిపోవాలి.
- వృత్తం మధ్యలో ఉన్న చీటీలను, ఒక్కొక్క విద్యార్థితో ఒక్కొక్క చీటీ తీయించాలి.
- చీటీలో ఉన్న పదానికి అర్థం చెప్పించి, సొంత వాక్య ప్రయోగం చేయించాలి.

**ఈ కార్యక్రమంలో నిర్వహించబోయే కృత్యాలపై అవగాహన కలిగి ఉండాలి.**

1. కృత్యం :- 1 వినడం - మాట్లాడం
   - పాఠ్యాంశ సంభాషణలపై - అవగాహన కొరకు రేడియోటీచర్ చేత ఐదు ప్రశ్నలు అడుగబడును.
   - ఒక్కొక్క ప్రశ్నకు ఒక్కొక్క విద్యార్థితో సమాధానం చెప్పించాలి.
   - రాజు, లతలు చెప్పే సమాధానాలను వినేలా చూడాలి.
2. కృత్యం :- 2
   - పాఠ్యపుస్తకంలోని 50వ పేజీలో గల ఒకటవ పద్యం మరియు ఆ పద్యం భావాన్ని పిల్లలందరితో చదివించాలి.
   - రేడియో టీచర్ అడిగే ప్రశ్నలకు విద్యార్థులతో సమాధానం చెప్పించాలి.

**8. (ఇ) కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టు పై స్పష్టంగా రాసి, తరగతి గదిలో ప్రదర్శించాలి.**

మంచి మంచి మాటలెన్నో వేమన్న చెప్పెరా !

పలుకులెన్నో మూటగట్టి పద్యాలు చెప్పెరా!

కోపమున్న మనిషి ఘనత తగ్గిపోవు రా!

కోపమున్న వరులకెల్ల గోడు పెరుగు రా!

కోపమణుచుకున్న నాడు కోర్కెలన్ని తీరు రా!

కోప గుణము విడుచువాడు గొప్పకీర్తి పొందు రా!

!! మంచి మంచి!!

పాడగా పాడగా రాగము రంజిల్లు రా!

నమలగా నమలగా వేప తీపి అగును రా!

సాధనతో పనులన్నీ జగమున సమకూరురా!

అను నిత్యం కృషి చేసిన అదే ఘనత పెంచురా!

!! మంచి మంచి!!

www.apteachers.in

## 11.ఆణిముత్యాలు 1వ భాగం

1. విషయం : తెలుగు 2. తరగతి: 3వ తరగతి
3. పాఠం పేరు : ఆణిముత్యాలు 1వ భాగం 4. నిర్వహణ సమయం. 30 ని..

---

**5. బోధనా లక్ష్యాలు:**

- సంభాషణలు ద్వారా పద్యాలను వాటి భావాలను నీతిని గ్రహిస్తారు.
- పద్యాల భావాలను చెప్పగలుగుతారు, రాయగలుగుతారు.
- పద్యాలను భావ, రాగయుక్తంగా పాడగలగుతారు.
- అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పగలుగుతారు, రాయగలుగుతారు.
- ఆట ద్వారా పదజాలాభివృద్ధిని, సృజనాత్మకతను సాధిస్తారు.
- పాఠ్యసారాంశాన్ని పాటరూపంలో వినగలుగుతారు, పాటను సొంతంగా పాడగలుగుతారు.

**6. బోధనాభ్యసన సామాగ్రి:**

- పాఠ్యపుస్తకం నోటు పుస్తకం - పెన్ను ఈ పదాలను నల్లబల్ల పై రాయండి.
  1) కనకం 2) శునకము 3) చెరువు 4) కవ్వ 5) బంధువులు
- పాటను రాసి ఉంచిన చార్టు

**7. (అ) ఆట:** ప్రసారసమయంలో నిర్వహించే ఆటను గురించి తెలుసుకోవాలి. పిల్లలతో ఆటను సక్రమంగా ఆడించాలి.

- పిల్లలందరిని వృత్తాకారంగా కూర్చోపెట్టాలి. ఒక విద్యార్థి చేతికి బంతిని ఇవ్వాలి.
- రేడియోలో మ్యూజిక్ రాగానే పిల్లలు బంతిని ఒకరి నుంచి ఒకరు మార్చుకొనేలా చూడాలి. మ్యూజిక్ ఆగిపోగానే బంతిని మార్చుకోవాలి. ఆపి వేయాలి
- ఆ సమయంలో బంతి ఏ విద్యార్థి చేతిలో ఉంటే ఆ విద్యార్థితో రేడియో టీచర్ అడిగే ప్రశ్నకు సమాధానం చెప్పించాలి.

(ఆ)**కృత్యాలు నిర్వహణ:** పాఠ్యాంశంలో ప్రసారమయ్యే కృత్యాలపై అవగాహన కలిగి వుండాలి. వాటిని పిల్లల చేత సక్రమంగా చేయించాలి.

1. విన్న సంభాషణలపై అడిగే ప్రశ్నలకు పిల్లలతో సమాధానం చెప్పించాలి. రాజు, లతల సమాధానాలను వినేలా చూడాలి.
2. పాఠ్యపుస్తకంలోని 118వ పేజిలో గల 1వ, 2వ పద్యాల చిత్రాలను పరిశీలింపచేయడం. ఆ చిత్రాలను గురించి మాట్లాడించడం.

8. కార్యక్రమంలో ప్రసారమయ్యేపాటను చార్టుపై రాసి, తరగతి గదిలో ప్రదర్శించాలి. పిల్లలందరితో పాడించాలి.

www.apteachers.in

## పాట

**పల్లవి:** మన పెద్దలు చెప్పిన మాటల్లోన - సత్యాలెన్నో ఉన్నాయి.
ఆచరించిన మేలుకలుగునని - శతకాలన్నీ చెబుతున్నాయి.

**చరణం 1:** వీధుల్లోన తిరిగే కుక్కను
సింహాసన మెక్కిస్తేను
వెనుకటి గుణము మారదు
మంచి పనులేవి చేయదు
నీచులకెంతో గౌరవమిచ్చిన
నీతిని పాటించి నడవరులె "పల్లవి"

**చరణం 2:** మనకు సంపదలు రాగానే
మన చుట్టూ చేరును చుట్టాలు
తెప్పతెప్పలుగా చెరువు నిండినా
కప్పలు చేరును పదివేలు
కలిమిలేములను కొలిచేవారు
బంధువు లెట్లా ఔతారు. "పల్లవి"

www.apteachers.in

## 12.ఆణిముత్యాలు 2 వ భాగం

1. విషయం : తెలుగు
2. తరగతి: 3వ తరగతి
3. పాఠం పేరు: ఆణిముత్యాలు 2వ భాగం
4. నిర్వహణ సమయం. 30 ని..

---

**5. బోధనా లక్ష్యాలు: విద్యార్థినీ విద్యార్థులు**

- కుల మతాలకు అతీతంగా మనుషులంతా ఒక్కటే అనే భావనను పెంపొందించు కుంటారు.
- లక్ష్యాన్ని సాధించే లేదా చేరుకొనే మార్గాలకన్నా లక్ష్యసాధన ముఖ్యమని అవగాహన చేసుకుంటారు.
- మానవతా విలువలను పెంపొందించుకుంటారు;
- పద్య పఠనా ఆసక్తిని పెంపొందించుకుంటారు;
- చిత్రాలను పరిశీలించి సొంతంగా మాట్లాడ గలుగుతారు;
- ఆట, పాటల ద్వారా శారీరక, మానసిక వికాసాన్ని పొందుతారు.

**6. బోధనాభ్యసన సామాగ్రి:**

1. 3వ, 4వ పద్య భావాలకనుగుణంగా గీచిన చిత్రాలు
2. పాఠ్యపుస్తకం

**7. ప్రసార పూర్వ కృత్యాలు:** (అ) కార్యక్రమంలో నిర్వహించే ఆట పై అవగాహన కలిగియుండాలి.

**ఆట:**

- తరగతిలోని పిల్లలందరూ వృత్తాకారంలో నిలబడాలి.
- రేడియోలో మ్యూజిక్ వస్తున్నంత సేపు పిల్లలంతా చప్పట్లు కొడుతూ వృత్తాకారంలో తిరుగుతూ ఉండాలి.
- మ్యూజిక్ ఆగిపోగానే తిరగడం ఆపివేయాలి.
- రేడియో టీచర్ చెప్పిన అంకెప్రకారం పిల్లలు జట్లుగా యేర్పడాలి.
- తిరగడం ఆపగానే రేడియో టీచర్ అడిగే ప్రశ్నకు జవాబు చెప్పాలి.

(ఆ) కార్యక్రమంలో నిర్వహించబోయే కృత్యాలపై అవగాహన కలిగి ఉండాలి.

**కృత్యం 1:** సంభాషణల ద్వారా విన్న పాఠ్యాంశంపై రేడియో టీచర్ అడిగే ప్రశ్నలకు తరగతి గదిలోని పిల్లలచే సమాధానాలు చెప్పించాలి.

**కృత్యం 2:** పాఠ్యపుస్తకం 118వ పేజీలోని 3వ, 4వ పద్యాల చిత్రాలను పిల్లలు పరిశీలించాలి;

రేడియో టీచర్ అడిగినప్పుడు పిల్లలు ఆయా చిత్రాల గురించి సొంతంగా మాట్లాడాలి.

www.apteachers.in

**కృత్యం 3:** రేడియో టీచర్ చెప్పే ఈ క్రింది పదాలను టీచర్ నల్లబల్లపై రాయాలి.

1. వన్నె 2. గిట్టుట 3. పశువులు 4. పుష్పాలు 5. తల్లి దండ్రులు 6. దైవము

- ఆటలో భాగంగా రేడియో టీచర్ చెప్పే అంకె ప్రకారం పిల్లలు జట్లుగా యేర్పడాలి.
- రేడియో టీచర్ సూచనలకు అనుగుణంగా ఒక్కొక్క విద్యార్థిచే నల్లబల్లపై రాసి ఉన్నపదాలకు అర్థాలు, ఏకవచనం, బహువచనం, సొంతవాక్యాలు చెప్పించాలి.

(ఇ) కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను రాసి ఉంచిన చార్టును ప్రసార సమయంలో తరగతిలో ప్రదర్శించాలి.

**పాట**

**పల్లవి:**
మన పెద్దలు చెప్పిన మాటల్లోన - సత్యాలెన్నో ఉన్నాయి
ఆచరించిన మేలు కలుగునని - శతకాలన్నీ చెబుతున్నాయి. ..మన..

**చరణం 1:**
పశువుల రంగులు వేరైనా - పాలరంగది మారదులే
పుష్పజాతులు వేరైనా - పూజలు మాత్రం ఒకటేలే
దర్శనంబులు ఆరైనా - దైవం అందరికొకడేలే
ప్రకృతిలో పలు తేడాలున్నా - సృష్టికి మూలం ఒకడేలే ..మన..

**చరణం 2:**
తల్లి దండ్రులంటే దయలేని తనయుడు
జనియించినా వాడి జన్మ వృథాయగునులే
పుట్టలోన చెదలెన్నో పుట్టిగిట్టునులే
ప్రయోజనం లేనివారు పుట్టకుంటే మేలులే ..మన..

www.apteachers.in

## 13.ఆణిముత్యాలు 3 వ భాగం

1. విషయం : తెలుగు — 2. తరగతి: 3వ తరగతి
3. పాఠం పేరు: ఆణిముత్యాలు 3వ భాగం — 4. నిర్వహణ సమయం. 30 ని..

---

5. **బోధనా లక్ష్యాలు:**

- విద్యార్థులు చక్కగా పద్యపఠనం చేయగలుగుతారు
- కాలం చాలా విలువైనదని తెలుసుకుంటారు (5వ పద్యం)
- చదువు యొక్క విలువను తెలుసుకుంటారు (6వ పద్యం)
- భావాన్ని సొంతమాటల్లో చెప్పగలగడం / రాయగలగడం చేస్తారు
- ఇచ్చిన కృత్యంలో ఆటను / పాటను/ పదాలకు అడిగిన జవాబులను ఆడడం/పాడడం రాయడం చేస్తారు.

6. **బోధనాభ్యసన సామగ్రి:** 5 చీటీలు/పెన్ను/సుద్దముక్కలు/నల్లబల్ల/3వ తరగతి పాఠ్యపుస్తకం/ చార్టు

7. **ప్రసార పూర్వ కృత్యాలు:**

(అ) పాఠ్యంశాన్ని వినడానికి విద్యార్థులను సిద్ధం చేయాలి.

(ఆ) కార్యక్రమానికి కావలసిన టి.యల్.యం సిద్ధం చేసుకోవాలి.

(ఇ) కార్యక్రమంలో నిర్వహించే ఆటను ఆడించే విధానం తెలిసుండాలి.

**ఆట**

- తరగతి గదిని 'వాచీ డయల్' గా భావించి అందులో 12,3,6,9 అంకెలను వెయ్యాలి.
- మ్యూజిక్ ప్రారంభం కాగానే తరగతి గది చుట్టూ తిరగాలి.
- మ్యూజిక్ ఆగిపోగానే 12వ అంకెపైకి వచ్చి నిలబడిన విద్యార్థిచే చీటీ లేయించి జవాబు చెప్పించాలి.
- చీటీలు అయిపోయేవరకు ఇలాగే ఆటను ఆడుతారు.

(ఈ) కార్యక్రమంలో నిర్వహించే కృత్యాలను నిర్వహణ పై అవగాహన కలిగియుండాలి.

**కృత్యం 1:** రేడియో అక్కయ్య అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పడానికి సిద్ధంగా ఉండాలి

**కృత్యం 2:** 3వ తరగతి తెలుగు పాఠ్యపుస్తకము తీసుకొని 119వ పేజీలో గల 5, 6 పద్యాలను విద్యార్థులచే చదివించాలి. ప్రశ్నలకు జవాబు చెప్పడానికి సిద్ధంగా ఉండాలి.

**కృత్యం 3:** 1. శుభలగ్నం 2. దాత 3.దీనులు 4. వేకువ 5. చెరువు

ఈ పదాలు చీటీల పై రాయాలి. ఈ పదాలకు సొంతవాక్యాలు చెప్పించాలి.

(ఉ) కార్యక్రమంలో ప్రసారమయ్యే 'పాట'ను చార్టు పై రాసి తరగతి గదిలో ప్రదర్శించండి

www.apteachers.in

## పాట

**పల్లవి :**

కాలం విలువైనదని
తెలుసుకోండి బాలలూ..
చదువుకొని జీవితాన్ని
మలచుకోండి బాలలూ..

**చరణం 1:**

గడచిన క్షణమది తిరిగిరాదని
గుర్తించాలి మీరంతా..
కాలం చాలా విలువ గల్గినది
కష్టించాలి మీరంతా..
ఊరక కాలం గడిపిన వారు
ఏదీ సాధించ లేరంట..
దీపముండగా యిల్లుదిద్దుకొను
వారిదె ముందు చూపంట..

**చరణం 2:**

చదువే మనిషికి జీవంరా
చదువే మనిషికి ప్రాణంరా..
చదువు లేనిదే ప్రజలు మెచ్చరు
దేశకాలాలు తెలియవురా..

www.apteachers.in

## 14.ఆణిముత్యాలు 4 వ భాగం

1. విషయం : తెలుగు
2. తరగతి: 3వ తరగతి
3. పాఠం పేరు: ఆణిముత్యాలు 4వ భాగం
4. నిర్వహణ సమయం. 30 ని..

---

### 5. బోధనా లక్ష్యాలు:

- సంభాషణల ద్వారా పద్యాలను, వాటి భావాలను గ్రహిస్తారు
- పద్యాలను రాగ, భావయుక్తంగా పాడగలుగుతారు. భావాలను సొంత మాటలను చెప్పగలుగుతారు.
- పద్యాలలోని నీతిని గ్రహించి జీవితంలో పాటిస్తారు.
- అడిగిన ప్రశ్నలకు సమాధానాలను చెప్పగలుగుతారు. రాయగలుగుతారు.
- ఆట ద్వారా పదజాలాభివృద్ధిని, సృజనాత్మకతను సాధించగలరు.
- పద్య భావాలను, పాటరూపంలో వినగల్గుతారు. పాడగల్గుతారు.

### 6. బోధనాభ్యసన సామాగ్రి:

1. పాఠ్యపుస్తకం 2. నోటు పుస్తకాలు - పెన్నులు 3. పదాలను రాసి ఉంచిన చీటిలు (నరుడు, దీనుడు, నది, గోవు, చెట్టు) 4. పాటను రాసి ఉంచిన చార్టు

www.apteachers.in

**7. ఆట:** ప్రసార సమయంలో నిర్వహించే ఆటగురించి తెలుసుకోవాలి. పిల్లలతో ఆటను సక్రమంగా ఆడించాలి.

- పిల్లలతో సూచించిన కృత్యాలు చేయించాలి
- మ్యూజిక్ రాగానే వృత్తం చుట్టూ తిరిగేలా చూడాలి. మ్యూజిక్ ఆగిపోగానే పిల్లలను తిరగడం ఆపమనాలి.
- వృత్తంలోని చీటి తీయించి వాటి బహువచనం చెప్పించాలి.
- ఇలా మొత్తం ఆటను ఆడించాలి.

**8. కృత్యాలు నిర్వహణ:** పాఠ్యాంశంలో ప్రసారమయ్యే కృత్యాలపై అవగాహన కలిగి ఉండి పిల్లలతో చేయించాలి.

అ) ప్రశ్నలకు జవాబులు చెప్పించడం. రాజు, లతలు చెప్పే సమాధానాలను వినేలా చూడడం.

ఆ) పాఠ్యపుస్తకంలోని 119వ పేజీలోని 7వ పద్యబావాన్ని చదివించడం - ప్రశ్నలకు జవాబులు చెప్పించడం.

9. కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై రాసి, తరగతి గదిలో ప్రదర్శించాలి.

**పాట:**

**పల్లవి :** తెలుగు బాలలారా! ఈ సూక్తులు వినరండి!

నరుడు మెచ్చుకుంటే, నారాయణుడు మెచ్చునండి!

**చరణం 1:** బాధ పడే వారియందు భగవంతుడు ఉంటాడు

దీన జనుల గుండెల్లో దేవదేవుడుంటాడు

మానవ సేవంటేను మాధవ సేవేనండి!

సాటివారికెల్లెప్పుడు సాయపడగ రారండి 'పల్లవి'

**చరణం 2:** పంట సిరులు నిచ్చు నదులు పరుల కొరకురా!

పాడినిచ్చు గోవులన్ని పరుల కొరకురా!

పూలనిచ్చు చెట్లన్ని పరుల కొరకురా!

పరుల సేవ కంటే పరమార్థమింక లేదురా! 'పల్లవి'

www.apteachers.in

# 15.ఆణిముత్యాలు 5 వ భాగం

1. విషయం : తెలుగు
2. తరగతి: 3వ తరగతి
3. పాఠం పేరు: ఆణిముత్యాలు 5వ భాగం
4. నిర్వహణ సమయం. 30 ని..

---

**5. బోధనా లక్ష్యాలు:**

- పద్యాలను, వాటి భావాలను, అందులోని నీతిని సంభాషణలు ద్వారా గ్రహిస్తారు.
- పద్యాలను చదివి, భావాలను చెప్పగలుగుతారు, రాయగలుగుతారు.
- విన్న సంభాషణలపై అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పగల్గుతారు
- వివిధ కృత్యాల ద్వారా వ్యక్తీకరణ సామర్థ్యాన్ని పెంపొందించుకుంటారు.
- ఆట ద్వారా పదజాలాభివృద్ధిపై అవగహన పొందుతారు. సృజనాత్మకతను సాధిస్తారు
- పాట ద్వారా విషయాన్ని సంపూర్ణంగా అవగాహన పొందుతారు. పాటను సొంత మాటల్లో పాడగలుగుతారు.

**6. బోధనాభ్యసన సామాగ్రి:**

1. తెలుగు పాఠ్యపుస్తకం 2. నోటుపుస్తకం-పెన్ను 3. పాటను రాసి ఉంచిన చార్టు

4. సుద్దముక్కలు - నల్లబల్ల

**7. ఆట:**

అ) రేడియో పాఠం ప్రసారసమయంలో నిర్వహించే ఆటను గురించి తెలుసుకోవాలి. ఆటను పిల్లలతో చక్కగా ఆడించాలి.

**ఆట 1:** పిల్లలతో సూచనలు ఆధారంగా నటింపచేయాలి.

ఉదా: 'వీణ'ను వాయించినట్లుగా

సన్నాయిని ఊదినట్లుగా

**ఆట 2:** రేడియోలో మ్యూజిక్ రాగానే పిల్లలందరూ వృత్తం చుట్టు తిరిగేలా చూడాలి. మ్యూజిక్ ఆగిపోగానే పిల్లలను ఆగమనాలి.

రేడియో టీచర్! అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పించాలి.

**8. కార్యక్రమంలో నిర్వహించబోయే కృత్యాలుపై అవగాహన కలిగివుండాలి.**

**కృత్యం 1:** (అ) సంభాషణలపై అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పించాలి. రాజు, లతలు చెప్పే సమాధానాలు వినేలా చూడండి చూడాలి.

**కృత్యం 2:** (ఆ) పాఠ్యపుస్తకంలోని 120వ పేజీలో గల 9వ, 10వ పద్యాల చిత్రాలను పరిశీలింపజేయాలి. వాటిని గురించి మాట్లాడించాలి.

9. కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై స్పష్టంగా రాసి తరగతి గదిలో ప్రదర్శించాలి.

www.apteachers.in

**పాట:**

| | | |
|---|---|---|
| **పల్లవి:** | అమ్మ గోరుముద్దలా! తెలుగుభాష కమ్మన! | |
| | కోయిలమ్మ పాటలా! తెలుగు భాష తీయన! | |
| **చరణం 1:** | మల్లెవాసనను మించు మన తెలుగు పలుకు, | |
| | మంచి గంధమును మించు మన తెలుగు పలుకు, | |
| | పంచదారను మించు మన తెలుగు పలుకు, | |
| | పాల తరకను మించు మన తెలుగు పలుకు, | 'పల్లవి' |
| **చరణం 2:** | వీణ తీగ మీట రాగమౌ మన తెలుగు! | |
| | వేణుగానమై వినిపించు మన తెలుగు! | |
| | తెలుగు పలుకు లందు తేనెలూ లూరుచు రుచునుండు! | |
| | దేశభాషలందు తెలుగు గొప్పది లెండు ! | 'పల్లవి' |

www.apteachers.in

# 16.మా తోట

1. విషయం : తెలుగు　　　　2. తరగతి: 5
3. పాఠం పేరు: మా తోట　　　　4. నిర్వహణ సమయం : 30 ని॥

5. బోధనా లక్ష్యాలు : విద్యార్థినీ విద్యార్థులు

- గేయాలను, పాటలను రాగయుక్తంగా, అర్థవంతంగా పాడడం నేర్చుకుంటారు.
- నూతన పదాలకు అర్థాలు తెలుసుకుంటారు.
- ప్రకృతిలోని అందాలను ఆస్వాదించడం, ప్రకృతిని ప్రేమించడం చేస్తారు.
- పర్యావరణం గురించి అవగాహన చేసుకుంటారు.
- స్వయంగా మొక్కలను పెంచడం చేస్తారు.
- ఆట, పాటల ద్వారా శారీరక, మానసికోల్లాసాలను పొందుతారు.
- గేయ సారాంశాన్ని స్వంత మాటల్లో రాయగలుగుతారు.

6. బోధనాభ్యసన సామగ్రి

1. పాఠ్యపుస్తకం　2. తోట చిత్రం　3. వివిధ రకాల పుష్పాలు

4. పుష్పాల పేర్లు రాసిన చీటీలు　5. వాక్యాలు రాసిన చీటీలు　6. భూతకాలం, భవిష్యత్ కాలం, వర్తమాన కాలం అని రాసిన చీటీలు

7. ప్రసారపూర్వ కృత్యాలు: ఉపాధ్యాయులు

***(అ) కార్యక్రమంలో నిర్వహించబోయే కృత్యాలపై అవగాహన కలిగి యుండాలి***

***కృత్యం 1 :***

- విన్న పాఠ్యాంశంపై రేడియో టీచర్ అడిగే ప్రశ్నలకు తరగతిలోని పిల్లలచే సమాధానాలు చెప్పించాలి.
- రాజు, లత చెప్పే సమాధానాలతో పిల్లలు చెప్పిన సమాధానాలు సరిచూసుకొనేలా చూడాలి.

***కృత్యం 2 :***

- పాఠ్యపుస్తకంలో 26వ పేజీలో 'ఈ తోట మా తోట ... నుండి మముకొట్టినట్టుండు మనసులో మాకు' వరకు పిల్లలు అర్థం చేసుకొంటూ చదివేలా చూడాలి.
- చదివిన గేయభాగంపై రేడియో టీచర్ అడిగే ప్రశ్నలకు తరగతిలోని పిల్లలచే సమాధానాలు చెప్పించాలి. అవసరమైన చోట వారికి సహాయపడాలి.

***(ఆ) కార్యక్రమంలో నిర్వహించబోయే ఆటను ఆడించే విధానాన్ని తెలుసుకొని ఉండాలి.***

***ఆట 1 :***

www.apteachers.in

- గులాబి, మందార, మల్లె, చామంతి అనే పూల పేర్లను చీటీలపై రాయాలి.
- ఒక్కొక్క పదాన్ని మూడు చీటీలపై రాయాలి.
- పదాలు రాసిన చీటీలను ఒక్కొక్కరికి ఒక్కొక్క చీటీ చొప్పున ఇవ్వాలి.
- తరగతిలోని పిల్లల సంఖ్యకు అనుగుణంగా చీటీలను తయారు చేసుకోవాలి.
- పిల్లలను తరగతిగదిలో వృత్తాకారంగా నిల్చోబెట్టాలి
- మ్యూజిక్ వస్తున్నంతసేపు పిల్లలు 'గంప గంప - పువ్వుల గంప' అంటూ వృత్తాకారంలో తిరగాలి.
- రేడియో టీచర్ ఒక పువ్వు పేరు చెబుతుంది. ఆ పదం రాయబడిన చీటీలను పట్టుకొన్న పిల్లలు వృత్తం మధ్యలోకి వచ్చి, చేతులు పట్టుకొని పూలదండలా యేర్పడాలి.

***ఆట 2 :***

- పాఠ్యపుస్తకం 28వ పేజీలో ధారాళంగా చదవడం, అర్థం చేసుకొని చెప్పడం అనే శీర్షికలో ఎడమవైపు ఉన్న వాక్యాలను ఒక్కొక్కదాన్ని ఒక్కొక్క చీటీపై రాయాలి.
- రెండవ వైపు ఉన్న వాక్యాలను నల్లబల్లపై రాయాలి.
- ఆ 6 చీటీలను వృత్తాకారంలో నిల్చున్న పిల్లల మధ్యలో ఉంచాలి.
- మ్యూజిక్ వస్తున్నంతసేపు పిల్లలు 'గంప గంప - పువ్వుల గంప' అంటూ వృత్తాకారంలో తిరగాలి.
- మ్యూజిక్ ఆడిపోగానే ఒక విద్యార్థి చేత వృత్తంలోని ఒక చీటీ తీయించాలి.
- ఆ విద్యార్థి ఆ చీటీలోని వాక్యాన్ని చదవాలి. దాన్ని నల్లబల్లపై ఉన్న వాక్యంతో జతపరచాలి.

***ఆట 3***

- మూడు చీటీలపై భూతకాలం, వర్తమాన కాలం, భవిష్యత్ కాలం అని రాయాలి.
- ఆ చీటీలను వృత్తం మధ్యలో ఉంచాలి.
- మ్యూజిక్ ఆగిపోగానే ముగ్గురు పిల్లలు మూడు చీటీలను తీయాలి.
- ఆ చీటీలలోని కాలానికి సంబంధించిన క్రియాపదం చెప్పాలి.

***(ఇ)కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై స్పష్టంగా రాసి తరగతిగదిలో ప్రదర్శించాలి.***

***పాట***

***పల్లవి*** కన్నుల పండుగ మా తోట - ఆనందానికి పూబాట
నందన వనమును తలపించు - సుందరమ్ముగా కనిపించు

***చరణం 1*** మొక్కలు మాకు తమ్ముళ్ళు - చక్కని తీగెలు చెల్లెళ్ళు
మక్కువ దీర నీళ్ళను పోస్తాం - మమకారాన్నే ఎరువుగ వేస్తాం
కలుపును బాగా తీస్తాము - కళకళలాడగ చూస్తాము
ఆకులు గిల్లిన రేకులు గిచ్చిన - మాకే నొప్పని అంటాము

www.apteachers.in

## 17.శతక పద్యాలు 2వ భాగం

1. విషయం : తెలుగు 2. తరగతి : 5వ తరగతి

3.పాఠం పేరు : శతక పద్యాలు 2వ భాగం 3. నిర్వహణ సమయం : 30 ని॥

2. **బోధనా లక్ష్యాలు**

- విద్యార్థులు చక్కగా పఠనం చేయగల్గుతారు
- పద్యం యొక్క భావాన్ని సొంతమాటల్లో చెప్పగల్గుతారు.
- పాట ద్వారా పద్యం యొక్క సారాంశాన్ని గ్రహించగల్గుతారు.
- తగిన సందర్భాలలో పద్యాన్ని వివరించడానికి తగిన కథలు / ఉదాహరణలు రేడియోపాఠం ద్వారా వింటారు. సేకరించే నైపుణ్యం పెంపొందించుతారు.
- సూచనల ద్వారా కృత్యాలు చేయగలుగుతారు. ఆటలు ఆడగల్గుతారు.
- 'పదసంపద' సామర్థ్యాన్ని పెంపొందించుకొనే ఆటల్లో భాగస్వాములౌతారు.
- గొప్పదాత ఎవరు? ఏది అమృతం? మనిషి అన్న వాడు ఎలా ఉండాలి వంటి నైతిక విలువలను (4వ పద్యం) తెలుసుకుంటారు.
- 'సద్గోష్ఠి' యొక్క గొప్పతనాన్ని విద్యార్థులు తెలుసుకుంటారు.

3. **బోధనోపకరణాలు**

1. పాఠ్యపుస్తకం 2. చార్టు 3. సుద్ద ముక్కలు 4. నల్లబల్ల

4. **ప్రసార పూర్వకృత్యాలు**

(అ) రేడియో పాఠాన్ని వినడానికి విద్యార్థులను సంసిద్ధుల్ని చేయాలి.

(ఆ)కార్యక్రమానికి కావలసిన బోధనోపకరణలను సిద్ధం చేసుకోవాలి

(ఇ) కార్యక్రమంలో నిర్వహించే ఆటను ఆడించే విధానం తెలుసుకొనాలి.

***ఆట - 1***

- విద్యార్థులందరూ అర్ధచంద్రాకారంగా నిలబడాలి.
- అందరు ఒకేసారి నవ్వాలి.
- అందరూ ఏడుస్తున్నట్టు నటించాలి.
- అందరూ కూర్చొని విందుభోజనం చేసినట్టు నటించాలి.

www.apteachers.in

- భుజంపై గద పెట్టినట్టు నటించాలి.
- చేతులు పట్టుకొని చుట్టూ తిరగాలి.

**ఆట - 2**

- పిల్లలు వృత్తాకారంగా నిలబడతారు.
- మ్యూజిక్ ప్రారంభం కాగానే వృత్తం చుట్టూ తిరుగుతారు.
- మ్యూజిక్ ఆగగానే నిలబడతారు.
- రేడియో టీచర్ అడిగిన అంశానికి విద్యార్థి జవాబు చెప్పాలి.
- సూచనలైనంత వరకు ఆట ఆడుతునే ఉంటారు.

(ఈ) ఈ కార్యక్రమంలో నిర్వహించే కృత్యాల నిర్వహణపై అవగాహన యుండాలి

**కృత్యం 1**

- విద్యార్థులు 'రేడియో పాఠం' ఎంతవరకు చక్కగా విన్నారో తెలుసుకొనడానికి అడిగిన ప్రశ్నలకు జవాబులు చెప్పించడానికి విద్యార్థులను సంసిద్ధులను చేయాలి.
- 5వ తరగతి తెలుగు పాఠ్యపుస్తకంలో 125వ పేజీలోగల శతక పద్యాలలో 4వ మరియు 5వ పద్యాల భావాలను చదివించాలి.
- వీటిపై అడిగిన ప్రశ్నలకు విద్యార్థులచే జవాబు చెప్పించడానికి సంసిద్ధుల్ని చేయాలి

**కృత్యం 2**

- ఆటలో భాగంగా రేడియో టీచర్ ఈ క్రింది వాక్యాలను చెబుతూ వాటిలో విభక్తులను గుర్తించాలి.
- పాము వలన భయము / కాకి నీళ్ళ కొరకు తిరిగింది / సీత లక్ష్మిని తీసుకొని వెళ్ళింది / వేరు పురుగు వేరును తొలుస్తుంది / లోకంలో చాలా మంది పేదవారున్నారు.
- రేడియో టీచర్ కృత్యం మధ్యలో అడిగిన ఈ వాక్యాల్లో విద్యార్థులు విభక్తులను చెప్పవలసి ఉంటుంది.

(ఉ)కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై రాసి తరగతిగదిలో ప్రదర్శించాలి.

(ఊ)

www.apteachers.in

# పాట

**పల్లవి** మంచి మాటలు ఇవి మంచి బాటలు
శతక నీతులు మార్చును తలరాతలు

**చరణం 1** ఆకలితో ఉన్నప్పుడు తింటే
అన్నమె అమృతమౌతుంది
అడిగినంతనే తడవకయిస్తే
గొప్పదానమది ఔతుంది ||మంచి మాటలు||

**చరణం 2** కష్టాలన్నీ ఓర్చుకుంటే
నిజమైన మనిషి అతడౌతాడు!
కన్నీళ్ళు పెట్టకనె ధైర్యం చూపిన
వంశతిలకుడతడౌతాడు! ||మంచి మాటలు||

**చరణం 3** మంచి వారి చెలిమితో కీర్తి పెరుగుతీరు
మంచి వారి స్నేహంతో పెరుగుతుంది పేరు
మంచి వారితో కూడిన దొరకును సంతృప్తి
పాపాలు పోయి మనకు తీర్చుతుంది ఆర్తి ||మంచి మాటలు||

www.apteachers.in

# 18.శతక పద్యాలు  4వ భాగం

1. విషయం : తెలుగు    2. తరగతి : 5వ తరగతి

3.పాఠం పేరు : శతక పద్యాలు 4 వ భాగం    3. నిర్వహణ సమయం : 30 ని॥

1. **బోధనా లక్ష్యాలు**

- విద్యార్థులు పద్యాలను ధారాళంగా, భావయుక్తంగా చదవగల్గుతారు.
- కొత్త పదాలకు వాక్య ప్రయోగం ద్వారా తెలుసుకుంటారు.
- సూచనలను అనుసరిస్తూ ప్రశ్నలకు జవాబు చెబుతారు.
- అలాగే కృత్యాలను చేస్తారు. ఆటలను ఆడుతారు. పాటనుపాడి భావాన్ని పాటరూపంగా గ్రహిస్తారు.
- ధర్మము, నిజము, విద్య వంటి పదాలకు పద్యం ద్వారా వివరణంగా నీతిని తెలుసుకుంటారు.
- జ్ఞానవంతుల 'గోష్ఠి'ని సజ్జనుల సాంగత్యం గొప్పతనాన్ని సంభాషణ రూపంలో రేడియో పాఠం ద్వారా గ్రహిస్తారు.
- పద్యాలకు సొంతమాటల్లో భావాలు చెప్పగలుగుతారు.

2. **బోధనాభ్యసన సామగ్రి**

1. చీటీలు  2. స్కెచ్ పెన్నులు  3. పాఠ్యపుస్తకం  4.సుద్దముక్కలు  5.నల్లబల్ల

3. **ప్రసార పూర్వ కృత్యాలు**

(అ) పాఠ్యాంశాన్ని వినడానికి విద్యార్థులను సిద్ధం చేయాలి.

(ఆ)కార్యక్రమానికి కావలసిన 'బోధనోపకరణలు' సిద్ధం చేసుకోవాలి.

(ఇ) కార్యక్రమంలో నిర్వహించే ఆటను ఆడించే విధానం తెలుసుకోండి.

***ఆట - 1***

- వృత్తాకారంగా విద్యార్థులందరూ నిలబడాలి.
- ఒకరికొకరు చేతులు పట్టుకోవాలి
- చేతులు వదలకుండా ముందుకు 3 అడుగులు వెయ్యాలి.
- వీరు నిలబడిన చోటునుండి వెనుకకు 3 అడుగులు వెయ్యాలి.
- చేతులను వదలకుండా పైకి ఎత్తాలి.

www.apteachers.in

- చేతులను వదలకుండా ఉయ్యాలలా ఊపాలి.
- చేతులు వీడకుండా గుండ్రంగా తిరగాలి.
- అలాగే చేతులు వదలకుండా ఎడమవైపునకు తిరగాలి.
- చేతులు విడిచి చప్పట్లు కొట్టాలి.

***ఆట - 2***

- ఇద్దరు విద్యార్థులు ఒక జట్టుగా 5 జట్లను ఎంపిక చేయాలి.
- వారిద్దరు చీటీలు చుట్టూ తిరుగుతూ ఎవరు ముందు చీటీ తీస్తారో వారు సూచననుసరించి జవాబు చెప్పాలి. చీటీని తొలగించాలి.
- 5 జట్లు ఇలాగే ఆటను ఆడవలసి ఉంటుంది.

(ఈ) కార్యక్రమంలో నిర్వహించే కృత్యాలపై అవగాహన ఉండాలి

***కృత్యం 1***

- రేడియోపాఠం ఎంత వరకు విని విద్యార్థులు అవగాహన చేసుకున్నారో రేడియోటీచర్ అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పాలి.
- 5వ తరగతి తెలుగు పాఠ్యపుస్తకంలో 126వ పేజీలో 8వ పద్యం దాని భావం చదవాలి.
- దాని గురించి అడిగిన ప్రశ్నలకు జవాబులు చెప్పడానికి విద్యార్థులను సిద్ధం చేయాలి.

***కృత్యం 2***

- టీచర్ 5 చీటీలను సిద్ధం చేసుకోవాలి.
- ఒక్కొక్క చీటీపై ఈ క్రింది పదాలను ఒక్కొక్కటి రాయాలి.
  1. నీతి  2. అవిద్య  3.ధర్మం  4. అబద్ధం  5. సజ్జనులు
- ఆటలో భాగంగా చీటీ తీసిన విద్యార్థి వ్యతిరేక పదం చెప్పాలి.

(ఉ)కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై రాసి తరగతిగదిలో ప్రదర్శించండి.

**పాట**

**పల్లవి**

ఎన్నో మంచి ధర్మాలు చెప్పాయండి శతకాలు!

ఆచరించండి బాలలూ! ఔతారండి మంచి పౌరులు!!

***1 చరణం***

ధనధాన్యాల కన్న గొప్పవి ధర్మగుణాలవి బాలలూ
సంపద కన్న గొప్పదిలే విద్యతోడుంటే అదిచాలు
నిజాన్ని పల్కడమంటేనే నీతిని పాటించి నట్లేరా
శీల సంపదను కలిగుంటే సిరిసంపదలవి వస్తాయిరా!

||ఎన్నో మంచి ధర్మాలు||

***2 చరణం***

జ్ఞానవంతుల చరిత్ర వింటే ఎంతో మేలు బాలలూ
సజ్జన సభలో ఉంటేను ధర్మాలబ్బును బాలలూ
ధర్మాలన్నీ ఆచరిస్తేను విజ్ఞత పెరుగును మనకండి
ఆచరించకనె ఏదీ రాదు తెలుసుకోండింక బాలలూ

||ఎన్నో మంచి ధర్మాలు||

www.apteachers.in

## 19.ప్రయత్నిస్తే

2. విషయం : తెలుగు 2. తరగతి: 5వ తరగతి

3. పాఠం పేరు: ప్రయత్నిస్తే 4. నిర్వహణ సమయం. 30 ని..

……………………………………………………………………

**5. బోధనా లక్ష్యాలు:**

- విద్యార్థులు ప్రయత్నంతో ఏ పనినైనా సాధించగలమని తెలుసుకుంటారు
- పాఠాన్ని ధారాళంగా చదివి అర్థం చేసుకొనగల్గుతారు. అందుకు సూచించిన పేరాను పాఠంలో భాగంగా చదువుతారు.
- విన్న పాఠంపై / చదివిన పేరా పై అడిగిన ప్రశ్నలకు జవాబులు ఇస్తారు
- పదసంపదలో భాగంగా ఇచ్చిన పదాలకు రేడియో సూచనలననుసరించి జవాబునిస్తాడు.
- గేయం/ పాట రూపంగా పాఠం యొక్క సారాంశాన్ని తెలుసుకుంటాడు. పాటను పాడి ఆనందాను భుతి పొందుతాడు.

**6. బోధనోపకరణలు:**

1. చీటీలు 2. స్కెచ్ పెన్నులు 3. చార్టు 4. సుద్దముక్కలు 5. పాఠ్యపుస్తకం

**7. ప్రసార పూర్వ కృత్యాలు:**

అ) రేడియో పాఠాన్ని వినడానికి పిల్లలను సిద్ధపరచాలి
ఆ) కార్యక్రమానికి కావలసిన బోధనోపకరణ్లను సమకూర్చుకోవాలి
ఇ) కార్యక్రమంలో నిర్వహించబోయే ఆటను ఆడించేవిధానం తెలియాలి

**ఆట - 1**

- విద్యార్థులు వృత్తాకారంగా నిలబడాలి
- పిల్లిలా 'మ్యావ్...మ్యావ్...' మంటూ చుట్టూ తిరగాలి
- కప్పలా బెక్ బెక్ మంటూ చుట్టు తిరగాలి
- కోతిని అనుకరిస్తూ నడవాలి
- సిపాయిలా భుజంపై తుపాకీ వేసుకొని 'లెఫ్ట్...రైట్' అంటూ నడవాలి
- పిల్లలంతా కారు నడుపుతున్నట్టు హారన్ శబ్ధం మోగిస్తున్న శబ్ధం చేస్తూ చుట్టూ తిరగాలి.

**ఆట - 2**

- ముందుగా సిద్ధం చేసుకున్న చీటీలను తరగతి మధ్యలో వృత్తంగీచి అందులో పెట్టాలి
- ఒక విద్యార్థికి ఒక చీటీనివ్వాలి. అలా 5గురు విద్యార్థులకు ఇవ్వాలి

www.apteachers.in

- చీటీ తీసుకున్న మొదటి విద్యార్థి వృత్తం చుట్టూ తిరగాలి. మ్యుజిక్ ఆగి పోయినంతనే ఆగి పోవాలి.
- తను ఆగిన చోటికి సమీపంలో ఉన్న విద్యార్థుకి ఆ చీటీ నివ్వాలి.
- చీటీ అందుకున్న విద్యార్థి అందులో పదానికి 'సూచన' ఆధారంగా స్పందించాలి
- ఇలా 5గురి విద్యార్థులచే ఆట ఆడించాలి. సూచలనలకు / సమయానికి లోబడి ఆటను పూర్తి చేయాలి.

ఈ) కార్యక్రమంలో నిర్వహించే కృత్యాలను నిర్వహించడం పట్ల అవగహన కలిగి ఉండాలి.

**కృత్యం 1:**

- రేడియోలో పాఠం ఎంత వరకు విన్నది రేడియో టీచర్ అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు జవాబు చెప్పేలా సంసిద్ధపరచాలి.
- 5వ తరగతి తెలుగు పాఠ్యపుస్తకంలో 83వ పేజీలో మొదటి మూడు లైన్లను విద్యార్థులచే చదివించాలి.
- ఆ పేరాపై రేడియో టీచర్ అడిగిన ప్రశ్నలకు జవాబు సిద్ధం చేయాలి.

**కృత్యం 2:** టీచర్ ఈ క్రింది పదాలను ఒక్కొక్క చీటిపై ఒక్కొక్కటి రాయాలి.

1. ఉత్కంఠ 2. హడావుడి 3. బిడియం 4. తపన 5. అభినందన

ఉ) కార్యక్రమంలో ప్రసారమయ్యే 'పాట'ను చార్టు పై రాసి ప్రదర్శించాలి.

**పాట:**

**పల్లవి:**
ప్రయత్నమంటూ జరిగిందంటే
సాధిస్తారండోయ్! బాలలు సాధిస్తారండోయ్
భయపడకుండా ముందుకు పోతే
అందును ఫలితాలోయ్! బాలలు అందును ఫలితాలోయ్

**చరణం 1:**
శర్మిల పాప పిల్లి బోమ్మను తయారు చేసిందోయ్
బొమ్మదాచుకో బాగోలేదని హేలన చేసారోయ్
ఎందరు కాదు, కూడదు అన్నా ముందుకు సాగిందోయ్
హెడ్మాష్టరును కలసి చివరకు బొమ్మను పెట్టిందోయ్ .. ప్రయత్నమంటూ..

**చరణం 2:**
ప్రదర్శనలో తన బొమ్మను చూసే తపనే బాగుందోయ్
ముందుకు వచ్చి ప్రయత్నించిన తీరే బాగుందోయ్
పనిని ప్రేమించు గుణమే మీకు తప్పక కావాలోయ్
శర్మిలలాగే ప్రశంసలంది పేరు వచ్చు నండోయ్! .. ప్రయత్నమంటూ..

www.apteachers.in

## 20 శతక పద్యాలు1వ భాగం

1. విషయం : తెలుగు
2. తరగతి: 5వ తరగతి 1వ భాగం
3. పాఠం పేరు: శతక పద్యాలు1వ భాగం
4. నిర్వహణ సమయం. 30 ని..

........................................................................

### 5. బోధనా లక్ష్యాలు:

- పాఠాన్ని శ్రద్ధగా విని అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు జవాబులిస్తారు
- సూచించిన పద్యాలను ధారాళంగా చదివి అవగాహన చేసుకుంటారు
- భావాలను సొంత మాటల్లో చెబుతారు
- పదజాలంలో భాగంగా యిచ్చిన పదాలకు సూచనలనుసరించి స్పందిస్తారు
- కీడు చేసేవాడు గుణవంతుడ్ని చెడగొడతాడని, కసుగాయలు ఏరకూడదని, బంధువులను తూలనాడ కూడదని మొ.. నీతులు ఈ పాఠ్యంశం ద్వారా తెలుసుకుంటారు.

### 6. బోధనాభ్యసన సామగ్రి:

1. చీటీలు 2. స్కెచ్ పెన్నులు 3. పాఠ్యపుస్తకం 4. చార్టులు 5. సుద్ద ముక్కలు

### 7. ప్రసార పూర్వ కృత్యాలు:

అ) రేడియో పాఠం వినడానికి సంసిద్ధత (విద్యార్థులను) గావించాలి
ఆ) బోధనాభ్యసన సామాగ్రి సమకూర్చుకోవాలి.
ఇ) రేడియో పాఠంలో ప్రసారం కాబోయే ఆటను ఆడించే విధానం తెలుసు కోవాలి.

**ఆట - 1**

- విద్యార్థులంతా అర్ధ చంద్రాకారంలో నిలబడాలి.
- నిలుచున్న చోట ఎగరాలి
- చప్పట్లు కొట్టాలి.
- ఉన్న చోటనే చూట్టూ తిరగాలి
- గాల్లో చేతులను గిరగిరా తిప్పాలి.
- నడుంపై చేతులు వేసుకొని ముందుకు, వెనుకకు ఊగాలి.

**ఆట - 2**

- మ్యూజిక్ ప్రారంభం కాగానే వృత్తం చుట్టు తిరుగుతారు.
- మ్యూజిక్ ఆగిపోగానే విద్యార్థులు ఆగిపోతారు
- టీచర్‌కు ఎదురుగా ఆగిన విద్యార్థి చీటీ తీస్తాడు
- రేడియో అక్కయ్యయిచ్చిన సూచన ననుసరించి జవాబు చెబుతాడు
- ఆట ఈ విధంగా కొనసాగుతుంది.

www.apteachers.in

ఈ) కార్యక్రమంలో నిర్వహించ బోయే కృత్యాలపై అవగాహన కలిగి ఉండాలి.

**కృత్యం 1:** విన్న పాఠం పై రేడియో టీచర్ అడిగిన ప్రశ్నలకు మరియు సూచించిన పద్యం లేదా భావం చదివిన తరువాత దానిపై అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు జవాబు చెప్పడానికి సిద్ధంగా ఉండాలి.

**కృత్యం 2:** 5వ తరగతి తెలుగు పాఠ్యపుస్తకంలో రోమన్ సంఖ్య VII లో (ఆ) అభ్యాసంతో విభక్తులను ఒక్కొక్కటి ఒక్కొక్కదానిపై రాయాలి.

1) ని  2) కి  3) కు  4) గురించి  5) వలన  6) కొరకు  7) లో  8) తో

ఈ విభక్తులనుపయోగించి వాక్యాలు చెప్పాలి.

ఉ) కార్యక్రమంలో ప్రసారయ్యే పాటను చార్టుపై రాయాలి. తరగతి గదిలో ప్రదర్శించాలి.

పాట:

**పల్లవి :**
వేమన్న నీతులు తెలుపు లోక రీతులు
సుమతి శతక నీతులు అనుభవాల రాతలు

**చరణం 1:**
వేరు నుండి చేరి పురుగు చెట్టును పడగొట్టును
చీడ పట్టి చెట్టు నేల కొరిగి పోవును
చెడ్డవాడు చేరి గుణవంతుని చెడగొట్టును
కీడు చేయు వారికిపుడు దూరంగా నుండుము ...వేమన్న నీతులు...

**చరణం 2:**
కసుగాయలు రుచికావు ఏరకండి బాలలూ
చుట్టాలను నిందించుట గొప్పతప్పుబాలలూ
యుద్ధంలో వెనుక బడితె అతడు కాడు వీరుడు
గురువు మాట దాట రాదు ఈ నీతిని వినుడు. ...వేమన్న నీతులు...

www.apteachers.in

# 21. మనసుంటే మార్గం ఉంది

1. విషయం : తెలుగు
2. తరగతి: 5వ తరగతి
3. పాఠం పేరు: మనసుంటే మార్గం ఉంది
4. నిర్వహణ సమయం. 30 ని..

……………………………………………………………………………………

5. బోధనా లక్ష్యాలు: విద్యార్థినీ విద్యార్థులు

- సమాజంలోని వివిధ రకాల వ్యక్తులను పరిశీలిస్తారు, వారి వారి సామర్థ్యాలను అంచనా వేయగలుగుతారు.
- చేతులు లేని జోత్స్న అన్ని పనులను కాళ్ళతోనే ఎలా సమర్థవంతంగా నిర్వహిస్తుందో అర్థం చేసుకుంటారు.
- సమాజంలో అటువంటివారిని గమనించినప్పుడు వారి కృషిని, పట్టుదలను అభినందిస్తారు.
- చేయాలనే కోరిక, పట్టుదల ఉంటే కష్టమైన పనులను కూడా సాధించవచ్చని గ్రహిస్తారు.
- చదివిన విషయాన్ని విశ్లేషించుకొని సొంత మాటల్లో వ్యక్త పరచగలుగుతారు
- ఆట, పాటల ద్వారా శారీరక, మానసికోల్లాసాలను పొందుతారు
- సూచనలకు అనుగుణంగా అభినయించగలుగుతారు.
- జీవితంలో తాము సాధించాల్సిన, చేరుకోవాల్సిన లక్ష్యాలను నిర్దేశించుకుంటారు.

6. బోధనాభ్యసన సామగ్రి: 1. పాఠ్యపుస్తకం 2. అవయవలోపాలున్నప్పటికీ ప్రసిద్ధులైన వ్యక్తుల చిత్రాలు 3. వివిధ రకాల కుట్లు, అల్లికలు చేసిన వస్త్రాలు (ఎంబ్రాయిడరీ చేసిన వస్త్రాలు)

7. ప్రసార పూర్వకృత్యాలు: అ) కార్యక్రమంలో నిర్వహించే 'ఆట' ఆడించే విధానం గూర్చి తెలుసుకొని ఉండాలి.

**ఆట 1 :** రేడియోలో మ్యూజిక్ వస్తున్నంతసేపు రేడియో టీచర్ సూచనలకు అనుగుణంగా తరగతిలోని పిల్లలు అభినయించాలి.

1. కళ్ళుమూసుకొని నడవడం 2. ఆకలి వేస్తుంది - అన్నం కావాలని సైగల ద్వారా తెలియజేయడం 3. ముసలి వారు కర్ర పట్టుకొని నడుస్తున్నట్లు 4.సెల్‌లో మాట్లాడుతున్నట్లుగా

**ఆట 2 :** పిల్లలంతా వృత్తాకారంగా నిల్చోవాలి:

- మ్యూజిక్ వస్తున్నంతసేపు 'నేల-బండ' అంటూ పిల్లలంతా వృత్తాకారంలో తిరగాలి.
- రేడియో టీచర్ 'నేల' అన్నప్పుడు పిల్లలంతా కూర్చోవాలి.
- రేడియో టీచర్ 'బండ' అన్నప్పుడు పిల్లలంతా చేతులు తలపై పెట్టుకొని నిలబడాలి.

ఆ) కార్యక్రమంలోనిర్వహించే కృత్యాలపై అవగాహన కలిగి యుండాలి.

www.apteachers.in

**కృత్యం 1:** సంభాషణల రూపంలో విన్న పాఠ్యాంశంపై రేడియో టీచర్ అడిగే ప్రశ్నలకు తరగతిలోని పిల్లలచే సమాధానాలు చెప్పించాలి.

**కృత్యం 2:** పాఠ్యపుస్తకం 59వ పేజీలోని మొదటి పేరాను పిల్లలంతా అర్థం చేసుకుంటూ చదువుకోవాలి.

- చదివిన పేరాలోని అంశాలకు సంబంధించి రేడియో టీచర్ అడిగే ప్రశ్నలకు తరగతిలోని పిల్లలచే సమాధానాలు చెప్పించాలి.

**కృత్యాం 3:** ఆటలో భాగంగా రేడియో టీచర్ చెప్పే క్రియా పదాలను తరగతిలోని టీచర్ నల్లబల్లపై రాయాలి.

- ఒక్కొక్క క్రియా పదాన్ని ఉపయోగించి ఒక్కొక్క విద్యార్థిచే సొంత వాక్యం చెప్పించాలి.
- క్రియాపదాలు 1. చూసింది 2. తెచ్చాడు 3. పాడింది 4. తిన్నది 5. వెళ్ళాడు

ఇ) కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను స్పష్టంగా చార్టుపై రాసి; ప్రసార సమయంలో తరగతిలో ప్రదర్శించాలి.

**పాట:**

**పల్లవి:**
వినరండి వినరండి బాలలారా
విశ్వాసంతో వికసించిన జ్యోత్స్న కథనూ
పట్టుదల వీడకుండ పయనించీ
పదుగురిలో పేరొందిన జ్యోత్స్న కథనూ ...వినరండి...

**చరణం 1:**
చేతులే లేవని దిగులు చెందక
కాళ్ళనే చేతులుగా చేసుకున్నదీ
అందంగా అందరితో ఆటలెన్నో ఆడింది
పసిపాపలతో కలిసి పాటలేన్నో పాడింది ...వినరండి...

**చరణం 2:**
మనసుంటే తప్పకుండ మార్గముందనీ
పనులన్నీ పట్టుదలతో నేర్చుకున్నదీ
డిజైన్లెన్నో దుస్తులపై కుట్టీ చూపెను
గొప్ప కళాకారిణిగా కీర్తిపొందెను ...వినరండి...

www.apteachers.in

# 22.మహాత్ముడు

1. విషయం:- తెలుగు 2. తరగతి: 3వ

3.పాఠం పేరు:- మహాత్ముడు 4. నిర్వహణ సమయం:30 ని//

---

5. బోధనా లక్ష్యాలు: విద్యార్థులు

- మహాత్మగాంధీ గురించి తెలుసుకొంటారు
- దేశమంతా గాంధీ గారి పుట్టిన రోజును పండుగలా ఎందుకు జరుపుకుంటారో అవగావాన చేసుకుంటారు
- గాంధీ గారి జీవితాన్ని ప్రభావితం చేసిన సంఘటనలు గూర్చి తెలుసుకుంటారు
- ఎవరి పనులు వాళ్ళే చేసుకోవడం తప్పుకాదని; చిన్నవస్తువులను కూడా చిన్న చూపు చూడకూడదని; దేన్ని వృధా చేయరాదని అవగాహన చేసుకుంటారు;
- గాంధీజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని; విలువలతో కూడిన జీవితాన్ని గడుపుతారు
- ఆట, పాటల ద్వారా శారీరక, మానసికోల్లాసాలను పొందుతారు
- సూచనలకు అనుగుణంగా అభినయించ గలుగుతారు.
- చిత్ర లేఖనా నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకుంటారు.

6) బోధానాభ్యసన సామగ్రి: 1. గాంధీ గారి చిత్రపటం 2. పాఠ్య పుస్తక ం
3. సబర్మతి ఆశ్రమ చిత్రం 4.పాట రాసిన ఉంచిన చార్టు

7) ప్రసార పూర్వ కృత్యాలు: కార్యక్రమంలో నిర్వహించబోయే ఆటపై అవగాహన కలిగియుండాలి

**ఆట:-** రేడియో ఆట మ్యూజిక్ వస్తున్నప్పుడు రేడియో టిచర్ ఇచ్చే సూచనలకు అనుగుణంగా పిల్లలందరూ అభినయించాలి

1. బ్రష్ తో పళ్ళు తోముకుంటున్నట్లుగా
2. స్నానం చేస్తున్న ట్లుగా
3. బట్టలు వేసుకుంటున్నట్లుగా
4. తలను దువ్వు కుంటున్నట్లుగా
5. అన్నం తింటున్నట్లుగా
6. బట్టలు ఉతుకుతున్నట్లుగా
7. చీపురుతో గదిని ఊడుస్తున్నట్లుగా

www.apteachers.in

8. తరగతిలోని గోడలపై బూజు దులుపుతున్నట్లుగా

9. ఖాళీ స్థలంలో మొక్కలు నాటి: నీళ్ళు పోస్తున్నట్లుగా

కార్యక్రమంలో నిర్వహించబోయే కృత్యాలపై అవగాహన కలిగి యుండాలి.

**కృత్యం1:** సంభాషణల ద్వారా విన్న పాఠ్యాంశంపై రేడియో టీచర్ అడిగే ప్రశ్నలకు తరగతిలోని పిల్లలచే జవాబు చెప్పించాలి

**కృత్యం2:** రేడియో టీచర్ సూచనలకు అనుగుణంగా పిల్లలచే అభినయింప జేయాలి రేడియో టీచర్ చెప్పే వాక్యాలు తప్పో, ఒప్పో చెప్పించాలి; ఆసక్తి,వృధా, మహనీయుడు, జన్మదినం, అహింసామార్గం అనే పదాలకు అర్థాలను చెప్పించాలి

**పాట:-** కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై రాసి ఉంచుకోవాలి; ప్రసార సమయంలో తరగతి గదిలో ప్రదర్శించాలి

**పాట**

**పల్లవి:** బాలల్లారా వినరండి- గాంధీ గారి చరిత్రను మీరు
సామన్యుడిగా జన్మించి- మహత్ముడిగా ఎదిగిన తీరు //బాలల్లారా//

**చరణం1:-** శ్రవణ కుమారుని కథనే చదివి- స్ఫూర్తి ని ఎంతో పొందారు
తల్లిదండ్రులకు పెద్దలకు- సేవలు చేయాలన్నారు
సత్యం కోసం హరిశ్చంద్రుడు- అనుభవించిన కష్టం చూసి
కష్టమొచ్చినా నష్టమొచ్చినా- సత్యమె పలకాలన్నారు
//బాలల్లారా//

**చరణం2:-** పోరుబందరులో పుట్టారు- పోరుబాట చేపట్టారు
ఆశ్రమమొకటి స్థాపించారు- అందరి ఆస్తది అన్నారు
మోహన్ దాస్ కరంచందు- మోహావేశాలొదిలేసి
అన్ని పనులను స్వయంగ చేసి-ఆదర్శంగా నిలిచారు
//బాలల్లారా//

**చరణం3:-** స హాయనిరాకరణతో- శాంతియుతంగా పోరాడి
ఆంగ్లేయులకు దడ పుట్టించీ- దేశం నుండే తరిమేశారు
జాతిని ముందుకు నడిపారు- జాతిపితగా వెలుగొందారు
మానవులంతా ఒకటన్నారు- మహాత్ముడై ఇల నిలిచారు
//బాలల్లారా//

www.apteachers.in

## 23.శతక పద్యాలు 3వ భాగం

**1. విషయం: తెలుగు** **2.తరగతి : 5వ తరగతి**

**3. పాఠం పేరు: శతక పద్యాలు 3వ భాగం** **4.నిర్వహణ సమయం: 30 ని.**

---

**5.బోధనా లక్ష్యాలు:**

- విద్యార్థులు పద్యపఠనం బాగా చేయగల్గుతారు.
- కఠిన పదాలకు సొంత వాక్యాల ద్వారా అర్థాన్ని తెలుసుకుంటారు.
- పద్యాలకు అనుబంధంగా చెప్పిన రేడియో పాఠం ద్వారా నీతిని అర్థం చేసుకుంటారు.
- పాఠంలో ఇచ్చిన పదాలకు అడిగిన సూచనల మేరకు జవాబులిస్తారు.
- భావాలను సొంత మాటల్లో చెప్పగలుగుతారు
- పెద్దల సాంగత్యంలో గొప్పతనాన్ని, సాధు పుంగవుల సహజగుణాన్ని తెలుసుకుంటారు.
- రేడియో పాట ని పాడడం ద్వారా సారాంశాన్ని గ్రహిస్తారు.
- సూచనలనుసరించి ఆడుతూ పాఠాన్ని నేర్చుకుంటారు.

**4. బోధనోపకరణలు:**

1. చీటీలు 2. స్కెచ్ పెన్నులు 3. చార్టు 4. పాఠ్యపుస్తకం 5. సుద్దముక్క

**5. ప్రసార పూర్వకృత్యాలు**

(అ) రేడియో పాఠాన్ని వినడానికి విద్యార్థులను సంసిద్ధుల్ని చేయాలి

(ఆ) కార్యక్రమానికి కావలసిన బోధనోపకరణలను సిద్ధం చేయాలి

(ఇ) కార్యక్రమంలో నిర్వహించే ఆటను ఆడించే విధానం తెలుసుండాలి

**ఆట-1**

- అందరూ నిలబడి చప్పట్లు కొట్టాలి
- మునిలా తపస్సు చేసినట్టు అభినయించాలి
- పూల దండలు కుడుతున్నట్టు అభినయించాలి
- గాలివేసినప్పుడు చెట్లు ఎలా ఊగుతాయో అభినయించాలి
- వర్షంలో ఆడుకుంటున్నట్టు అభినయించాలి
- వృత్తాకారంగా చేతులు పట్టుకుంటూ తిరగాలి

**ఆట-2**

- ముందుగా సిద్ధపరిచిన చీటీలను వృత్తం మధ్యలో ఉంచాలి
- వృత్తాకారంగా తిరుగుతూ తగినపుడు టీచర్‌కు ఎదురుగా వచ్చిన విద్యార్థి చీటీలేని సూచననుసరించి జవాబు చెప్పాలి.
- మరలా సూచనలనుసరించి వృత్తం చుట్టూ తిరిగి ఆట ప్రారంభించాలి.
- రేడియోలో సూచనలు అయిపోయినంతవరకూ ఆడాలి.
- కార్యక్రమంలో నిర్వహించే కృత్యాలను నిర్వహణపై అవగాహన కలిగిఉండాలి.

**కృత్యం-1**

- రేడియో అక్కయ్య న్నపాఠం గురించి అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు జవాబు చెప్పడానికి సిద్ధపరచాలి
- 5వ తరగతి పాఠ్యపుస్తకంలో 125వ పేజీలో గల 6వ పద్యం, 126వ పేజీలో గల 7వ పద్యాన్ని పిల్లలచే చదివించండి

www.apteachers.in

- వీటిపై రేడియో అక్కయ్య అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు జవాబుచెప్పేలా సిద్ధం చేయండి

**కృత్యం-2**

- 8 చీటీలు సిద్ధపరచి ఒక్కొక్క చీటీపై ఒక్కొక్క పదాన్ని రాయాలి.
- పదాలు : 1. సామాన్యుడు 2.గుణములు 3.పుష్పం 4.దారం 5.సూర్యుడు 6.వర్షము 7.చెట్లు 8.మేఘాలు
- ఇచ్చిన పదానికి ఏకవచనం/ లేదా బహువచనం చెబుతూ ఆ పదంతో ఒక స్వంత వాక్యం చెప్పాలి
- సూచనలనుసరించి చీటీలు ఒక్కొక్కటిగా తొలగిస్తూ ఆట పూర్తి చేయాలి

(ఉ) కార్యక్రంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై రాసి తరగతి గదిలో ప్రదర్శించండి

**పాట**

**పల్లవి** : తెలుసుకోండి తెలుసుకోండి శతక నీతులూ
నడవడికను మార్చుకోండి తెలుగు బాలలూ!

**1.చరణం** : మంచివారి స్నేహంతో మారును సామాన్యులు
మంచి మంచి గుణాలిచ్చి జౌతారు సామాన్యులు
పూలదండలో దారానికి పూలవాసనంటునుగదా
సజ్జన సాంగత్యంతో అలువాటు పెరోదునుగదా
!! తెలుసుకోండి!!

**2.చరణం** : ఇనుడు వెలుగునిచ్చు ఆ ఘనుడు చినుకు తెచ్చు
గాలి సదా వీచు చెట్లన్ని పూలు పూచు
ఉపకారం చేయడమే గొప్ప వారి సహజగుణం
పరుల కొరకు జీ ంచుట సత్పురుషుల లక్షణం
!! తెలుసుకోండి!!

www.apteachers.in

## 24.ఒకేవిధమైన సగాలు

1. విషయం :- గణితం
2. తరగతి :- 4వ
3. పాఠం పేరు:- ఒకేవిధమైన సగాలు
4.సమయం :- 30 ని..లు

---

**5. బోధనా లక్ష్యాలు :- విద్యార్థినీ విద్యార్థులు**

- ❖ పరిసరాలలోని ఆకారాలలో రెండు ఒకే విధమైన సగాలుగా చేయగలిగే వాటిని గుర్తించగలరు.
- ❖ ఏయే ఆకారాలను ఏ విభజన రేఖ ఆధారంగా ఒకే విధమైన రెండు సగాలుగా చేయవచ్చో చెప్పగలరు.
- ❖ రెండు ఒకే విధమైన సగాలుగా చేయగలిగే విభజన రేఖను సౌష్ఠవ లేదా సౌష్ఠవ రేఖ అని తెలుసుకుంటారు.
- ❖ పేపర్ మడతల ద్వారా వివిధ ఆకారాలను రెండు ఒకే విధమైన సగాలుగా చేయగలరు.
- ❖ అసంపూర్తిగా ఉన్న ఆకారాలను సౌష్ఠవ రేఖ ఆధారంగా పూర్తి చిత్రాలు గీయగలరు.
- ❖ సౌష్ఠవాకారము, సౌష్ఠవ రేఖలపై పూర్తి అవగాహన పొందుతారు.

**6. బోధనాభ్యసన సామాగ్రి :-**

- ❖ పాఠ్యపుస్తకము, నల్లబల్ల
- ❖ పాఠ్యాంశంపై రాయబడిన పాట -చార్ట్

**7. ప్రసార పూర్వక కృత్యాలు :- ప్రసార సమయంలో**

- ❖ ప్రసారానికి ముందే తరగతి విద్యార్థులను రెండు సమాన గ్రూపులుగా కూర్చోబెట్టాలి.
- ❖ ఒక గ్రూపు వారికి ఆంగ్ల అక్షరాలు, రెండవ గ్రూపువారికి సంఖ్య అని పేర్లు ఇవ్వాలి.
- ❖ పాఠ్యపుస్తకంలో 130, 131వ పేజీలను తెరిచి ఉంచమనాలి.
- ❖ రేడియోటీచర్ సూచనల మేరకు టీచర్ నల్లబల్లపై అసంపూర్ణ ఆకారమును గీయాలి... పిల్లలకు సూచనలకనుగుణంగా ఆకారమును పూర్తి చేస్తున్నారో గమనింపజేస్తూ పూర్తి చేయాలి.
- ❖ పిల్లలు 131 వ పేజీలోని అసంపూర్తి బొమ్మలను పూర్తి చేయాలి. పరిశీలించాలి.
- ❖ రేడియో సూచనలకనుగుణంగా రెండు గ్రూపుల నుండి ఒక్కొక్కరిని నల్లబల్ల వద్దకు రప్పించాలి.

www.apteachers.in

- ❖ ఆంగ్ల అక్షరాలను సంఖ్యా(గ్రూపు వారిచేత సంఖ్యలను ఆంగ్ల అక్షరాల గ్రూపు వారి చేత సౌష్ఠవ రేఖచే రెండు ఒకేవిధమైన సమాన భాగాలుగా విభజింపజేయాలి.

**8. రేడియోలో వినిపించబోయే పాట :-**

ప్రకృతిలో భలే అందాలు - ఒకేవిధమైన సగాలు

ప్రతి జీవిలో కనిపించు - ఒకే విధమైన సగాలు !! ప్రకృతి !!

ప్రకృతి ప్రతిజీవి కుడి ఎడమ సగ భాగాలు

అందుకనే ప్రతిజీవి ఒక సౌష్ఠవ నిర్మాణము !! ప్రకృతి !!

ఒకే విధమైన సగాలుగా - ఏర్పడునదియే సౌష్ఠవము

సౌష్ఠవ ఆకారమును సమ భాగాలుగ చేసేదే

సౌష్ఠవాక్షం ... సౌష్ఠవాక్షం !! ప్రకృతి !!

**పాట ప్రసార సమయంలో :-**

- ❖ మొదటిసారి పాట వచ్చే సందర్భంలో వేలితో / పాయింటర్‌తో చూపుతూ పిల్లలను పాడేట్లు చేయాలి.
- ❖ రెండవసారి పాట వచ్చేటప్పుడు చార్టును చూస్తూ రేడియో పాటకు జతకలిపి పాడునట్లు చేయాలి.

www.apteachers.in

# 25.గణితం మన చుట్టూనే ఉంది

1. విషయం :- గణితం 2. తరగతి :- 4వ

3. పాఠం పేరు:- గణితం మన చుట్టూనే ఉంది 4.సమయం :- 30 ని..లు

---

**5. బోధనా లక్ష్యాలు :- విద్యార్థినీ విద్యార్థులు**

- ❖ నిజజీవితంలో గణితంలోని వివిధ అంశాలను వినియోగించే సందర్భాలను గుర్తుకు తెచ్చుకుంటారు.
- ❖ తరగతిగదిలో నేర్చుకున్న వివిధ గణిత భావనలను నిజజీవితంలో వినియోగిస్తారు.
- ❖ సమయం, కొలతలు, వస్తువుల యొక్క ధరలకు సంబంధించిన గణితశాస్త్ర భావనలను నిజజీవిత సందర్భాలలో సాధించగలరు.
- ❖ గణితంలో నేర్చుకున్న గణిత భావనలన్నింటిని గుర్తుకు తెచ్చుకొని సమస్యలను సాధిస్తారు.

**6. బోధనాభ్యసన సామాగ్రి :-**

- ❖ పాఠ్యపుస్తకము, నల్లబల్ల
- ❖ కాలమానం, చార్ట్
- ❖ మీటర్లు, సెంటిమీటర్ల చార్ట్

1 గంట - 60 నిమిషాలు
1 నిమిషం - 60 సెకనులు
24 గంటలు - ఒకరోజు

10 మిల్లీమీటర్లు - 1 సెం.మీ
100 సెం.మీ - 1 మీటర్

www.apteachers.in

**7. ప్రసార పూర్వ కృత్యాలు :- ప్రసార సమయంలో కృత్యాలు :**

**కృత్యం :- 1** (రేడియోటీచర్ రాజు, లతల ద్వారా కొన్ని కార్యక్రమ సన్నివేశాలలోని లెక్కలను చేయించడం)

- ❖ విద్యార్థులను రెండు సమాన గ్రూపులలో ముందుగానే కూర్చోబెట్టడం.
- ❖ విద్యార్థులందరూ నోటుబుక్, పెన్నులతో సిద్ధంగా ఉండేట్లు చూడటం
- ❖ రేడియోటీచర్, రాజు, లతలకు వేసే లెక్కలు పిల్లలు రాసుకోమని చెప్పాలి.
- ❖ రాజు, లతలు చేసేలోగా విద్యార్థులు లెక్కలు చేయునట్లు ప్రోత్సహించాలి.
- ❖ రాజు, లతలు చెప్పిన సమాధానాలతో విద్యార్థుల సమాధానాలు సరిచూడమనాలి.

**కృత్యం :- 2** (రేడియో టీచర్ గ్రూపుల వారీగా ప్రశ్నలు అడగడం)

- ❖ రేడియోటీచర్ ఏ గ్రూపు వారినుద్దేశించి ప్రశ్నలు అడుగుతారో ఆ గ్రూపు వారిచే సమాధానం చెప్పించాలి.
- ❖ వారు చెప్పకపోతే రెండవ గ్రూపు వారిచే చెప్పించాలి.
- ❖ సరియైన సమాధానం చెప్పిన వారికి పాయింటివ్వాలి.

**8. రేడియోపాఠంలో ఉన్న విషయాల ఆధారంగా పాట వస్తుంది. ఆపాటను ముందుగా చార్టుపై రాసి తరగతి గదిలో ప్రదర్శించాలి.**

కాలం, దూరం, ద్రవ్యం, భారం

కొలవాలంటే ప్రమాణముంది

నిత్యం వాటికి ఉపయోగముంది !! 2 !!

మిల్లీగ్రాము , గ్రాము, కిలోగ్రాము

భారమాన మని అంటాము

పైసా, రూపాయి పిలుపు

ద్రవ్యమానమునకది పిలుపు !! కాలం !!

మిల్లీ లీటరు, లీటర్లు

ఇవి ద్రవాలనే కొలిచేను

నిత్యం, అనునిత్యం వాటి

ఉపయోగం, ఉపయోగం !! కాలం !!

**పాట ప్రసార సమయంలో :-**

- మొదటిసారి పాట వచ్చే సందర్భములో చార్టులోని పాటను వేలితో లేదా పాయింటర్‌తో చూపిస్తూ చదవాలి.
- రెండవ సారి పాటను చార్టును చూపిస్తూ రేడియోలో వచ్చే పాటతో జతకలుపుతూ పాడించాలి.

www.apteachers.in

## 26.కారణాంకాలు - గుణిజాలు -1

1. విషయం :- గణితం 2. తరగతి :- 5వ

3. పాఠం పేరు:- కారణాంకాలు - గుణిజాలు -1 4.సమయం :- 30 ని..లు

---

**5. బోధనా లక్ష్యాలు :- విద్యార్థినీ విద్యార్థులు**

- ❖ సమానంగా పంచుకోవడం ద్వారా కారణాంకాలు భావనను అవగాహన చేసుకుంటారు.
- ❖ ఒక సంఖ్యను శేషము లేకుండా భాగించే సంఖ్యలను ఆ సంఖ్య యొక్క కారణాంకాలని గ్రహిస్తారు.
- ❖ ఒకటి మరియు అదే సంఖ్య మాత్రమే కారణాంకాలున్న సంఖ్యలను ప్రధాన సంఖ్యలంటారని తెలుసుకుంటారు.
- ❖ ఇవ్వబడిన సంఖ్యకు కారణాంకాలు చెప్పగలరు, రాయగలరు.

**6. బోధనాభ్యసన సామాగ్రి :-**

- ❖ పాఠ్యపుస్తకము
- ❖ నల్లబల్ల, సుద్దముక్క
- ❖ 1 నుండి 100 వరకు రాయబడిన చిట్టీలు

**7. ప్రసార పూర్వక కృత్యాలు :-**

- ❖ కారణాంకాల గురించి పరిచయం చేయాలి.
- ❖ పిల్లలను రేడియో పాఠానికి ముందే నాలుగు (ఎ,బి,సి,డి) గ్రూపులుగా విభజించి గ్రూపుల వారీగా కూర్చోబెట్టాలి.
- ❖ ప్రతి పిల్లవాడు పాఠ్యపుస్తకము, నోటుబుక్కు, పెన్సిల్ / పెన్నుతో సిద్ధంగా ఉండేట్లు చేయాలి.
- ❖ మొదటి కృత్యము కాగానే ఎ, సి లను కలిపి ఎ గ్రూపుగా, బి, డి గ్రూపులను కలిపి బి గ్రూపుగా కూర్చోబెట్టాలి (రెండవ కృత్యం / ఆట)
- ❖ రేడియో పాఠ్యాంశానికి సంబంధించిన పాటను ముందుగానే చార్టుమీద స్పష్టంగా రాసి ప్రదర్శించాలి.

www.apteachers.in

**8. రేడియో పాఠం ప్రసారసమయంలో :**

- ❖ రేడియో టీచర్ సూచనలకనుగుణంగా ఎ,బి,సి,డి గ్రూపులకు సంఖ్యలను చెప్పి గ్రూపులో కారణాంకాలు రాయించాలి.
- ❖ వారు చెప్పే కారణాంకాలను వారిచేతనే నల్లబల్లపై రాయించాలి.
- ❖ టేబుల్ పై పోసిన చిట్టీల నుండి చిట్టీని తీపిస్తూ వాటి కారణాంకాలను రాయించాలి.

**9. రేడియోలో వినిపించబోయే పాట :-**

ఒక సంఖ్యను శేషము లేకుండా

భాగించే సంఖ్యలన్నీ కూడా

ఆ సంఖ్యకు కారణాంకాలు... ఆ సంఖ్యకు కారణాంకాలు !! ఒక !!

ప్రతి సంఖ్యను కూడా ఒకటి
నిశ్శేషంగా భాగిస్తుంది,
ప్రతి సంఖ్యను అదే సంఖ్య కూడా
నిశ్శేషముగా భాగిస్తుంది. || 2 || !! ఒక !!

ఒక సంఖ్యకు ఒకటి లేదా....
అదే సంఖ్య మాత్రమే నిశ్శేషంగా
భాగిస్తే ఆ సంఖ్యలను మనమూ
ప్రధాన సంఖ్యలు అంటాము || 2 !! !! ఒక !!

**పాట ప్రసార సమయంలో :-**

- ❖ రేడియో టీచర్ సూచనలకనుగుణంగా ఎ,బి,సి,డి గ్రూపులుగా సంఖ్యలను చెప్పి గ్రూపులో కారణాంకాలు రాయించాలి.
- ❖ వారు చెప్పే కారణాంకాలను వారి చేతనే నల్లబల్లపై రాయించాలి.
- ❖ టేబుల్‌పై పోసిన చిట్టీల నుండి చిట్టీని తీసిస్తూ వాటి కారణాంకాలను రాయించాలి.

www.apteachers.in

## 27.మనచుట్టూ ఉన్న కోణాలను చూద్దాం

1. షయం :- గణితం      2. తరగతి :- 5వ

3. పాఠం పేరు:- మనచుట్టూ ఉన్న కోణాలను చూద్దాం

4. సమయం :- 30 ని..లు

---

**5. బోధనా లక్ష్యాలు :- విద్యార్థినీ విద్యార్థులు**

- పరిసరాలు, సహజ సన్నివేశం ద్వారా కోణం భావనను అవగాహన చేసుకుంటారు.
- లంబకోణం ను నిర్వహించి చెప్పగలరు
- $90^0$ ల కోణం లేదా లంబకోణాల నేర్పరుచు సందర్భాలు, వస్తువులను గుర్తించి చెప్పగలరు.
- వస్తువుల అమరికను, వివిధ సందర్భాలలో లంబకోణం, లంబకోణం కంటే ఎక్కువ, లంబకోణం తక్కువ కోణాలను గుర్తిస్తారు.
- కాగితపు మడతల ద్వారా కోణాల గురించి వరించగలరు.

**6. బోధనాభ్యసన సామాగ్రి :-**

- పాఠ్యపుస్తకము
- నల్లబల్ల, సుద్దముక్క
- వృత్తాకార, చతురస్రాకార కాగితపు ముక్కలు
- నమూనా గడియారం
- పాట రాయబడిన చార్ట్
- మూలమట్టం నమూనా

**7. రేడియో ప్రసారానికి ముందు :-**

- విద్యార్థులను జట్లుగా కూర్చోబెట్టాలి.
- పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, పెన్నులు సిద్దంగా ఉంచుకోవాలి.
- వృత్తాకారపు, చతురస్రాకారపు కాగితాలు సిద్దంగా ఉంచుకోవాలి.
- నమూనా గడియారం, మూలమట్టం నమూనాలు సిద్ధంగా ఉంచుకోవాలి.
- పాట రాసివున్న చార్టును ప్రదర్శించాలి.

www.apteachers.in

8. ప్రసార సమయంలో :-

- విద్యార్థులు ఏకాగ్రతతో రేడియో పాఠం వినేట్లు చూడాలి.
- రేడియో టీచర్ సూచనలకనుగుణంగా కృత్యం చేయించాలి.
- సమయానికనుగుణంగా విద్యార్థులను నల్లబల్ల వద్దకు రప్పిస్తూ ఆట ఆడించాలి.

9. రేడియో పాట - పాఠ్యాంశంపై

కోణాలు, కోణాలు, కోణాలు

మన చుట్టూ ఉన్న కోణాలు

కిటికీ తలుపులు, ఇంటి తలుపులూ

తెరుస్తూ, మూస్తూ ఉంటాము

తెరిచినప్పుడు మధ్య ఏర్పడు దూరాన్ని

కోణం అంటాము... కోణం అంటాము !! కోణం !!

గదిలో గోడలు కలిసేచోట

ఏర్పడుతుంటే కోణం..

కత్తెర అంచులు తెరిచినచోట

ఏర్పడుతుంది కోణం !! కోణం !!

www.apteachers.in

# 28.ఆకారాలతో ఆటలు

2. విషయం :- గణితం
2. తరగతి :- 5వ
3. పాఠం పేరు:- ఆకారాలతో ఆటలు
4. సమయం :- 30 ని..లు

---

**5. బోధనా లక్ష్యాలు :- విద్యార్థినీ విద్యార్థులు**

- ❖ పరిసరాలలోని వస్తువుల యొక్క వేర్వేరు ఆకారాలను అవగాహన చేసుకుంటారు.
- ❖ ఆటలలోను, వివిధ రంగోళిలలోని ఆకారాలను గుర్తిస్తారు.
- ❖ సహజ సన్నివేశంలో నీడలతో ఏర్పడే ఆకారాలను చెప్పగలరు.
- ❖ వివిధ వస్తువులను గాజు, మూత, డబ్బ, అగ్గిపెట్టె మొదలగు వాటిని ట్రేస్ చేస్తూ కాగితాలపై ఆకారాల నేర్పరచగలరు.
- ❖ కాగితాలు మడతపెట్టుట ద్వారా చతురస్రం, దీర్ఘచతురస్రాల నేర్పరచగలరు
- ❖ టాన్ గ్రామ్ అనగా నేమిటో తెలుసుకుంటారు.

**6. బోధనాభ్యసన సామాగ్రి :-**

- ❖ పాఠ్యపుస్తకము
- ❖ నల్లబల్ల, సుద్దముక్క
- ❖ చతురస్రాకార కాగితపు ముక్కలు
- ❖ స్కేలు, పెన్సిల్, కత్తెరలు
- ❖ వృత్తాకారపు కాగితాలు

www.apteachers.in

**7. రేడియో ప్రసారానికి ముందు :-**

- ❖ విద్యార్థులను నలుగురు చొప్పున జట్లలో కూర్చోబెట్టాలి.
- ❖ పండుగలలో వేసే రంగోళి, అలంకరణ జెండాలను గురించి చర్చించాలి.
- ❖ చతురస్రాకార, వృత్తాకార కాగితాలను సిద్ధంగా ఉంచాలి.
- ❖ ప్రతి జట్టు వద్ద స్కేలు, పెన్సిల్ ఉండేట్లు చూడాలి.

**8. ప్రసార సమయంలో :-**

- ❖ మామయ్య, రాజు, లతల సంభాషణలను పిల్లలు శ్రద్ధగా వినేట్లు చూడాలి.
- ❖ రేడియో టీచర్ సూచనలకనుగుణంగా కృత్యంలో చతురస్రాకార కాగితాలను స్కేలు, పెన్సిల్‌లను ప్రతిజట్టుకు అందజేయాలి.

- ❖ టీచర్‌గారూ ఒక పేపర్‌ను తీసుకొని సూచలకనుగుణంగా మడతపెట్టండి.
- ❖ మడతల ఆకారాలను, గీతలను కలుపుతూ నల్లబల్లపై గీతలు గీయండి
- ❖ నల్లబల్లపై టాన్‌గ్రామ్‌ను టీచర్ గీస్తుంటే, అది గమనిస్తూ పిల్లలు చేయాలి.
- ❖ వృత్తాకార కాగితాలను జట్లలో పంచాలి.
- ❖ సూచనల ప్రకారం కాగితాలను మడతపెట్టునట్లు చూడాలి.
- ❖ వృత్తకేంద్రం, వృత్తవ్యాసార్థంలను అవగాహన పరచాలి.

**9. పాట - పాఠ్యాంశంపై**

పాటను చూస్తూ (చార్టులో) పాడించాలి.
రెండవసారి పాట వచ్చేటప్పుడు సామూహికంగా పాడేలా చూడాలి.

ఆకారాలను తయారు చేసేద్దాం
గమ్మత్తుగ ఆటలు ఆడేద్దాం                !! ఆకారాలను !!

చుక్కలను వరుసగా పెట్టేద్దాం.....
పెట్టిన చుక్కలను గీతలతో కలిపేద్దాం....
చక్కగా ముగ్గులు వేసేద్దాం....
ముగ్గులో ఉన్న ఆకారాలను చెప్పేద్దాం!!                !! ఆకారాలను !!

వస్తువుల నీడలను చూసేద్దాం...
దాని ప్రకారం ఏదో చెప్పేద్దాం...
టాన్‌గ్రామ్‌ను చేసేద్దాం....
దానితో వచ్చే ఆకారాల పేర్లు చెప్పేద్దాం..    !! ఆకారాలను!!

టాన్‌గ్రామ్‌లో ఉండే
ఏడు ఆకారాల తోటి
రకరకాల బొమ్మలను
తయారు చేసి చూసేద్దాం...                !! ఆకారాలను!!

www.apteachers.in

## 29.సమానభాగాలు - సమానసమూహాలు

1. విషయం :- గణితం
2. తరగతి :- 4వ
3. పాఠం పేరు:- సమానభాగాలు - సమానసమూహాలు
4.సమయం :- 30 ని..లు

---

**5. బోధనా లక్ష్యాలు :- విద్యార్థినీ విద్యార్థులు**

- ❖ ఇచ్చిన వస్తువులను సమాన సమూహాలుగా విభజించగలుగుతారు.
- ❖ భాగించడం ద్వారా సులభంగా సమాన సమూహాలుగా మార్చవచ్చని అవగాహన చేసుకుంటారు.
- ❖ విభాజ్యం, విభాజకం, భాగఫలం, శేషంల గురించి అవగాహన చేసుకుంటారు.
- ❖ భాగహారం అంటే ఆవర్తన వ్యవకలనం అనీ; గుణకారం ద్వారా భాగహారాన్ని సరిచూసుకోవచ్చని తెలుసుకుంటారు.
- ❖ నిత్యజీవిత సంఘటనలకు భాగహారాన్ని అన్వయించుకుంటారు.
- ❖ ఆట, పాటల ద్వారా శారీరక, మానసికోల్లాసాలు పెంపొందించుకుంటారు.

**6. బోధనాభ్యసన సామాగ్రి :-**

- ❖ పాఠ్యపుస్తకం,
- ❖ పాఠ్యపుస్తకం 62 వ పేజీలోని "అ" చిత్రం గీచిన చార్ట్
- ❖ 63 వ పేజీలోని "ఇ" చిత్రం గీచిన చార్ట్
- ❖ పాట రాసి ఉంచిన చార్ట్

**7. ప్రసార పూర్వక కృత్యాలు :-**

(అ) కార్యక్రమంలో నిర్వహించబోయే "ఆట" ఆడించే విధానంపై అవగాహన కలిగియుండాలి.

www.apteachers.in

ఆట:-

- ❖ తరగతి గదిలో పిల్లలందరూ నిలబడగలిగే విధంగా పెద్ద వృత్తం గీయాలి.
- ❖ మ్యూజిక్ వినిపించినంతసేపు పిల్లలందరూ వృత్తం చుట్టూ పరుగెత్తాలి.
- ❖ మ్యూజిక్ ఆగిపోగానే పిల్లలు తిరగడం ఆపాలి.
- ❖ రేడియో టీచర్ సూచించిన విధంగా పిల్లలందరూ సమూహాలుగా ఏర్పడాలి. చెప్పిన సంఖ్య ప్రకారం వరుసలలో నిలబడాలి.

**(ఆ)** కార్యక్రమంలో నిర్వహించే కృత్యాలపై అవగాహన కలిగియుండాలి.

**కృత్యం 1:-** 9 బంతులను ఇద్దరికి సమానంగా పంచినప్పుడు విభాజకం, విభాజ్యం, భాగఫలం, శేషం ఎంతెంతో తరగతిలోని పిల్లలచే చెప్పించాలి.

- ❖ 24 కొవ్వొత్తులను 8 ప్యాకెట్లలో ఉంచితే ఒక్కొక్క ప్యాకెట్‌లో 3 ఉంటాయి. దీనిని గుణకార రూపంలో పిల్లలచే చెప్పించాలి.

**కృత్యం *2*:-** తరగతిలోని పిల్లలందరినీ రెండు సమూహాలుగా విభజించాలి.

- ❖ 62 వ పేజీలోని “అ” చిత్రం గీచిన చార్టును ప్రదర్శించాలి.
- ❖ ఒక్కొక్క విద్యార్థిని పిలిచి ఆ చిత్రంలోని ఏమిటి ? ఎన్ని ఉన్నాయి? చిత్రంలో ఎన్ని అడ్డువరుసలున్నాయి? ఒక్కొక్క వరుసలో ఎన్ని ఉన్నాయి? పిల్లలచే చెప్పించాలి.
- ❖ పైన చూపించిన చిత్రాన్ని భాగహార రూపంలో పిల్లలచే చేయించాలి.
- ❖ 63వ పేజీలోని “ఆ” చిత్రం గీసిన చార్టును ప్రదర్శించాలి.
- ❖ ఒక విద్యార్థిచే అవేమిటి? ఎన్ని ఉన్నాయో చెప్పించాలి.
- ❖ మరొక విద్యార్థి చేత అడ్డువరుసలెన్ని చెప్పించాలి.
- ❖ మరొక విద్యార్థి చేత అడ్డువరుసలో ఎన్ని ఉన్నాయో చెప్పించాలి.
- ❖ పైన చూపించిన చార్టులోని చిత్రాన్ని భాగహార రూపంలో రాయించాలి.
- ❖ మరొక విద్యార్థి చేత ఆ భాగహారాన్ని గుణకారం ద్వారా సరిచూడమనాలి.
- ❖ రేడియో టీచర్ సూచించిన భాగహారం చేయించి, విభాజ్యం, విభాజకం, భాగఫలం, శేషాలను పిల్లలచే చెప్పించాలి.

**కృత్యం 3:-** ఆటలో భాగంగా రేడియో టీచర్ సూచనలను అనుగుణంగా పిల్లలందరూ వరుసకు నలుగురు చొప్పున, 2 వరుసలోని సమానంగా, వరుసలోఆరుగురు

www.apteachers.in

చొప్పున, 4 వరుసలలో సమానంగా ఇలా ఒక్కొక్కసారి ఒక్కొవిధంగా నిలబడాలి.

ఇ. **కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను స్పష్టంగా చార్టుపై రాసి, తరగతి గదిలో ప్రదర్శించాలి.**

**పల్లవి:-** బాలల్లారా మనమంతా - భాగహారము నేర్వాలి
సమానంగా పంచాలంటే - భాగహారము చెయ్యాలి !! బాలల్లారా !!

**చరణం:-** భాగించాల్సిన సంఖ్యను మనము - విభాజ్యమని అంటాము
ఏ సంఖ్యతో మనము భాగిస్తాము - విభాజకమని దాన్నంటాము
భాగించగ వచ్చిన ఫలితాన్ని - భాగఫలమని అంటాము
మిగిలిపోయిన మొత్తాన్ని - శేషం అని మనమంటాము !! బాలల్లారా !!

**చరణం1 :-** పొలాలనైనా స్థలాలనైనా - సమూహంలో పిల్లలనైనా
పండ్లూ ఫలాలు వస్తువులైనా - పంచవలసిన సొమ్మైనా
ఎక్కువ తక్కువ లేకుండా - సమభాగాలుగా చేయాలంటే
భాగహారము చెయ్యాలి - గుణకారంతో సరిచూడాలి !! బాలల్లారా !!

www.apteachers.in

# 30.వస్తువులు - ఆకారాలు

1. విషయం : గణితం 2.తరగతి : 4వ తరగతి

3.పాఠం పేరు : వస్తువులు - ఆకారాలు 4. నిర్వహణ సమయం : 30 ని॥లు

---

5. బోధనా లక్ష్యాలు :విద్యార్థులు

- దొర్లే స్వభావం ఆధారంగా 3ఉ ఆకారాలను వేరు చేయగలరు.
- 3 Dఆకారాల యొక్క అంచులు మరియు మూలలను గుర్తించగలరు.
- 3D ఆకారాలను Trace చేయడం ద్వారా దీర్ఘచతురస్రము చతురస్రం వృత్తము లాంటి 2D ఆకారాలను గీయగలరు. పేర్లు చెప్పగలరు.
- నిత్యజీవితంలో ఉపయోగించే లేదా పరిసరాలలో కనిపించే వస్తువులలో దీర్ఘచతురస్రము, చతురస్రము, వస్తువులను వర్గీకరించగలరు. వాటిని ద్వారా ఏర్పడే 2D ఆకారాల పేర్లు చెప్పగలరు.

6. బోధనాభ్యసన సామాగ్రి

- పాఠ్యపుస్తకము
- వివిధ ఆకారాల వస్తువులు (బంతి, పి.వి.సిపైపు, చాక్‌పీస్ బాక్స్, డస్టర్, అగ్గిపెట్టె, గోళీలు, బొంగరం మొదలగునవి)
- ఆకారాలను ట్రేస్ చేయడానికి పెన్సిళ్ళు
-

| దీర్ఘ చతురస్రము | చతురస్రము | వృత్తం |
|---|---|---|
| | | |

చార్టు వర్గీకరణ కొరకు వాటిని ఏర్పరిచే 3D ఆకారాల పేర్లు రాయండి.

వివిధ 2Dఆకారాల నేర్పరిచే 3D వస్తువుల పేర్లున్న ఫ్లాష్‌కార్డులు

www.apteachers.in

## 7. కృత్యం-ఆట

### కృత్యం : 1

- పిల్లలందరినీ గుండ్రంగా కూర్చోబెట్టండి.
- వివిధ రకాల ఆకారాలు గల వస్తువులను పిల్లల మధ్య ఉంచండి.
- నల్లబల్లపై ఐదు కాలంలతో కూడిన పట్టిక రాయండి. బంతి ఆకారం - ఇటుక ఆకారం - పాచిక ఆకారం - జోకర్ టోపి ఆకారం మరియు పీపా ఆకారం కాలాలలో రాయండి.
- విద్యార్థులను సమాన సంఖ్యలో ఉండునట్లు 5 గ్రూపులను చేయండి.
- 5 గ్రూపులకు వరుసగా బంతి ఆకారం, ఇటుక ఆకారం, పాచిక ఆకారం, జోకర్ టోపి ఆకారం, పీపా ఆకారాలుగా పేర్లు పెట్టండి.
- ఒక్కొక్క గ్రూపు వారిని లేపి వారి మధ్య ఉంచిన ఆకారాలలో నుండి వారి గ్రూపు పేరు గల ఆకారం యొక్క వస్తువులను సేకరించమనండి.
- ప్రతి గ్రూపు వారితో వారు సేకరించిన ఆకారాల పేర్లను చెప్పించండి. మీరు సంబంధిత కాలంలో నల్లబల్లపై వాటి పేర్లను రాయండి.
- వారు సేకరించిన వస్తువులు సంబంధిత ఆకారానికి చెందినవేనా అని చర్చించండి. సరిచేయండి.
- సేకరించిన వస్తువుల నుండే కాకుండా పరిసరాలలో కనిపించే ఆకారాల పేర్లను చెప్పించండి.

### కృత్యం : 2

- 5 గ్రూపులలో పిల్లలను ఇంతకు ముందు లాగానే కూర్చోమనండి.
- ఒక్కొక్క గ్రూపు వారికి ఒక్కొక్క అగ్గిపెట్టెనివ్వండి.
- విద్యార్థుల నోట్ బుక్కులలో అగ్గిపెట్టెను ఉంచి ట్రేస్ చేయమనండి. ( ।- ాతో)
- అంచులు, మూలలను గుర్తింపజేయండి.
- అలాగే టూత్ పేస్టు అట్టపెట్టెను చూపిస్తూ అంచుల వెంబడి ఎలా తెరవాలో చూపించండి.
- పూర్తిగా తెరిచిన తరువాత మీరు టూత్ పేస్ట్ అట్టపెట్టెను నల్లబల్లపై ఉంచి ఈఊో ।-। తో ట్రేస్ చేయండి.

www.apteachers.in

## 8. గేయం / పాట

- కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై రాసి తరగతి గదిలో ప్రదర్శించాలి.

**గేయం - పాట**

ఆకారాలం - ఆకారాలం
భలే, భలే ఆకారాలం

బంతివలె నేనుంటాను
మూలలు, అంచులు లేనే లేవు
అందుకే నేదొర్లగలను || ఆకారాలం ||

పీపా ఆకారంలో ఉంటాను
మూలలు నాకు లేవు, రెండు అంచులు కలదాన్ని
బంతిలాగ నే దొర్లగలను || ఆకారాలం ||

జోకర్ టోపి వలె ఉంటాను
ఒకే మూల, ఒకే అంచు కల దాన్ని
అందుకే నే దొర్ల లేని దాన్ని || ఆకారాలం ||

ఇటుకల వలె నేనుంటాను
మూలలు అంచులు ఉంటాయి
అందుకే నేదొర్లలేను || ఆకారాలం ||

ఆర్.టి : పిల్లలూ పాటను విన్నారు కదా! ఈ పాటను మరొకసారి వినిపిస్తారు. అందరం కలిసి పాడదాం.

www.apteachers.in

## 31.స్మార్ట్ టేబుల్స్

**1.విషయం : గణితం** **2.తరగతి : 4వ తరగతి**

**3.పాఠం పేరు : స్మార్ట్ టేబుల్స్** **4. నిర్వహణ సమయం : 30 ని॥లు**

---

### 5. బోధనా లక్ష్యాలు :విద్యార్థినీ విద్యార్థులు

- స్మార్ట్ టేబుల్స్ గణన చిహ్నాలు అంటే ఏమిటో అవగాహన చేసుకుంటారు.
- సేకరించిన సమాచారాన్ని స్మార్ట్ టేబుల్ రూపంలో ఎలా తయారు చేసుకోవాలో అవగాహన చేసుకుంటారు.
- స్మార్ట్ టేబుల్స్ సహాయంతో సమాచారాన్ని ఎలా విశ్లేషించుకోవచ్చో అవగాహన చేసుకుంటారు.
- నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యా సాధనలో అవసరమైన చోట "స్మార్ట్ టేబుల్స్" వినియోగించుకుంటారు.
- ఆట, పాటల ద్వారా శారీరక, మానసికోల్లాసాలను పొందగలుగుతారు.

**6. బోధనాభ్యసన సామగ్రి**

1. పాఠ్యపుస్తకం
2. 120వ పేజీలోని మొదటి పట్టిక గీసిన చార్టు
3. 120వ పేజీలోని ఇండ్ల రకముల పట్టికను గీచిన చార్టు
4. 118వ పేజీలోని గణన చిహ్నాల పట్టిక గీచిన చార్టు
5. 122వ పేజీలోని పట్టిక గీచిన చార్టు
6. 124వ పేజీలోని పట్టిక గీచిన చార్టు
7. 123వ పేజీలోని పట్టిక గీచిన చార్టు
8. **ప్రసార పూర్వ - కృత్యాలు**

(అ) కార్యక్రమంలో నిర్వహించే ఆట ఆడించే విధానాన్ని గురించి తెలుసుకొని ఉండాలి.

**ఆట :**

- తరగతిలోని పిల్లలందరినీ ఆ మరియు ఇ అని రెండు గ్రూపులుగా విభజించాలి.
- ఆ గ్రూపు పిల్లలందరూ ఒకే చోట, ఇ గ్రూపు పిల్లలందరూ మరొక చోట కూర్చొనేలా చూడాలి.
- రేడియో టీచర్ సూచనలకు అనుగుణంగా జట్లలో కృత్యాలు నిర్వహించాలి.

**(ఆ) కార్యక్రమంలో నిర్వహించే కృత్యాలపై అవగాహన కలిగి ఉండాలి.**

www.apteachers.in

**కృత్యం : 1**

- రేడియోలో మామయ్య ఇచ్చే సూచనలకు అనుగుణంగా రాజు, లతలతో పాటు తరగతిలోని పిల్లలు కూడా 120వ పేజీలోని మొదటి పట్టికను పరిశీలించాలి. పూరించాలి.
- 120వ పేజీలో ఇండ్ల రకాలు పట్టికను పూరించాలి.

**జట్టు కృత్యం - 2 :**

- తరగతిలోని పిల్లలందరినీ ఆ గ్రూపు, ఇ గ్రూపు అని రెండు జట్లుగా విభజించాలి.
- ఒక గ్రూపు వారంతా కలిసి ఒకే చోట కూర్చోవాలి.
- ప్రతీ గ్రూపు వారు ఒక నోట్ బుక్ అందుబాటులో ఉంచుకోవాలి.
- ఆ గ్రూపు వారు 118వ పేజీలోని పట్టికను; ఇ గ్రూపు వారు 122వ పేజీలోని పట్టికను నోట్ బుక్స్‌లో రాసుకొని, పూరించాలి. లేదా టీచర్ తయారు చేసి సిద్ధంగా ఉంచిన చార్టులను వారికి అందించాలి.
- పూర్తి చేసిన పట్టికల ఆధారంగా రేడియో టీచర్ అడిగే ప్రశ్నలకు తరగతిలోని పిల్లలచే సమాధానాలు చెప్పించాలి.

**జట్టు కృత్యం : 3**

- ఆ గ్రూపు వారు 124వ పేజీ; ఇ గ్రూపు వారు 123వ పేజీలోని చిత్రాల ఆధారంగా స్మార్ట్ టేబుల్స్ తయారు చేయాలి. లేదా టీచర్ ముందుగా గీచి ఉంచిన చార్టులను పిల్లలకు అందించాలి.
- స్మార్ట్ టేబుల్స్ ఆధారంగా రేడియో టీచర్ అడిగే ప్రశ్నలకు పిల్లలచే జవాబులు చెప్పించాలి.

(ఇ) కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై స్పష్టంగా రాసి; ప్రసార సమయంలో తరగతిలో ప్రదర్శించాలి.

www.apteachers.in

# పాట

**పల్లవి :** బాలల్లారా మనమంతా తప్పక వీటిని నేర్వాలి
గణన చిహ్నాలు రాయాలి స్మార్ట్ టేబుల్స్ గీయాలి ||బాలల్లారా||

**చరణం:** సేకరించిన విషయంలో అంశము ఒకటికి ఒక గీత

నిలువుగ గీయాలి పట్టికలో లెక్కించాలి మొత్తం ఎంతో

నిలువు గీతలే గణన చిహ్నాలు స్మార్ట్ టేబుల్స్ ఆ పట్టికలు

గణన అంశాల పరిశీలనలో ఇచ్చును మన కవి తోడ్పాటు || బాలల్లారా||

**చరణం :** ఏయే గ్రేడులో ఎందరు పిల్లలో ఏయే ఆటలు ఎందరి కిష్టమో

ఒకే రకపు గృహాలు యెన్నో షాపుల్లోనా స్టాకెంతుందో

వాతావరణపు వివరాలేమిటో ఎక్కువ తక్కువ పోల్చాలన్నా

స్మార్ట్ టేబుల్స్ ఉపయోగం వాటితో మన పని అతి సులభం ||బాలల్లారా||

www.apteachers.in

# 32. అమరికలు

విషయము : గణితము | తరగతి : 4వ తరగతి

పాఠం పేరు : అమరికలు | నిర్వహణ సమయం : 30 ని॥

**బోధనా లక్ష్యములు :**

**విద్యార్థినీ, విద్యార్థులు**

- అమరికలు అననేమో తెలుసుకుంటాడు.
- అమరికలు నిర్ధిష్ఠక్రమాన్ని అనుసరించి ఉంటాయని అవగాహన చేసుకుంటాడు.
- చుట్టు ప్రక్కలలోని వస్తువులలో అమరికలను గుర్తించుట
- 2, 5 మరియు 10 గుణకార పట్టికలలోని అమరికల గుర్తించుట.

**బోధనా సామగ్రి :**

- నల్లబల్ల, సుద్దముక్క, పాఠ్యపుస్తకం పేజీ నెం 138లోని చిత్రముల జిరాక్స్ కాపీ.

**కృత్యము 1**

- విద్యార్థులను రెండు గ్రూపులుగా చేయవలెను.
- (సిద్ధం చేసుకొన్న) పాఠ్యపుస్తకంలోని 138 పేజీ జిరాక్స్ కాపీ ప్రదర్శించండి. విద్యార్థులు అందుబాటులో ఉంచవలెను.
- విద్యార్థులను పరిశీలించమనవలెను.
- ఒక గ్రూపులలోని విద్యార్థికి పెన్సిల్ ఇచ్చి మొదటి చిత్రంలోని తరువాత అమరికను పొడిగించమనవలెను.
- అదే విధముగా రెండవ గ్రూపులోని విద్యార్థికి రెండవ చిత్రంలోని తరువాత అమరికను పొడిగించమనవలెను.

**ఆట - 1**

- పిల్లలు వృత్తాకారంలో కూర్చోబెట్టవలెను.
- రేడియో మ్యూజిక్ వస్తున్నంత సేపు పిల్లలు గుండ్రంగా తిరుగుతుండాలి
- మ్యూజిక్ అగిన వెంటనే మీరు ఎత్తుల వారీ వరుస క్రమంలో నిలబడాలి.

**ఆట - 2**

- పిల్లలు వృత్తాకారంలో కూర్చోబెట్టవలెను.
- రేడియో మ్యూజిక్ వస్తున్నంత సేపు పిల్లలు గుండ్రంగా తిరుగుతుండాలి.
- మ్యూజిక్ అగివ వెంటనే ఖో ఖో ఆటలు కూర్చొనే విధంగా కూర్చోవాలి.

www.apteachers.in

- కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై రాసి తరగతి గదిలో ప్రదర్శించాలి.

**పాట**

**పల్లవి :** అమరికలు తెలుసుకోవడం మా కిష్టం

నిర్దిష్టక్రమాన్ని తెలుసుకోవడం మా కిష్టం

**చరణం : 1** ప్రహారీగోడ, కిటికీ గ్రిల్లు

పూసల దండలు వంటి వస్తువులను

ప్రత్యేక క్రమంలో అమర్చేస్తాం

దానిలోని క్రమాన్ని చెప్పేస్తాం

**చరణం : 2** మలుపులలో, నిలబడిన తీరులో

అంకెలలో, సంఖ్యలలో, చిత్రాలలోని

వరుస క్రమాన్ని గుర్తిస్తాం

తదుపరి అమరికను అమర్చేస్తాం

www.apteachers.in

## 33.టిక్, టిక్, టిక్ అంటూ నడుస్తున్న గడియారం

విషయం : గణితం | తరగతి : 4వ తరగతి

పాఠం పేరు : టిక్, టిక్, టిక్ అంటూ నడుస్తున్న గడియారం | సమయం : 30 ని||లు

---

**5. బోధనా లక్ష్యాలు**

**విద్యార్థినీ, విద్యార్థులు**

- దైనందిన జీవితంలో వివిధ పనులకు పట్టే సమయాన్ని అవగాహన చేసుకుంటారు.
- గడియారంలో చిన్న ముల్లు గంటలను, పెద్ద ముల్లు నిమిషాలను తెలియజేస్తుందని చెప్పగలం.
- గడియారం చూస్తూ సమయాన్ని చెప్పగలరు.
- చెప్పిన సమయాన్ని గడియారంలో చూపగలరు.
- క్యాలెండర్‌ను అవగాహన చేసుకుంటారు.

**6. బోధనాభ్యసన సామాగ్రి**

- గుండ్రని అట్టముక్కలు
- ఐస్ క్రీం పుల్లలు
- క్యాలెండర్
- పాఠ్యపుస్తకం, నల్లబల్ల

**7. ప్రసార పూర్వ కృత్యాలు**

- నమూనా గడియారాన్ని సిద్ధంగా ఉంచుకోవాలి.
- 2013 సం||ము క్యాలెండర్‌ను సిద్ధంగా ఉంచుకోవాలి.
- రేడియో పాట చార్టు ప్రదర్శించాలి.

**(2) ప్రసార సమయంలో**

- ఒక్కొక్క విద్యార్థిని గడియారంలో సమయాన్ని రేడియో టీచర్ సూచనలను అనుగుణంగా చెప్పించాలి.
- అదే విధంగా క్యాలెండర్‌లో వారాలు, రోజులు, ముఖ్యమైన పండుగల గురించి రేడియో టీచర్ సూచనలకు అనుగుణంగా ఒక్కొక్క విద్యార్థిచే చెప్పించాలి.
- నల్లబల్లపై, గడియారాన్ని, క్యాలెండర్‌ను సూచించే బొమ్మలు - పట్టికను రాయాలి.

www.apteachers.in

- సరియైన సమాధానాన్ని చెప్పిన విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ చప్పట్లు కొట్టించాలి.

**రేడియో వినిపించబోయే పాట :**

టిక్, టిక్, టిక్ గడియారాన్ని

ముల్లులు రెండు నా నేస్తాలండి

పెద్ద ముల్లు నిమిషాలను తెలుపుతుంది

చిన్న ముల్లు గంటలను తెలుపుతుంది || టిక్ ||

సెకను నిమిషం, గంటలు నా ప్రాణాలు

ఎటు వెళ్ళాలన్నా, ఏ పని చేయాలన్నా

ముందుకు నన్ను చూడాలన్నా ....

తక్కువ సమయం పట్టే పనులను నిమిషాల్లో చెబుతారు.

ఎక్కువ సమయం పట్టే పనులను గంటలలో చెబుతారు. || టిక్ ||

రోజులు, వారాలు తెలియాలన్నా ....

సెలవు ఏ రోజో చెప్పాలన్నా ...

నీ పుట్టిన రోజు తెలియాలన్నా ....

సంవత్సరములో ఎన్ని రోజులో తెలియాలన్నా ....

క్యాలెండర్‌నే చూడాలన్నా .... క్యాలెండర్‌నీ చూడాలన్నా ....

www.apteachers.in

# 34. కారణాంకాలు- గుణిజాలు-2

1. విషయం:- గణితం 2. తరగతి: 5వ

3.పాఠ్యాంశం:- కారణాంకాలు- గుణిజాలు-2 4.సమయం:30 ని//

---

**5. భోధనా లక్ష్యాలు: విద్యార్థిని విద్యార్థులు**

- సహజ సన్నివేశం ద్వారా "గుణిజము" అనగా ఏమిటో అవగాహన చేసుకుంటారు
- రెండు, మూడు,నాల్గులు యొక్క గుణిజాలను గుర్తించగలరు, రాయగలరు,
- ఉమ్మడి గుణిజము అనగా నేమో అవగాహన చేసుకుంటారు
- రెండు యొక్క గుణిజాలు రెండు చేత, మూడు యొక్క గుణిజాలు మూడు చేత నిశ్శేషంగా భాగించబడుతాయని గ్రహిస్తు సాధారణీకరిస్తారు
- ఒకట్ల స్థానంలోని సంఖ్యలను బట్టి అవి 2 చేత 5 చేత 10 చేత భాగి ం చ బడుతాయో లేదో చెప్పగలరు
- సంఖ్యలను చూసి 2,5,10 యొక్క గుణిజాలను గుర్తించగలరు
- రెండు యొక్క గుణిజాలను "సరిసంఖ్యలు" అంటారని చెప్పగలరు

**6. బోధనాభ్యసన సామగ్రి:**

- పాఠ్యపుస్తకం
- నల్ల బల్ల, సుద్దముక్క(చాక్ పిస్)
- విద్యార్థుల సంఖ్యక తగిన ఏమి రాయని చిట్టీలు (కేవలం సంఖ్య రాయడానికి)
- పాఠ్యాంశానికి సంబంధించిన పాట రాసిన చార్టు

**7. ప్రసార పూర్వ కృత్యాలు**

- కారణాంకాలు, గుణిజాలు పాఠ్యాంశం గురించి పరిచయం చేయాలి
- వనగుంతలు ఆట గురించి చర్చించాలి
- పిల్లలను సమాన సంఖ్యలో ఉండునట్లు రెండు గ్రూపులలో విడి విడిగా కూర్చొబెట్టాలి
- ప్రతిపిల్లవాడు పాఠ్యాపుస్తకం నోటు బుక్ పెన్ను/పెన్సిలతో సిద్ధంగా ఉండేలా చూడాలి
- రేడియో పాఠానికి ముందే అందర్ని సన్నద్దులను చేయాలి

**8) ప్రసార సమయంలో చేయవల్సినవి**

- రాజు, లత, చెప్పే 2,3,4 యొక్క గుణిజాలను నల్ల బల్లపై రాయాలి
- 2,5,10 ల యొక్క గుణిజాలు నల్లబల్లపై రాయాలి
- రాజు, లతలు చెప్పునపుడు ఒకట్ల స్థానంలోని అంకెలను నల్ల బల్లపై గుర్తించాలి
- రేడియో టీచర్ సూచనలననుసరించి చిట్టీలను పంచాలి
- రెండు గ్రూపులలో ఐదు చోప్పున సుద్ద ముక్కతో వృత్తాలను గీసి అంద 2,3,5,7 సంఖ్యలను రాయాలి. ఒక దానిని ఖాళీగా వదలాలి

www.apteachers.in

- రెండు గ్రూపుల నుండి ఒక్కొక్కరిని లేపి రేడియో టిచర్ చెప్పిన సంఖ్యను చిట్టిలలో రాయునట్లు చూడాలి. వాటిని గ్రూపు మద్యలో ఉన్న ఏ సంఖ్యకు సంబందించిన గుణిజమె దానిలో వేయునట్లు చూడాలి.
- సరిగా వేసిన వారికి పాయింటిస్తూ ఆండించాలి
- రెండవ కృత్యము/ ఆటలో కూడా ఒక్కొకరిని నల్ల బల్ల వద్దకు రప్పించాలి. సూచనలకనుగుణంగా సంఖ్యను ఒక గ్రూపు చేత రాయిస్తూ రెండవ గ్రూపు వారిచే ఆ సంఖ్య దేని యొక్క గుణిజమో చెప్పించాలి. సరిగా చెప్పిన వారిని పాయింటివ్వాలి.
- చివరగా ఆటలో గెలుపోందిన వారికి చప్పట్లతో అభినందనలు తెలియజేయాలి

9) **పాఠ్యాంశ సంబంధించిన పాట:**

గుణిజాలండీ, గుణిజాలు
సంఖ్యల యొక్క గుణిజాలు //2//
ఒకట్ల స్థానంలో సున్నా, రెండూ
నాలుగు ఆరు, ఎనిమిదులున్నా
ఆ సంఖ్యలన్నియూ కూడా
రెండు యొక్క గుణిజాలు //2//
ఒకట్ల స్థానంలో సున్నా, ఐదులున్నా
సంఖ్యలన్ని ఐదు యొక్క గుణిజాలు
ఒకట్ల స్థానంలో సున్నా కల్గి ఉన్నా
సంఖ్యలన్ని పది యొక్క గుణిజాలు //2//
ఒక సంఖ్య యొక్క గుణిజాలు
ఆ సంఖ్య చేత శేషము లేకుండా
భాగించబడుతాయి......?
భాగించబడుతాయి......?

www.apteachers.in

## 35. సమయం

1.విషయం : గణితం | 2.తరగతి : 5వ తరగతి

3.పాఠం పేరు : సమయం | 4.నిర్వహణ సమయం : 30 ని॥లు

---

### 5. బోధనా లక్ష్యాలు : విద్యార్థినీ విద్యార్థులు:

- సమయాన్ని ఎలా కొలుస్తారో అవగాహన చేసుకుంటారు.
- AM,PM అంటే ఏమిటో, సమయానికి సంబంధించి AM,PM లను ఎలా, ఎప్పుడు సూచించాలో అవగాహన చేసుకుంటారు.
- సూచించిన రెండు సమయాల మధ్య నున్న కాలాన్ని అంటే ఎన్ని గంటలు, ఎన్ని నిమిషాలు ఉన్నాయో లెక్కించగలుగుతారు.
- గంటలను నిమిషాలలోకి, నిమిషాలను గంటలలోకి మార్చగలుగుతారు.
- 12 గంటల సమయాన్ని 24 గం॥ల సమయంలోకి, 24 గంటల సమయాన్ని 12 గం॥ల సమయంలోకి మార్చగలుగుతారు.
- ఆట, పాటల ద్వారా శారీరక, మానసికోల్లాసాలను పొందగలుగుతారు.
- నిత్యజీవిత సంఘటనలలో సమయం గూర్చి తెలుసుకున్న విషయాలను వినియోగించగలుగుతారు.

### 6. బోధనాభ్యసన సామగ్రి

1. పాఠ్యపుస్తకం
2. పాఠ్యపుస్తకం 104వ పేజీలోని ఆహ్వాన పత్రికను రాసి ఉంచిన చార్టు
3. 106వ పేజీలోని పట్టిక రాసి ఉంచిన చార్టు
4. 109వ పేజీలోని సంఖ్యా రేఖా చిత్రం గీచిన చార్టు
5. ఒ పాఠశాల కాలనిర్ణయ పట్టిక రాసి ఉంచిన చార్టు
6. క్యాలెండరు

### 7. ప్రసార పూర్వ కృత్యాలు

(అ) కార్యక్రమంలో నిర్వహించే ఆటను ఆడించే విధానం గురించి తెలుసుకొని ఉండాలి.

www.apteachers.in

ఆట :

- పిల్లలందరూ వృత్తాకారంగా నిలబడాలి.
- మ్యూజిక్ వస్తున్నంత సేపు వృత్తాకారంలో పిల్లలంతా తిరగాలి.
- రేడియో టీచర్ సూచనలకు అనుగుణంగా, చెప్పిన సమయం AM, అయితే పిల్లలంతా వృత్తంలోకి PM అయితే వృత్తం వెలుపలికి దూకాలి.

(ఆ) కార్యక్రమంలో నిర్వహించబోయే కృత్యాపై అవగాహన కలిగి ఉండాలి.

కృత్యం : 1

- ఆహ్వాన పత్రికను పరిశీలించి 106వ పేజీలోని పట్టికను పిల్లలచే పూర్తి చేయించాలి.
- 2 గంటల 15 నిుషాలను నిమిషాలలోకి మార్చాలి.

కృత్యం : 2

- సంభాషణల ద్వారా విన్న పాఠ్యాంశంపై రేడియో టీచర్ అడిగే ప్రశ్నలకు తరగతిలోని పిల్లలచే సమాధానాలు చెప్పించాలి.

కృత్యం : 3

- ఆటలో భాగంగా రేడియో టీచర్ చెప్పే సమయం ఉదయం అంటేAM అయితే పిల్లలు వృత్తంలోకి, సాయంత్రం అంటే PM అయితే పిల్లలు వృత్తం వెలుపలికి దూకాలి.

(ఇ) కార్యక్రమంలో వినిపించబోయే పాటను రాసి ఉంచిన చార్టును తరగతి గదిలో ప్రదర్శించాలి.

www.apteachers.in

## పాట

పల్లవి :

సమయం సమయం సమయం
విలువైనది మనకు ప్రతి నిమిషం
కాలంతోటి పరుగులు తీద్దాం
ఎంతో ఎత్తుకు ఎదిగేద్దాం || సమయం ||

చరణం 1 :

అరవై సెకన్లు ఒక నిమిషం
అరవై నిమిషాలొక గంట
రోజుకు ఇరవై నాలుగు గంటలు
మాసం అంటే ముప్పై రోజులు || సమయం ||

చరణం 2 :

గంటలను నిమిషాలలో చెప్పినా
నిమిషాలను గంటలుగ మార్చినా
మారదు మారదు మారదులే
సమయం  లువ మారదులే || సమయం ||

చరణం 3 :

ఉదయాన్నేమో ఏ.యం. అంటాం
సాయంత్రాన్ని పి.యం అంటాం
పగలూ రాత్రి శ్రమనే చేద్దాం
ప్రగతి బాటలో పయనించేద్దాం || సమయం ||

www.apteachers.in

## 36. సమాన భాగాలుగా విభజిద్దాం

1. విషయం : గణితం 2.తరగతి : 4వ తరగతి

3.పాఠం పేరు : సమాన భాగాలుగా విభజిద్దాం 4.నిర్వహణ సమయం : 30 ని॥లు

---

**5. బోధనా లక్ష్యాలు: విద్యార్థినీ విద్యార్థులు:**

- సహజ సన్నివేశాలతో సమాన భాగాలుగా విడదీయడంపై అవగాహన పొందుతారు.
- ఒక వస్తువును గాని, సమూహమును గాని సమాన భాగాలుగా విభజించగలరు.
- భాగాహార భావనను అవగాహన పొందుతారు.
- సమానంగా పంచుకోవడాన్ని భాగాహార రూపంలో గుర్తునుపయోగించి రాయగలరు.
- భాగహారాన్ని భిన్న రూపంలో కూడా చెప్పగలరు.
- పావు, సగం గురించి చెప్పగలరు.
- భిన్నానికి సరియగు రూపాన్ని పటంలో చూపగలరు. (షేడ్ చేయగలరు)
- షేడ్ చేసిన భాగానికి భిన్న రూపంను రాయగలరు.

**6. బోధనాభ్యసన సామాగ్రి :**

- పాఠ్యపుస్తకం, నల్లబల్ల, సుద్ద ముక్క
- వృత్తాకారపు, చతురస్రాకారపు కాగితాలు
- షేడ్ చేయడానికి రంగు పెన్సిళ్ళు

**7. ప్రసారానికి ముందు చేయాల్సినవి**

**కృత్యం : 1**

- నలుగురు చొప్పున విద్యార్థులను జట్లుగా కూర్చోబెట్టాలి.
- ప్రతి జట్టుకు రెండు లేదా మూడు రంగు పెన్సిళ్ళు ఇవ్వాలి.
- రేడియో "పాట" రాసిన చార్టును ప్రదర్శించాలి.

**ఆట**

- తరగతి విద్యార్థులను సమాన సంఖ్యలో రెండు గ్రూపులుగా విభజించాలి.
- జట్టు కొకరు చొప్పున రేడియో టీచర్ సూచనల కనుగుణంగా నల్లబల్ల వద్దకు వచ్చు నట్లు చూడాలి.

www.apteachers.in

- జట్టు కృత్యంలో పిల్లల పనిని, పాల్గొను విధానమును పరిశీలిస్తూ తగు సూచనలు అందజేయాలి.
- పాట మొదటిసారి వచ్చేటప్పుడు చార్టుపై పాయింటర్ / వేలితో చూపిస్తూ పాడించాలి.
- రెండవసారి పాటను సామూహికంగా పాడించాలి.

**సమాన భాగాలుగా విభజిద్దాం :**

**పాట**

గమ్మత్తైన గణితాన్ని చేసేద్దాం, చేసాద్దాం

సమ భాగాలను చేసేద్దాం, గమ్మత్తెంతో చూసేద్దాం || గమ్మత్తైన ||

ఒక మొత్తాన్నే తీసుకో, రెండు భాగాలు చేసుకో

భాగాలన్నీ సమానము, ఉండేలా చూసుకో

రెండు భాగాల్లో ఒకటిని సగమని అంటారు...

దానిని సగమని అంటారు. || గమ్మ త్తైన||

ఒక మొత్తాన్నే తీసుకో నాలుగు భాగాలు చేసుకో

భాగాలన్నీ సమానము ఉండేలా చూసుకో

నాలుగు భాగాల్లో ఒకటిని పావు భాగమని అంటారు.

పావు, పావు సగము, పావు, పావు సగము || గమ్మత్తైన ||

www.apteachers.in

# 37.ఇది ఎంత బరువు ఉంది

1. విషయం :- గణితం
2. తరగతి :- 4వ
3. పాఠం పేరు:-ఇది ఎంత బరువు ఉంది
4.సమయం :- 30 ని..లు

---

5. బోధనా లక్ష్యాలు :-

విద్యార్థినీ విద్యార్థులు

- నిత్య జీవితంలో బరువు తూచే సందర్భాలను వివరిస్తారు
- బరువులను తూచే సాధనాలను చెప్పగలరు
- బరువుల యొక్క చిన్న, పెద్ద ప్రమాణాలు గ్రాములు, కిలోగ్రాములపై అవగాహన పెంచుకుంటారు

6.బోధనాభ్యసన సామగ్రి:

- పాఠ్య పుస్తకము
- నల్లబల్ల, సుద్ద ముక్క
- పాఠశాల మద్యాహ్న భోజనం పాఠ్య పుస్తకం వెనుక ఉన్న వివరాల పట్టిక
- బరువు తూచే యంత్రము (ఆంగన్ వాడి) చార్టు
- బరువు యొక్క ప్రమాణాల చార్టు

www.apteachers.in

7. ప్రసారానికి ముందు చేయవలసినవి:

విద్యార్థులను నాలుగు సమాన గ్రూపులుగా చేసి కూర్చో బెట్టాలి
మద్యాహ్నబోజన పట్టికను ప్రదర్శించాలి
బరువు తూచే యంత్రమును సిద్దంగా ఉంచుకోవాలి
బరువు యొక్క ప్రమాణాల చార్టును ప్రదర్శించాలి

8 ప్రసార సమయంలో :

రేడియో టీచర్ సూచనలకు అనుగుణంగా ఒక్కొక్క విద్యార్థిని లేపి సమాధానాలు చెప్పించాలి
సరియైన సమాధానాలు చెప్పిన వారిని చప్పట్లతో అభినందించాలి
ఒక విద్యార్థి బరువును తూకం వేసి మరొక విద్యార్థిచే పట్టికలో నమోదు చేయించాలి.

**పాఠ్యాంశ సంబంధిత పాట:**

9) ప్రమాణాలు, ప్రమాణాలు,
బరువుకు ఇవి ప్రమాణాలు
గ్రాములు, మిల్లీగ్రాములు
క్వింటాళ్ళు , కిలోగ్రాములు //ప్రమా//

ఒక వేయి మిల్లీగ్రాములు అయితే
ఒక గ్రాము అవుతుందీ
ఒక వేయి గ్రాములూ అయితే
ఒక కిలోగ్రాము అవుతుందీ గ్రాములూ
ఒక వందయితే
ఒక క్వింటాల్ అవుతుందీ //ప్రమా//

సబ్బులు, టూత్ పేస్టులూ
గ్రాములలో కొలిచేము
ఉప్పు , పప్పు, పంచదారలూ
కిలోగ్రాములలో కొలిచేము
పత్తి, మిరప, వరిధాన్యాలు
క్వింటాళ్ళలో కొలిచేము //ప్రమా//

www.apteachers.in

# 38. ఇళ్ళు నిర్మాణం పారిశుద్యం 1

**విషయం :** పరిసరాల విజ్ఞానము **తరగతి : 5**

**పాఠంపేరు :** ఇళ్ళు నిర్మాణం పారిశుద్యం 1 **నిర్వహణ సమయం :** 30 ని

---

**బోధనా లక్ష్యములు:**

- నివాసం యొక్క ఆవశ్యకతను తెలుసుకుంటాడు.
- ఇండ్లు, వివిధరకముల గురించి అవగాహన పొందుతాడు.
- ఇంటి నిర్మాణంలోని వివిధ దశలపై అవగాహన పొందుతాడు.
- ఇంటి నిర్మాణంలో ఉపయోగించే సామగ్రి గురించి తెలుసుకుంటాడు.
- **బోధనాభ్యసన సామగ్రి:**
- నల్లబల్ల, సుద్దముక్క, పాఠ్యపుస్తకం, డస్టరు, పేజీ నెం. 96లోని ఇటుక తయారీ దశలోని 6 చిత్రాల జిరాక్స్ కాఫీలు, 6 తెల్లకాగితాల చీటీలు.

  వాటిపై

  1. మట్టితవ్వడం
  2. తొక్కడం
  3. ఇటుక అచ్చుపోయడం
  4. బట్టీ పేర్చడం
  5. కాల్చడం
- పంపిణీ అని రాసుకోవాలి

www.apteachers.in

**కృత్యం - 1**

- విద్యార్థులను రెండు గ్రూపులుగా చేయవలెను.
- పాఠ్యపుస్తకం పేజీనెం. 96లో ఇటుక తయారీ దశలోని 6 చిత్రాల జిరాక్స్ కాపీలు ఇవ్వవలెను.
- తెల్లకాగితాల చీటీల పై వ్రాసి ఉంచుకొన్న 6 చీటీలు ఇవ్వవలెను.
- పిల్లల దగ్గర ఉన్న చిత్రాలకు, చీటీలకు సంబంధించిన పదాన్ని రేడియోలో చెప్పగానే, ఆ పదానికి సంబంధించి చిత్రాన్ని, చీటీని మీకు ఇవ్వాలి.
- రెండు గ్రూపుల విద్యార్థుల రేడియోలో చెప్పిన పదానికి సంబంధించిన చిత్రాన్ని, చీటీని తీసుకొస్తే అభినందించండి.

**ఆట:**

**ఆ పేరు :** డస్టరు ఆగిందా - బండ పేరు చెప్పండి

- విద్యార్థులను వలయాకారంగా కూర్చోబెట్టవలెను.
- వలయంలోని ఒక విద్యార్థిని డస్టరు ఇవ్వవలెను
- రేడియోలో మ్యూజిక్ వస్తున్నంత సేపు డస్టరు ఒకరి నుండి ఒకరికి పాసెచేస్తూ ఉండాలి.
- రేడియోలో మ్యూజిక్ ఆగిపోగానే డస్టరు ఎవరి చేతిలో ఉంటుందో, ఆ విద్యార్థి వాళ్ళింట్లో వేసిన బండల పేరు చెప్పాలి.
- ఈ విధంగా ఆట ఆడించాలి.
- కార్యక్రమములో ప్రసారమయ్యే పాటను చార్టుపై రాసి తరగతి గదిలో ప్రదర్శించాలి.

**పాట**

**పల్లవి :**

ఎండా వానా చలి నుండి
కాపాడేదే నివాసం
నాడు - నేడు ఏదైనా
ఇస్తుందండీ ఆవాసం ||ఎండా ||

**చరణం :**

బురద మట్టితో గోడలు కట్టి
కర్ర దుంగలు నిలబెట్టి
తాటి ఆకులతో పై కప్పేస్తే
అదియే నండీ ఆనాటి ఇల్లు || ఎండా ||

లోతుగ పునాది తవ్వేసి
కాల్చిన ఇటుకలతో గోడలు కట్టి
ఇనుము, కాంక్రీట్ కప్పుగ వేస్తే
అయియే నండీ నేటి ఇల్లు || ఎండా ||

పెంకుటిల్లు, డాబాలైనా
మిద్దే, మేడా ఇల్లేదైనా
ఎత్తుగ ఇళ్ళు ఉండాలి
గాలి, వెలుతురు రావాలి || ఎండా ||

www.apteachers.in

# 39. ఇళ్ళు నిర్మాణం పారిశుద్యం 2

**విషయం :** పరిసరాల విజ్ఞానము **తరగతి** : 5

పాఠంపేరు : ఇళ్ళు నిర్మాణం పారిశుద్యం 2 నిర్వహణ సమయం : 30 ని

---

## బోధనాలక్ష్యాలు:

- ఇళ్ళు రకముల గురించి తెలుసుకుంటాడు.
- ఏయే ప్రదేశాలలో ఎటువంటి ఇండ్లను నిర్మించాలో అవగాహన చేసుకుంటాడు.
- ఇండ్లు ఇంటి పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతను తెలుసుకుంటాడు.

**బోధనాసామగ్రి:** నల్లబల్ల, సుద్దముక్క, పాఠ్యపుస్తకం

**ఆట:**

ఆట పేరు: పరిశుభ్రం – అపరిశుభ్రం

- విద్యార్థులను వలయాకారంగా కూర్చోబెట్టాలి.
- రేడియో టీచరు కొన్ని పదాలు చెబుతుంటారు, చెప్పిన పదం పరిశుభ్రతకు చెందినదైతే విద్యార్థులు శ్వాసను తీసుకుంటూ వదలాలి.
- అపరిశుభ్రతకు చెందినదైతె విద్యార్థులు ముక్కును మూసుకోవాలి.

ఈవిధంగా ఆట ఆడించాలి.

కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను బోర్డుపై రాసి తరగతి గదిలో ప్రదర్శించాలి

పాట:

**పల్లవి:** మానవ జీవితానికి వ్యర్థాలే అనర్థాలు
భూమాత అభివృద్ధికి ఆటంకాలు

**చరణం 1:** పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలంటే
రోగాలేవి రాకుండా ఉండాలంటే
మన ఇల్లు, మన బడి శుభ్రంగా ఉండాలి
చెత్త చెదారం దూరంగా పారేయాలి. "మానవ"

**చరణం 2:** ప్లాస్టిక్ వాడకాన్ని మానేద్దాం
పర్యావరణాన్ని పరిరక్షిద్దాం
పచ్చని చెట్లను పెంచేద్దాం
కాలుష్యాన్ని నివారిద్దాం "మానవ"

www.apteachers.in

## 40. మన శరీరంలోని వివిధ వ్యవస్థలు పార్టు- 2

**విషయము : పరిసరాల విజ్ఞానము** **తరగతి : 5 వ**

**పాఠం పేరు: మన శరీరంలోని వివిధ వ్యవస్థలు పార్టు- 2** **నిర్వహణ సమయం: 30 ని॥**

---

**బోధనా లక్ష్యములు:-**

- జీర్ణ వ్యవస్థ అననేమో తెలుసుకుంటారు
- జీర్ణ వ్యవస్థ పనిచేయు విధానంపై అవగాహన పొందుతారు.
- విసర్జక వ్యవస్థ అననేమో తెలుసుకుంటారు.
- నాడీ వ్యవస్థ గురించి అవగాహన చేసుకుంటారు.

**బోధనాభ్యసన సామగ్రి:-**

- నల్లబల్ల, సుద్దముక్క, పాఠ్యపుస్తకం, పోస్టు కార్డు

**కృత్యము:-**

- క్విజ్
- విద్యార్థులను రెండు గ్రూపులుగా చేయవలెను. ఒక గ్రూపుకు "కూల్ డ్రింక్" అని రెండో గ్రూపుకు "కొబ్బరినీరు" అని పేరు పెట్టాలి. "కూల్ డ్రింక్" గ్రూపు వారిని ఒక ప్రక్కన "కొబ్బరి నీరు" గ్రూపు వారిని మరొక ప్రక్క కూర్చొబెట్టాలి.

ప్రసార సమయములో ప్రసారమయ్యే పాటను చార్టుపై స్పష్టంగా రాసి తరగతి గదిలో ప్రదర్శించాలి.

www.apteachers.in

**పాట**

**పల్ల :** ఆహారం నుండి శక్తి లభించే - ప్రక్రియ గురించి నరండి
జీర్ణవ్యవస్థలో జరిగే చర్య - జీర్ణ క్రియ అని గుర్తించండి

**చరణం : 1** నోటిలో ఊరే లాలాజలమే - జీర్ణం చేయును ఆహారం
జీర్ణమైన ఆ ఆహారం - పొందునులే మరి చక్కెరరూపం

**చరణం : 2** జీర్ణం కాగా మిగిలిన పదార్థం - మల రూపంలో బయటకు వెళ్ళును
వద్దే వద్దు జంకు పదార్థం - తినాలి మనము సమతుల ఆహారం

**చరణం: 3:** నాడీ వ్యవస్థలో నాడులు అన్నీ - సమాచారమును సేకరించును
సమాచారమును పొం దిన మెదడు- అవయవాలను సమన్వయించును

## 41. బాలల హక్కులు

1. విషయం : పరిసరాల విజ్ఞానము
2. తరగతి: 4వ తరగతి
3. పాఠం పేరు: బాలల హక్కులు
4. నిర్వహణ సమయం. 30 ని..

---

5. బోధనా లక్ష్యాలు:

- బాలల హక్కులు అననేమో తెలుసుకుంటాడు
- వివిధ బాలల హక్కులపై అవగాహన పొందుతాడు
- బాలల పార్లమెంటు గురించి తెలుసుకుంటాడు.
- బాలల హక్కుల పరిరక్షణ కేంద్రం గురించి తెలుసుకుంటారు
- నిత్య జీవితంలో వినియోగించుటకు ప్రయత్నిస్తాడు.

**6. బోధన సామగ్రి:** నల్ల బల్ల, సుద్ద ముక్క, తెల్ల కాగితాలు, పాఠ్యపుస్తకం

**7. కృత్యము:**

- విద్యార్థులను రెండు గ్రూపులుగా చేయవలెను
- రెండు గ్రూపులను నల్ల బల్లకెదురుగా కూర్చోబెట్టండి
- రేడియో టీచరు ఏ గ్రూపు వారిని బాలల హక్కును అభినయించమని చెబుతుంది.
- అప్పుడు ఆ గ్రూపు వారు ఆ బాలల హక్కును అభినయించి చూపాలి
- రెండవ గ్రూపు వారు అది ఏ బాలల హక్కో చెప్పాలి.
- ఈ విధంగా ఆట ఆడించాలి.

**8. కార్యక్రమములో ప్రసారమయ్యే పాటను చార్టుపై రాసి ప్రదర్శించాలి.**

**పాట**

హక్కులు, హక్కులు, హక్కులు
బాలలు పొందే హక్కులు
బాలల భవితకు బాటలు
బంగరు జీవన సోపానాలు

ఆరోగ్యంగా ఉండే హక్కు
చక్కగా ఎదిగే మార్గము

ఆత్మ సాక్షిగా ఉండే హక్కు
స్వతంత్ర జీవిత చిహ్నము

www.apteachers.in

ఉచిత విద్యను పొందే హక్కు

విజ్ఞాన వారధికి నెలవు

జాతీయతను తెలిపే హక్కు

సమైఖ్య భారతావనికి కొలువు

ప్రేమ ఆప్యాయతలు పొందేహక్కు

కుటుంబ జీవన సంకేతం

వినోదాలను పొందే హక్కు

స్వేచ్ఛా జీవన సౌకర్యం

www.apteachers.in

# 42. మన శరీరంలోని వివిధ వ్యవస్థలు పార్టు -1

1. విషయం : పరిసరాల విజ్ఞానము 2. తరగతి: 4వ తరగతి

3. పాఠం పేరు: మన శరీరంలోని వివిధ వ్యవస్థలు పార్టు -14. నిర్వహణ సమయం. 30 ని..

---

**బోధనాలక్ష్యాలు :**

- శరీరంలో అంతర అవయవాలపై అవగాహన పెంచుకొంటాడు.
- శ్వాసవ్యవస్థ అంటే ఏమిటో, శ్వాస వ్యవస్థ మన శరీరమునందు ఏ విధంగా జరుగుతుందో జ్ఞానం పొందుతాడు.
- రక్తప్రసరణ వ్యవస్థ, గుండె గురించి జ్ఞానం పొందుతాడు
- మన శరీరంలో ఎన్ని ఎముకలు ఉంటాయో అవి శరీర భాగాలకు రక్షణ ఎలా ఇస్తున్నాయో అవగాహన పొందుతాడు

**బోధనాభ్యస సామగ్రి :**

నల్లబల్ల, సుద్దముక్క, పాఠ్యపుస్తకం

**కృత్యం *1***

**క్విజ్**

- విద్యార్థులను రెండు గ్రూపులుగా చేయాలి. వారికి ఆ, ఇ అని పేర్లు పెట్టండి
- 'ఆ' గ్రూపు వారిని ఒక ప్రక్కన, 'ఇ' గ్రూపు వారిని ఒక ప్రక్కన కూర్చోబెట్టండి
- రేడియో టీచరు అడిగిన ప్రశ్నను 'ఆ' గ్రూపు వారిని అడిగితే 'ఆ' గ్రూపు వారు చెప్పాలి. 'ఆ' గ్రూపువారు చెబితే 10 మార్కులు ఇవ్వండి. ఆ గ్రూపు వారు చెప్పక పోతే రెండవ గ్రూపు వారికి అవకాశం ఇవ్వండి.
- మీరు మార్కులు నమోదు చేసి, అత్యధిక మార్కులు పొందిన గ్రూపును అభినందించండి.

**ఆట**

- తరగతిలోని విద్యార్థులను రెండు గ్రూపులుగా చేయవలెను.
- ఒక గ్రూపుకు 'శ్వాస' గ్రూపు అని రెండవ గ్రూపుకు 'గుండె' గ్రూపు అని పేరు పెట్టాలి
- రేడియో టీచర్ ఒక గ్రూపు పేరు చెబుతారు.'ఆ' గ్రూపువారు Radio లో music వస్తున్నంతసేపు తరగతిగదిలో వలయాకారంలో తిరుగుతుండాలి

www.apteachers.in

- Radio లో music ఆగిపోగానే రెండో గ్రూపు విద్యార్థులు పరుగెత్తిన విద్యార్థుల శ్వాసను లెక్కించాలి.
- ఈ విధంగా ఆట ఆడించాలి.

**పాట**

**పల్లవి:-** మనిషికి శ్వాసే ప్రాణము
ముక్కుతో పీల్చే ఆ శ్వాసే
ఊపిరితిత్తులను చేరుతుంది.
గాలి మార్పిడి జరుగుతుంది. !!మనిషి!!

**చరణం:-** మనిషికి ఒకటే గుండేరా
నాలుగు గదులు ఉండురా
పిడికెడంత మన గుండెరా
ఎడమవైపునే ఉండురా !!మనిషి!!

**చరణం 2:-** గుండె చప్పుడును వినండి
అది లబ్ డబ్ లబ్ డబ్ మంటుంది
మేల్కొన్నప్పుడు - పడుకొన్నప్పుడు
నిరంతరం లబ్డబ్ లబ్డబ్ మంటుంది

www.apteachers.in

## 43.మన దేశం - మన ప్రపంచం-పార్ట్ 1

1. విషయం : పరిసరాల విజ్ఞానము 2. తరగతి: 5వ తరగతి

3. పాఠం పేరు: మన దేశం - మన ప్రపంచం-పార్ట్ 1 4. నిర్వహణ సమయం. 30 ని..

.........................................................................

**5. బోధనా లక్ష్యాలు:**

- భారతదేశ నైసర్గిక స్వరూపం గురించి అవగాహన చేసుకొంటాడు.
- భారతదేశంలోని రాష్ట్రాలు, ఆ రాష్ట్రాలు ఏయే భాగంలలోకి వస్తాయో తెలుసుకుంటాడు.
- భారతదేశ చరిత్ర సంస్కృతిపై అవగాహన పొందుతాడు.
- జాతీయగీతము, జాతీయ జంతువు, జాతీయ జెండారూపకంపై విజ్ఞానాన్ని పొందుతాడు.

**6. బోధనోపకరణలు:**

నల్లబల్ల, సుద్దముక్క, పాఠ్యపుస్తకం, ఐదు తెల్లకాగితపు చీటీలు.

**7. ఆట - 1**

తెల్ల కాగితపు చీటీలలో ఒక్కొక్క చీటీపై

1. భారతదేశం ఉపఖండం
2. భారతదేశ రాష్ట్రాలు
3. వింధ్య సాత్పురా పర్వతాలు
4. దక్షిణ అమెరికా
5. ఈశాన్య రాష్ట్రాలు అని వ్రాసుకోవాలి.

- తరగతిగదిలో మధ్యలో విద్యార్థులు వృత్తం చుట్టూ పరుగెట్టె వీలుండే విధంగా ఓ పెద్ద వృత్తం గీయవలెను.



- ఆ వృత్తంపై గడియారంలో ఉన్నట్లుగా దూరం దూరంగా 1 నుండి 12 నంబర్లు రాయండి.
- వృత్తం మధ్యలో వ్రాసిన తెల్లకాగితపు చీటీలుంచవలెను.
- రేడియోలో మ్యూజిక్ వస్తున్నంతసేపు వృత్తం చుట్టూ పరుగెత్తుతుండాలి.
- రేడియోలో మ్యూజిక్ ఆగిపోగానే వృత్తం పై ఉన్న నంబర్ల పై నిలబడాలి.

www.apteachers.in

- రేడియో టీచరు ఏ నంబరు చెపితే, ఆ నెంబరుపై నిలబడిన విద్యార్థి వలయంలోని చీటీలలో ఒక చీటీ తీయాలి.
- తీసిన చీటీని బిగ్గరగా చదివి, ఆ చీటీల వచ్చిన అంశం గురించి ఓ మాట చెప్పాలి. ఇలా ఆట ఆడించాలి.
  కార్యక్రమములో ప్రసారమయ్యే పాటను చార్టుపై స్పష్టంగా రాసి తరగతి గదిలో ప్రదర్శించాలి.

**పాట**

**పల్లవి :** శతాబ్దాల చరిత గల భారతదేశం

హిమాలయ పర్వతాల సుందరనిలయం

శౌర్యవంతులెందరికో జన్మస్థానం

ఉపనిషత్తు, వేదాలకు పుట్టినిల్లు మనదేశం ...

శతాబ్దాల...

**చరణం 1:** హరప్పా, నాగరికత వెలసిన స్థానం

బౌద్ధ, జైన మతాల శాంతికి నిలయం

ఆర్యభట్ట, పతంజలి ఋషులకు కేంద్రం

భిన్నత్వ, ఐక్యతకు ప్రతిరూపం మనదేశం ...

శతాబ్దాల...

**చరణం 2:** సాంప్రదాయాలెన్నున్నా సమైఖ్యత మనభావం

భాషలెన్ని వేరున్నా భరతమాత బిడ్డలం

మతాలెన్ని వేరున్నా పరమతసహనమే మననినిదాం

ప్రజాసామ్య పాలనతో ప్రపంచానికి ఆదర్శం ...

శతాబ్దాల...

www.apteachers.in

## 43. మన దేశం - మన ప్రపంచం పార్టు - 2

**1.విషయము : పరిసరాల విజ్ఞానము** **2.తరగతి : 5 వ**

**3.పాఠం పేరు: మన దేశం - మన ప్రపంచం పార్టు - 2** **4.నిర్వహణ సమయం: 30 ని॥**

---

**బోధనా లక్ష్యములు:-**

- ప్రపంచం అననేమో తెలుసుకుంటాడు.
- భూ భాగాన్ని 7 ఖండాలుగా విభజించారనే జ్ఞానం పొందుతాడు.
- మహాసముద్రాలు 5 అనే జ్ఞానం పొందుతాడు.
- ఖండాలలో పెద్ద ఖండము, చిన్న ఖండము, సముద్రాలలో పెద్ద మహా సముద్రము, చిన్న మహా సముద్రము గురించి అవగాహన పొందుతాడు.
- భారతదేశానికి మూడు వైపులా ఏఏ సముద్రాలున్నాయో తెలుసుకుంటాడు.
- ద్వీపము, ద్వీపకల్పము అననేమో తెలుసుకుంటాడు.

**బోధనాభ్యసన సామగ్రి:**

నల్లబల్ల, సుద్దముక్క, పాఠ్యపుస్తకం, బంతి

**ఆట:**

- విద్యార్థులను రెండు గ్రూపులుగా చేయాలి.
- తరగతిలో ఒక పెద్ద వృత్తం గీయాలి. ఆ వృత్తాన్ని 5 భాగాలుగా చేయాలి.
- ఆ భాగాలలో, ఖండాలు
  మహా సముద్రాలు

  ద్వీపం

  ద్వీపకల్పం

  నాడీచక్రం అని వ్రాయాలి.

- మొదట ఒక గ్రూపు వారు రేడియోలో మ్యూజిక్ వస్తున్నంత సేపు చుట్టూ పరుగెత్తుతుండాలి.
- మ్యూజిక్ ఆగిన పిదప, ఒక విద్యార్థి బంతిని వలయంలో ఒక భాగంపై వేయాలి.
- బంతి ఏ భాగంలో పడిందో ఆ భాగంలో వ్రాసి ఉన్న దీని గురించి రెండవ గ్రూపులో ఓ విద్యార్థి చెప్పాలి.

www.apteachers.in

- మరల రెండవ గ్రూపు వారు రేడియోలు మ్యూజిక్ వస్తున్నంత సేపు వృత్తం చుట్టూ పరుగెత్తుతుండాలి.
- మ్యూజిక్ ఆగిన పిదప ఒక విద్యార్థి బంతిని వలయంలో ఒక భాగంపై వేయాలి.
- బంతి ఏ భాగంలో పడిందో ఆ భాగంలో వ్రాసి ఉన్న దాని గురించి మొదటి గ్రూపులో ఓ విద్యార్థి చెప్పాలి.
- ఆ విధంగా ఆట ఆడించాలి.

కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై రాసి తరగతి గదిలో ప్రదర్శించాలి.

పాట

**పల్లవి :** సప్త ఖండాల భూగోళం
పంచ సంద్రాల జల భాగం
హరిత వనాలు హిమగిరులు
ఇదే ఇదే మన ప్రపంచం ॥ సప్త॥

**చరణం :** పీఠ భూములు - మైదానాలు
ద్వీపకల్పాలు - ద్వీపాలు
గిరులు,తరులు నిధి నిక్షేపాలు
నిండియున్నదే ఈ ప్రపంచం

**చరణం :** భూగోళంలో ఎక్కువ భాగం జలభాగం
భూగోళంలో తక్కువ భాగం భూభాగం
భావితరాలకు స్వచ్ఛ భూగోళ మందిద్దాం
దీనిని సంరక్షించుటయే మన కర్తవ్యం

www.apteachers.in

## 45.చారిత్రక కట్టడాలు - చంద్రగిరి కోట

1.విషయము : పరిసరాల విజ్ఞానము 2.తరగతి : 5 వ

3.పాఠం పేరు: చారిత్రక కట్టడాలు - చంద్రగిరి కోట 4. నిర్వహణ సమయం: 30 ని॥

---

**బోధనా లక్ష్యములు:-**

- చారిత్రక కట్టడములు అననేమో తెలుసుకుంటారు
- చంద్రగిరి కోట ఎవరు, ఎక్కడ నిర్మించారో అవగాహన చేసుకుంటారు.
- చంద్రగిరి కోట నందలి నిర్మాణముల గురించి తెలుసుకుంటారు.
- చరిత్ర, సంస్కృతికి వారసులు కోటలు అని భావిస్తారు.

**బోధనాభ్యసన సామగ్రి:**

నల్లబల్ల, సుద్దముక్క, పాఠ్యపుస్తకం

**కృత్యము : 1**

- విద్యార్థులను రెండు గ్రూపులు చేయండి.
- మొదటి గ్రూపుకు "ఎ" అని, రెండవ గ్రూపుకు "బి" అని పేరు పెట్టాలి.
- రేడియో టీచర్ ఏ గ్రూపు వారిని ప్రశ్న అడిగితే ఆ గ్రూపు వారు సమాధానం చెప్పాలి.
- మీరు అవసరమైన చోట సహాయం మందించండి.

**ఆట**

- "కోట"అనగావిద్యార్థులందరుదీర్ఘ చతురస్రాకారంలో నిలబడాలి.
- గోపురం అనగా విద్యార్థులందరూ త్రిభుజాకారంలో నిలబడాలి.
- "మండపం"అనగావిద్యార్థులందరు వృత్తాకారంలో నిలబడాలి.
- రేడియో టీచరు ఏ మని అంటే, పిల్లలు ఆ విధంగా నిలబడాలి.

ఈ విధంగా ఆట ఆడించాలి.

www.apteachers.in

కార్యక్రమములో ప్రసారమయ్యే పాటను చార్టుపై స్పష్టంగా

రాసి తరగతి గదిలో ప్రదర్శించాలి.

**పాట**

**పల్లవి :**

రాజులు చేసిన నిర్మాణాలు
చరిత్రను చెప్పే కట్టడాలు
సంస్కృతి చూపే సాక్ష్యాలు
భావి తరాలకు ఆదర్శాలు || రాజులు ||

**చరణం : 1**

ప్రాచీన సంపదకు నిలయాలు
చంద్రగిరి కోట కట్టడాలు
రాణి, రాజ మహల్ నిర్మాణాలు
చంద్రగిరి చరితకు ఆనవాళ్ళు || రాజలు ||

**చరణం : 2**

ఆధ్యాత్మికతకు చిహ్నాలు
దేవాలయమే నిర్మాణాలు
చెక్కుచెదరని జ్ఞాపకాలు
నిర్మాణ నైపుణ్యపు తార్కాణాలు || రాజులు ||

www.apteachers.in

## 46.గిరిజనులు

**1.విషయము : పరిసరాల విజ్ఞానము** **2.తరగతి : 5 వ**

**2.పాఠం పేరు: గిరిజనులు** **3.నిర్వహణ సమయం: 30 ని॥**

---

**బోధనా లక్ష్యములు:-**

- గిరిజనులు అనవేమో తెలుసుకుంటారు.
- గిరిజనుల అలవాట్లు పట్ల అవగాహన పొందుతారు.
- గిరిజనుల సంప్రదాయాల గురించి తెలుసుకుంటారు.

మన రాష్ట్రంలో ఏయే ప్రాంతాలలో గిరిజనులు ఉన్నారో తెలుసుకుంటారు.

**బోధనాభ్యసన సామగ్రి:**

నల్లబల్ల, సుద్దముక్క, పాఠ్యపుస్తకం

**కృత్యము :**

- ఆట పేరు - సిట్- స్టాండ్

రేడియో టీచరు సూచనలు పాడించాలి. రేడియో టీచరు సిట్ అంటే కూర్చోవాలి. స్టాండ్ అంటే నిలబడాలి. తప్పు చేసిన వారిని ఆట నుండి తప్పించాలి.

**ఆట:**

- నింగి - నేల
- పిల్లలందరినీ నిలబెట్టాలి. చేతులు ముందుకు చాచమనాలి.
- “నింగి” అనగానే అరచేతులు ఆకాశం వైపుకు చూపాలి.
- నేల అనగానే అరచేతులు నేల వైపు చూపాలి. ఈ విధంగా ఆట ఆడించాలి.

www.apteachers.in

కార్యక్రమములో ప్రసారమయ్యే పాటను చార్టుపై స్పష్టంగా

రాసి తరగతి గదిలో ప్రదర్శించాలి.

**పాట**

పల్లవి ॥ అడవి తల్లి బిడ్డలు, చెంచులు, బోండాలు

వేటా, వ్యవసాయంతో బతికే గిరిపుత్రులు

చరణం 1 ॥ చిటారు కొమ్మను మిఠాయి పొట్లం

తెచ్చే నేర్పరు లెవరండి

సీతా ఫలాలు, మామిడి, నేరేడు

సేకరించు వారెవరండి ......

చెంచులు ...... చెంచులు.... చెంచులు

చరణం ॥ 2 అరకులోయలో కొండ కోనలో

తిరిగే గిరిజనులెవరండి

పోడుసాగుతో పంట పండించు

అడవి బిడ్డలు ఎవరండీ

బోండాలు ..... బోండాలు ..... బోండాలు

www.apteachers.in

## 47.అడవులు

1.విషయము : పరిసరాల విజ్ఞానము　　　　2.తరగతి : 5 వ

3.పాఠం పేరు: అడవులు　　　　4.నిర్వహణ సమయం: 30 ని॥

---

**బోధనా లక్ష్యములు:-**

- అడవులు అననేమో తెలుసుకొంటారు.
- అడవుల ఆవశ్యకత గురించి అవగాహన పొందుతారు.
- మానవుని మనుగడ అడవులపై ఆధారపడి ఉందని గుర్తిస్తాడు.
- అడవుల ఉపయోగాల గురించి తెలుసుకుంటాడు.
- **బోధనాభ్యసన సామగ్రి**

- నల్లబల్ల, సుద్దముక్క, పాఠ్యపుస్తకం

**ఆట :**

- ఆట పేరు మ్యూజికల్ చైర్స్
- ఈ ఆట మ్యూజికల్ చైర్స్ ఆడిన విధంగా ఆడించాలి.
- 10 మంది విద్యార్థులను ఒక గ్రూపుగా చేయవలెను
- తరగతి గదిలో పెద్ద వృత్తం గీయవలెను.
- ఆ వృత్తంపై గ్రూపులోని విద్యార్థులు కన్నా ఒకటి తక్కువగా దూర దూరంగా "ృ" ఇంటు మార్కు చేయండి.
- రేడియో మ్యూజిక్ వస్తున్నంత సేపు వృత్తం పరుగెడుతూ ఉండాలి.
- మ్యూజిక్ ఆగిపోగానే ఇంటు మార్కుపై నిలబడాలి.
- ఇంటు మార్కుపై నిలబడని వారు ఔట్
- ఇలా వృత్తంపై ఒక్కొ ఇంటు మార్కు తగ్గిస్తూ ఆట ఆడించాలి.

www.apteachers.in

**కార్యక్రమములో ప్రసారమయ్యే పాటను చార్టుపై స్పష్టంగా**

**రాసి తరగతి గదిలో ప్రదర్శించాలి.**

**పాట**

అడవులు అడవులు అడవులు

సహజంగా పెరిగేవే అడవులు

వర్షం నిండుగా కురవాలన్నా - అడవులు మనకు ఉండాలి.

చక్కని కలప దొరకాలన్నా - అడవులు మనకు ఉండాలి.

వన్య ప్రాణులు జీవించాలన్నా - పచ్చని అడవులు ఉండాలి

దేశ భాగ్యం విరజిల్లాలన్నా - చల్లని అడవులు కావాలి

జీవ వైవిద్యం కావాలన్నా - అడవులు మనకు ఉండాలి

కాలుష్యం తగ్గించాలన్నా - అడవులు మనకు ఉండాలి

మానవాళి మనుగడ కోసం - అడవులు మనము పెంచాలి

భూగోళాన్ని కాపాడాలంటే - అడవులు మనము పెంచాలి

www.apteachers.in

## 48.నది జీవన విధానం

**1.విషయము : పరిసరాల విజ్ఞానము** **2.తరగతి : 5 వ**

**3.పాఠం పేరు: నది జీవన విధానం** **4.నిర్వహణ సమయం: 30 ని॥**

---

**బోధనా లక్ష్యములు:-**

- నదుల ఆవశ్యకత గురించి తెలుసుకుంటాడు.
- గోదావరి ఏయే రాష్ట్రాల గుండా ప్రవహిస్తుందో అవగాహన చేసుకుంటాడు.
- నదులపై ఆధారపడికొందరు జీవనాధారం కొనసాగిస్తున్నారని గ్రహిస్తాడు.
- నదీ తీర ప్రాంతాలు పర్యాటక ప్రాంతాలుగా విలసిల్లుతున్నాయని గ్రహిస్తాడు.
- నదీ తీర ప్రాంతాలలో ఆధ్యాత్మిక కేంద్రాలుగా విలసిల్లుతున్నాయని అర్థం చేసుకొంటాడు.

**బోధనాభ్యసన సామగ్రి:**

నల్లబల్ల, సుద్దముక్క, పాఠ్యపుస్తకం

**ఆట :**

**ఆట పేరు నది - గట్టు**

- తరగతిలో పెద్ద వృత్తం గీయవలెను.
- రేడియోలో మ్యూజిక్ వస్తున్నంత సేపు వృత్తం చుట్టూ పరిగెత్తుతుండాలి.
- రేడియో మ్యూజిక్ ఆగి, రేడియో టీచర్ "నది" అనగా వృత్తం లోపలకు దూకాలి.

  గట్టు అనగానే వృత్తం బయటకు దూకాలి. ఇలా ఆట ఆడించాలి.

www.apteachers.in

కార్యక్రమములో ప్రసారమయ్యే పాటను చార్టుపై స్పష్టంగా

రాసి తరగతి గదిలో ప్రదర్శించాలి.

పాట

పల్లవి : గల గలా పరుగులెత్తె గోదావరి తల్లీ

తెలుగు వారి లోగిలిలో నీవు కల్పవల్లీ || గల గలా ||

చరణం : 1 పడమటి కనుమలలో నీవు జనియించావు

ఆంధ్రాలో రావిగూడాన అడుగు పెట్టావు

వొంపు సొంపులతో నిండుగా ప్రవహించావు

తెలుగు వాకిట సిరులెన్నో కురిపించావు || గల గలా ||

చరణం : 2 చక్కని అందాలు పంచే దక్షిణ గంగవయ్యావు

ఎందరికో ఉపాధి నిచ్చి గోదారి తల్లివయ్యావు

మంచి జలము నిచ్చి గోదావరి వయ్యావు

మన పుడమి తల్లినే పులకింపజేశావు || గల గలా ||

చరణం : 3 నీ సుదీర్ఘ పయనంలో ప్రాజెక్టులెన్నో నిలిపావు

రైతులకు సిరుల నిచ్చే కల్పతరువై నిలిచావు

ఆలయాల కెన్నింటికో ఆలవాలమైనావు

జనులందరికీ సుఖ శాంతులు ప్రసాదించావు.

www.apteachers.in

## 49.ప్రభుత్వ సంస్థలు 3 సమాచార హక్కుచట్టం

**1.విషయము : పరిసరాల విజ్ఞానము** **2.తరగతి : 5 వ**

**పాఠం పేరు: ప్రభుత్వ సంస్థలు 3 సమాచార హక్కుచట్టం** **3.నిర్వహణ సమయం: 30 ని॥**

**బోధనా లక్ష్యములు:-**

- సమాచార హక్కు చట్టం అననేమో తెలుసుకుంటారు.
- సమాచార హక్కు చట్టం ఆవశ్యకత గురించి అవగాహన పొందుతారు.

సమాచార హక్కు చట్టం దరఖాస్తు ఎలా వ్రాయాలో, ఏ విధంగా రాయాలో తెలుసుకుంటారు.

**బోధనాభ్యసన సామగ్రి:**

నల్లబల్ల, సుద్దముక్క, పాఠ్యపుస్తకం, డస్టరు

**ఆట :**

- పిల్లలను వరుసగా నిలబెట్టవలెను. పిల్లలను వరుసగా 1, 2 1, 2 అని చెప్పించాలి.
- చెప్పించిన పిదప ఒకటో నెంబరు చెప్పిన విద్యార్థులందరినీ ఒక గ్రూపు, రెండో నెంబరు చెప్పిన విద్యార్థులందరినీ మరొక గ్రూపుగాను చేయవలెను.
- తరగతి గదిలో ఒక గోడ వద్ద ఒక గ్రూపు వారిని, రెండవ గోడ వద్ద రెండవ గ్రూపు వారిని నిలబెట్టవలెను.
- రెండు గ్రూపుల మధ్య సరి సమాన దూరంలో ఓ చిన్న వృత్తాన్ని గీయవలెను.
- గీచిన వృత్తము నందు డస్టరు ఉంచవలెను.
- రేడియోలో మ్యూజిక్ వస్తున్నంత సేపు "సమాచార హక్కు చట్టం" ప్రజల విజయం అని విద్యార్థులు అంటుండాలి.

రేడియోలో రడీ 1, 2, 3 అనగా మొదట గ్రూపు నుండి ఒక విద్యార్థి, రెండవ గ్రూపు నుండి ఒక విద్యార్థి కప్పలా గెంతుతూ వెళ్ళి డస్టరు తేవాలి. ఎవరు కప్పలా గెంతుతూ వెళ్ళి డస్టరు ముందుగా తీసుకువస్తారో వారు విన్నర్ ఈ విధంగా ఆట ఆడించాలి.

కార్యక్రమములో ప్రసారమయ్యే పాటను చార్టుపై స్పష్టంగా రాసి తరగతి గదిలో ప్రదర్శించాలి.

www.apteachers.in

## పాట

**పల్లవి :** వచ్చింది వచ్చింది సమాచార హక్కు చట్టం

తెచ్చింది తెచ్చింది ప్రజా హక్కు ఈ చట్టం

**చరణం : 1** ప్రజల వ్యవస్థల నుంచి సమాచారం పొందే హక్కు

సమాచార హక్కు చట్టం - ప్రజలు కోరుకొనే హక్కు

**చరణం : 2** కేంద్ర రాష్ట్ర స్థాయిలలో స్వతంత్రంగా పని చేసే

సమాచార హక్కు చట్టం స్వేచ్ఛాయుత చట్టం

**చరణం : 3** రహస్యాలు లేని సమాజం కోసం - అవినీతి లేని సమాజం కోసం

సమాచార హక్కు చట్టం - సద్వినియోగం మన కర్తవ్యం

www.apteachers.in

## 50. ఊరు నుండి ఢిల్లీకి

1.విషయము : పరిసరాల విజ్ఞానము 2.తరగతి : 4 వ

3.పాఠం పేరు: ఊరు నుండి ఢిల్లీకి 4.నిర్వహణ సమయం: 30 ని॥

**బోధనా లక్ష్యములు:-**

- ప్రయాణ సాధనములపై అవగాహన పెంచుకుంటాడు
- ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి తెలుసుకుంటాడు
- బస్సులు, రైళ్ళ లో ఉండే వివిధ సౌకర్యాలపై అవగాహన కలుగుతుంది
- భద్రతా నియమాలు పాటించవలసిన ఆవశ్యకత గురించి తెలుసుకుంటాడు

**బోధనాభ్యసన సామగ్రి:**

- నల్లబల్ల, సుద్దముక్క, పాఠ్యపుస్తకం, 6 తెల్లకాగితాల చీటీలు, డబ్బా, బంతి

**ఆట:**

- తెల్ల కాగితాల చీటీలు తీసుకొనవలెను
- ఒకోదానిలో వరుసగా
    1. TIMS
    2. టికెట్ కలెక్టరు
    3. APSRTC
    4. జీబ్రాక్రాసింగు
    5. ట్రాఫిక్ సిగ్నల్స్
    6. బాలల దినోత్సవం అని వ్రాయాలి.
- వ్రాసిన చీటీలను మడిచి డబ్బాలో ఉంచవలెను
- విద్యార్థులను తరగతిగదిలో మధ్యలో గుండ్రముగా కూర్చోబెట్టాలి.
- వారి మధ్య చీటీలుంచిన డబ్బా ఉంచవలెను
- రేడియోలో మ్యూజిక్ వస్తున్నంత సేపు బంతి ఒకరి నుండి ఒకరికి పాస్ చేస్తుండాలి
- రేడియో మ్యూజిక్ ఆగినపుడు బంతి ఎవరి దగ్గర ఉంటే ఆ విద్యార్థి డబ్బాలోని చీటీ తీయాలి.
- చీటీ తీసి బిగ్గరగా చదవాలి. చదివిన తరువాత దాని గురించి చెప్పాలి.

  ఈ విధంగా ఆట ఆడించాలి.

www.apteachers.in

కార్యక్రమములో ప్రసారమయ్యే పాటను చార్టుపై రాసి తరగతి గదిలో ప్రదర్శించాలి.

**పాట**

**పల్లవి :** ప్రయాణము ప్రయాణము
రోడ్డుపైన ప్రయాణము
బస్సులోన ప్రయాణము
రైలులోన ప్రయాణము ||ప్రయాణము||

**చరణం 1:** ప్రయాణం ఏదైనా గాని
జాగ్రత్తలు పాటించాలి
సెల్ ఫోన్ లోమాట్లాడొద్దు
సీటు బెల్టును కట్టుకోవాలి ||ప్రయాణము||

**చరణం 2:** రోడ్డు నియమాలు పాటించాలి
నియమిత వేగం చూడాలి
ఊరు నుండి ఢిల్లీ కయినా
ప్రయాణ భద్రత ముఖ్యం ||ప్రయాణము||

www.apteachers.in